అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 04-12-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 335 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల: 6.50

బిజినెస్

శామ్‌కో ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

ముంబయి : శామ్‌కో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రయివేటు లిమిటెడ్ కొత్తగా మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ (ఎంఎఎఎఫ్) న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఒ)ను ఆవిష్కరించింది. ఇది డిసెంబర్ 4న ప్రారంభమై.. 18తో ముగుస్తుందని ఆ సంస్థ మంగళవారం తెలిపింది. మెరుగైన రాబడులు అందించడానికి, రిస్కులను తగ్గించడానికి ఈక్విటీలు, గోల్డ్, డెట్, ఆర్బిట్రేజ్ మధ్య ఈ ఫండ్ వ్యూహాత్మకంగా కేటాయింపులను సవరిస్తుందని వెల్లడించింది. ఈ స్కీమ్‌లో కనీస దరఖాస్తు మొత్తం రూ.5,000గా నిర్ణయించింది.

స్విగ్గీకి తగ్గిన నష్టాలు..

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ నష్టాలు కొంత తగ్గాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.625 కోట్ల నికర నష్టాలు నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.657 కోట్ల నష్టాలు చవి చూసింది. ఇదే సమయంలో రూ.2,763 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో 30 శాతం పెరిగి రూ.3,601 కోట్లకు పెరిగింది. స్విగ్గీ స్థూల ఆర్డర్ విలువ (జిఒవి) 30 శాతం పెరిగి రూ.11,306 కోట్లుగా నమోదయ్యింది. ప్రతీ నెల సగటు లావాదేవీలు 19.2 శాతం పెరిగి కోటి 71 లక్షల లావాదేవీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది.

ట్రాఫిక్‌సోల్‌కు సెబీ భారీ షాక్

ముంబయి : ట్రాఫిక్, టోల్ ప్లాజాలకు ట్రాఫిక్ సిస్టమ్స్ కోసం సాఫ్ట్‌వేర్‌లను అందించే ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్ ఎస్ఎంఇ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)ను మార్కెట్ల రెగ్యులేటరీ సంస్థ సెబీ రద్దు చేసింది. ఇష్యూలో షేర్లు కేటాయించిన మదుపర్లకు పూర్తి సొమ్మును తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. ఆ సంస్థ లావాదేవీలపై సెబీకి స్మాల్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. దీంతో ఆ కంపెనీపై సెబీ చర్యలు తీసుకుంది. రిఫండ్ ప్రక్రియ బాధ్యతలను బిఎస్ఇకి అప్పగించింది. నోయిడాకు చెందిన ఈ సంస్థ సెప్టెంబర్‌లోనే ఇష్యూకు వచ్చి రూ.45 కోట్లు సమీకరించింది.

ఐపిఆర్‌యు ఎడ్జ్‌తో 2 లక్షల మందికి సాధికారత

- ఐసిఐసిఐ ప్రుడేన్షియల్ లైఫ్ వెల్లడి

న్యూఢిల్లీ : తమ సంస్థ ఆవిష్కరించిన ఐసిఐసిఐ ప్రు ఎడ్జ్ 'అడ్వైజర్ స్టాక్' యాప్ తమ 2 లక్షల పైగా ఏజెంట్లలో సాధికారత కల్పించిందని ఐసిఐసిఐ ప్రుడేన్షియల్ లైఫ్ పేర్కొంది. దీంతో వారి వ్యాపారం, సామర్థ్యం పెరిగిందని ఆ సంస్థ మార్కెటింగ్ చీఫ్ శ్రీనివాస్ బాలసుబ్రమణియన్ పేర్కొన్నారు. తమ ఈ వేదికలో 61 శాతం అడ్వైజర్లు క్రియాశీలకంగా ఉన్నారన్నారు. ఏజెంట్ల ఉత్పత్తిలో 37 శాతం పెరుగుదల ఉందన్నారు. ఏజెంట్లు తమ వ్యాపారాన్ని లాభదాయకంగా పెంచుకోవడానికి మొబైల్ యాప్ దోహదం చేస్తుందన్నారు.

చైనా పవర్ బ్యాంక్ కంపెనీలపై నిషేధం

న్యూఢిల్లీ : నాణ్యత లేని పవర్ బ్యాంక్‌లను విక్రయిస్తున్న రెండు చైనా కంపెనీలపై భారత్ నిషేధం విధించింది. లిథియం బ్యాటరీలను దిగుమతి చేసుకుంటున్న ప్రధాన కంపెనీలపై చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. గ్వాంగ్‌డాంగ్ క్వాసన్ న్యూ ఎనర్జీ టెక్నాలజీ, గన్‌జౌ నావెల్ బ్యాటరీ టెక్నాలజీ లైసెన్స్‌లను రద్దు చేయగా.. గన్‌జౌ టావోయువాన్ న్యూ ఎనర్జీపై విచారణ జరుపుతుంది. చాలా పవర్ బ్యాంక్‌ల కంపెనీలు ప్రకటించిన సామర్థ్యానికి అనుగుణంగా లేవని గుర్తించారు. తొలుత ఆయా కంపెనీలు బిఐఎస్ ఆమోదం కోసం పరిమిత సంఖ్యలో నిబంధనల మేరకు పవర్ బ్యాంకులను తయారు చేసి పంపాయని సమాచారం.

అమెజాన్‌లో వార్డ్ రోబో రిఫ్రెష్ సేల్

న్యూఢిల్లీ : డిసెంబర్ 6 నుంచి 24 వరకు 'వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్' 15వ ఎడిషన్‌ను ప్రారంభించనున్నట్లు ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా తెలిపింది. ఇందులో ప్రముఖ బ్రాండ్లపై 50-80 శాతం వరకు తగ్గింపు ఉంటుందని పేర్కొంది. పలు కంపెనీలు అనేక కొత్త ఉత్పత్తులను విడుదల చేయనున్నాయని పేర్కొంది. ఈ శీతాకాలం ఫ్యాషన్ వైభవం దుస్తులు, యాక్ససరీస్, బ్యూటీ, జ్యువలరీలలో విస్తృత శ్రేణీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

ఉపాధి హామీ కార్డుల తొలగింపులో కేంద్రం పాత్ర లేదు

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- ఉపాధికి కేటాయింపులు తగ్గింపు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉపాధి హామీ జాబ్ కార్డుల తొలగింపులో కేంద్ర ప్రభుత్వ పాత్ర ఏమీ లేదని కేంద్ర మంత్రి గ్రామీణాభివృద్ధి శాఖ శివరాజ్ సింగ్ చౌహన్ అన్నారు. మంగళవారం లోక్‌సభలో డీఎంకే ఎంపీ టీఆర్ బాలు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఐదు అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ విధి అని అన్నారు. వేతనాల కోసం ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ తప్పనిసరి చేయడంతో జాబ్-కార్డ్ తొలగింపుల మధ్య ఎటువంటి సంబంధం లేదని అన్నారు. పారదర్శకతను నిర్ధారించడానికి మాత్రమే ఆధార్ సీడింగ్ జరిగిందని పేర్కొన్నారు.

ఉపాధికి కేటాయింపులు తగ్గింపు

ఉపాధి హామీకి కేటాయింపులు తగ్గిస్తూ వస్తున్నారు. కేంద్ర మంత్రి ఇచ్చిన లెక్కల ప్రకారం 2020-21లో రూ.1,11,500 కోట్లు కాగా, 2021-22లో రూ.98,000 కోట్లకు తగ్గించారు. 2022-23లో రూ.86,400 కోట్లకు తగ్గించారు. 20230-24లో రూ.86,000 కోట్లకు తగ్గించారు. 2024-25 ప్రస్తుత బడ్జెట్ అంచనాల్లో రూ.86,000 కోట్లు ప్రకటించినప్పటికీ, సవరించిన అంచనాల్లో తగ్గే అవకాశం ఉంది. అయితే గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ పెమ్మసాని ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ పథకానికి రికార్డు స్థాయిలో ఖర్చు చేసిందని, మహమ్మారి సమయంలో ఖర్చును స్వల్పంగా తగ్గించిందని లోక్‌సభలో తెలిపారు. దీంతో మంత్రి చెప్పిన తప్పుడు లెక్కలను నిరసిస్తూ...ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. నిధుల మంజూరులో జాప్యం జరిగిందన్న ఎంపీ టిఆర్ బాలు వాదనలపై స్పందించిన మంత్రి, కేంద్రం ఇస్తున్న వేతనం సరిపోదని ఏ రాష్ట్రమైనా భావిస్తే, దానికి ఎప్పటికప్పుడూ జోడించవచ్చని ఆయన అన్నారు.

నేటి నుంచి రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారతీయ రైల్వేల్లో ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు యూనియన్ల గుర్తింపు కోసం సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 17 జోనల్ రైల్వేలు, 2 ప్రొడక్షన్ యూనిట్లలో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. దక్షిణ మధ్య రైల్వేలో దాదాపు 78 వేల మంది రైల్వే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ (ఎస్సీఆర్ఈఎస్)ను గుర్తింపు ఎన్నికల్లో గెలిపించాలని ఆ సంఘం జాతీయ సెక్రటరీ మారి రాఘవయ్య విజ్ఞప్తి చేశారు. రైల్వే ఉద్యోగుల, కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో ఏండ్లుగా తాము సమస్యలపై పోరాడుతున్నామని మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. తమ పోరాటాల ఫలితంగానే డీఏ పార్ములా, కొత్త పెన్షన్ స్కీం అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.

పౌరసరఫరాలశాఖలో ఏడాదిలో పలు విజయాలు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పౌరసరఫరాల శాఖలో ఏడాది కాలంలో పలు చెప్పుకోదగ్గ విజయాలను సాధించినట్టు ఆ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఏర్పడే నాటికి సివిల్ సప్లైయిస్ కార్పొరేషన్ రూ.4747.12 కోట్ల లోన్లను చెల్లించాల్సి ఉందని చెప్పారు. గత ప్రభుత్వం ఆ అప్పును రూ.58,623.08 కోట్లకు పెంచిందనీ, ప్రస్తుత ప్రభుత్వం ఏడాది కాలంలోనే ఆ అప్పును రూ.11,608.40 కోట్లు తగ్గించడంతో ప్రస్తుత అప్పు రూ.47,014.68కు చేరిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధాన్యం సేకరణ, ప్రజా పంపిణీ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉందని కేంద్ర ఆహార కార్యదర్శి ప్రశంసించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో



ఆహారధాన్యాల లీకేజీ అతి తక్కువగా 0.3 మాత్రమే ఉందని ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ చేసిన అధ్యయనంలో వెల్లడైందని చెప్పారు. గుజరాత్‌లో ఇది 43 శాతంగా ఉందని తెలిపారు. కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన బకాయిలను అదే పనిగా ఎగ్గొడుతున్న మిల్లర్లపై 79 క్రిమినల్ కేసులు, 41 మిల్లులపై ఆర్ఆర్ యాక్ట్‌ను ప్రయోగించి రూ.1,069.63 కోట్లు రాబట్టేందుకు చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. దీంతో డిఫాల్టర్ల నుంచి కార్పొరేషన్‌కు రూ.408 కోట్లు నగదు డిపాజిట్ అయిందని తెలిపారు. తెలంగాణ బియ్యం నాణ్యత పెరిగిందనీ, దీంతో ఈ ఏడాది మొదటిసారిగా 11 రాష్ట్రాలకు సరఫరా చేసినట్టు తెలిపారు. విదేశాల నుంచి కూడా తెలంగాణ బియ్యం కొనేందుకు డిమాండ్ పెరిగిందనీ, జీ2జీ ఎగుమతుల ప్రాతిపదికన ఉత్తమ నాణ్యత కలిగిన తెలంగాణ బియ్యం కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని ధాన్యం సేకరణ సజావుగా నిర్వహిస్తున్నందుకు స్కాచ్ అవార్డు అందుకున్నట్టు తెలిపారు.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ లో పెట్టుబడుల ఉపసంహరణ

- కేంద్రమంత్రి హెచ్‌డి కుమార స్వామి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడుల ఉపసంహరణ (ప్రయివేటీకరణ) కొనసాగుతోందని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమార స్వామి అన్నారు. మంగళవారం లోక్‌సభలో కీర్తి ఆజాద్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణకు 2021 జనవరి 27న ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ సూత్రప్రాయంగా అంగీకరించిదని తెలిపారు. పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి లావాదేవీలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌తో పాటు ఎన్ఎస్-ఎల్ కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. ఎఫ్ఎస్ఎన్ఎల్‌కు సంబంధించి ఒప్పందాలపై సంతకాలు అయ్యాయని తెలిపారు.

కడప స్టీల్‌ప్లాంట్ పరిశీలనలో లేదు

కడప స్టీల్‌ప్లాంట్ పరిశీలనలో లేదని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమార స్వామి స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కడపలో కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని గుర్తు చేశారు. పదేండ్లు గడిచినా ఏమీ జరగలేదని, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీ కాబట్టి మంత్రి ఈ అంశాన్ని తీసుకుంటారా? లేదా? అనేది తెలియాల్సి ఉందని అన్నారు. కాబట్టి, కేంద్రమంత్రి సమాధానం చెప్పాలని, ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటారా? లేదా? అని తాను తెలుసుకోవాలనుకుంటున్నా అని బాలశౌరి ప్రశ్న అడిగారు. దీనికి కేంద్ర మంత్రి కుమారస్వామి సమాధానం ఇస్తూ ప్రస్తుతం ఆ అంశం మంత్రిత్వ శాఖ పరిశీలనలో లేదని, ఆ సమస్య వస్తే దానిని పరిశీలించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

దేశం బాగుపడాలంటే కులగణన జరగాల్సిందే..

- ఆల్ ఇండియా ఫెడరేషన్ ఫర్ సోషల్ జస్టిస్ సదస్సులో నేతల పిలుపు
- తెలంగాణ నుంచి హాజరైన తీన్మార్ మల్లన్న, వద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశం బాగుపడాలంటే కులగణన, సామాజిక న్యాయం అమలు ముఖ్యమని ఓబీసీ నేతలు అభిప్రాయపడ్డారు. మంగళవారం ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్ లో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఫర్ సోషల్ జస్టిస్ 3వ జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఎంపీలు, ఎమ్మెల్సీలు, దేశవ్యాప్తంగా ఉన్న పలు బీసీ,ఓబీసీ ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ నుంచి ఎంపీ వద్ది రాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఇతర ఓబీసీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా... 'కుల గణన, మహిళల హక్కులు, రిజర్వేషన్లు-సామాజిక న్యాయం మూల స్తంభాలు' అనే అంశంపై చర్చలో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో బీసీలకు అన్యాయం జరుగుతుందని తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీలకు చెందిన 10 వేల ఉద్యోగాలు ఈడబ్ల్యూఎస్ కోటాలో దోచుకున్నారన్నారు ఆరోపించారు. ఈడబ్ల్యూసీ కోటాలో ఉద్యోగాలు అక్రమంగా భర్తీ చేస్తున్నారని విమర్శించారు. జనాభాలో ఎవరివాటా వారికి దక్కాల్సిందే అని డిమాండ్ చేశారు.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

బుధవారం 04-12-2024 | సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 335 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



ప్రధాని జవాబుదారీగా ఉండాలి

అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ జరిపించాలి

పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాల ఆందోళన

మోడీ అదానీ ఒక్కటే..ప్లకార్డులు, బ్యానర్‌తో ప్రదర్శన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)తో విచారణ జరిపించాలనీ, అందుకు ప్రధాని మోడీ జవాబుదారీగా ఉండాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. మంగళవారం పార్లమెంట్ మకర ద్వారం వద్ద " మోడీ అదానీ ఒక్కటే" అని, పక్కనే అదానీతో ప్రధాని మోడీ చేతులు కలుపుతున్న ఫోటో 'తో కూడిన బ్యానర్ ను పట్టుకుని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు పట్టుకుని మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాల హెూరెత్తించారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం), ఆప్, ఆర్‌జేడీ, శివసేన (యూబీటీ), డీఎంకే, ఎన్‌సీపీ, జేఎంఎం, కేరళ కాంగ్రెస్, ఐయూఎంఎల్ సహా వివిధ పార్టీల ఎంపీలు ఆందోళనలో భాగస్వామ్యం అయ్యారు. ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ " ప్రతిపక్ష ఎంపీలు అడుగుతున్న ప్రశ్న ఏమిటంటే... అదానీకి వచ్చే బిలియన్ల సంపద నుంచి ఎవరు ప్రయోజనం పొందుతున్నారు మోడీ జీ? ప్రధాని మౌనమే.. దీన్ని స్పష్టం చేస్తోంది" అని విమర్శించారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ, ఆర్జేడీ నేత మిసా భారతి, సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన్, ...8లో



రైతులపై ఖాకీ జులుం

మూకుమ్మడిగా జైల్లో పెట్టిన యోగి సర్కార్

కారాగారంలో 200 మందికిపైగా బందీలు

గృహ నిర్బంధంలో సంఘనేతలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లో ఆందోళన చేస్తున్న రైతులపై యోగి సర్కార్ ఉక్కుపాదం మోపింది. పెద్ద ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములకు న్యాయపరిహారం ఇప్పించాలని కోరుతున్న రైతులపై యూపీ ప్రభుత్వం పోలీసులతో దాడి చేయించింది. బలవంతంగా మహిళలను, రైతులను అరెస్టు చేసింది. ఉత్తరప్రదేశ్‌లో ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతులను మూకుమ్మడిగా జైలుకు పంపింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా వచ్చి సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) నేతలతో చర్చలు జరుపుతారని హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే బీజేపీ ప్రభుత్వం తన మోసపూరిత వైఖరిని ప్రదర్శించింది. మంగళవారం తెల్లవారుజామున ఢిల్లీ సరిహద్దులోని అంబేద్కర్ పార్క్‌లోని రైతుల ఆందోళన కేంద్రంపై పోలీసులు దాడికి ...15లో



హైదరాబాద్ అభివృద్ధికి బీజేపీ అడ్డు

కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి

- ఎవరు అడ్డుపడినా మూసీ పునరుజ్జీవం ఆగదు
- పదేండ్లలో బీఆర్ఎస్ నగరాన్ని మురికి కూపంగా మార్చింది
- రూ.5827 కోట్లతో అభివృద్ధి పనులు
- న్యూయార్క్‌తో సమానంగా ఫ్యూచర్ సిటీ : హైదరాబాద్ రైజింగ్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"హైదరాబాద్ నగరాభివృద్ధిని బీజేపీ అడ్డుకుంటోంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మా కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. మూసీ ప్రాజెక్టును వద్దంటున్న ఆయన కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నగరాన్ని మురికి కూపంగా మార్చింది. ఢిల్లీ నగరం పూర్తిగా కాలుష్యమయమైంది. ముంబై, చెన్నైలో వరదలు వస్తే నివసించలేని పరిస్థితి. బెంగుళూరులో గంటలకొద్దీ ట్రాఫిక్ కష్టాలు. కలకత్తాలో ఉన్నన్ని సమస్యలు ఎక్కడా లేవు. దేశంలోని మెట్రో పాలిటన్ నగరాలు సమస్యల వలయంగా మారాయి. హైదరాబాద్ వాటి సరసన చేరకూడదనే దూర దృష్టితోనే మూసీ సుందరీకరణను చేపట్టాం. ఎవరడ్డుకున్నా ఈ ప్రాజెక్ట్ ఆగదు" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం చేయకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మెట్రో, రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.70 వేల కోట్లు అవసరం అవుతాయనీ, ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. గుజరాత్‌కు మోడీ నిధులు తీసుకెళ్తుంటే రాష్ట్రానికి ఎందుకు నిధులు తేవడం లేదని ప్రశ్నించారు. "నితిన్ గడ్కరీ దగ్గర మన ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయి...నిధులు తెస్తారో... గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి జవాబు చెప్పాలి" అని డిమాండ్ చేశారు. "గత సీఎం అబద్ధాలతో గడిపేశారు. పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామన్నారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. కాలుష్యం పెరిగిపోయింది. ఆరు నెలలు నేను ఊరుకుంటా. మీరేం చేస్తారో చెప్పండి. మాకు ఎలాంటి బేషజాలు లేవు. బీఆర్ఎస్, బీజేపీకి నేను ఈ వేదిక నుంచి పిలుపునిస్తున్నా. మీ పాలసీ డాక్యుమెంట్లు తీసుకురండి. సహేతుకమైతే నూటికి నూరు శాతం మీ ప్రతిపాదనతో ముందుకెళతాం. మీరిద్దరూ గూడుపుఠానితో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు ఆపండి" అని సీఎం హితవు పలికారు. "హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ప్రణాళికతో ముందుకు పోతున్నాం. నగరంలో ఐటీ అభివృద్ధికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ. నగరంలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కృష్ణా జలాలతో పాటు గోదావరి జలాలను తీసుకొచ్చాం. మా పార్టీ ముందుచూపుతో వ్యవహరించడంతోనే హైదరాబాద్ నగరంలో తాగు నీటి సమస్య పరిష్కారమైంది. నగరానికి మెట్రోను తీసుకొచ్చేందుకు ఆనాడు కేంద్రమంత్రిగా జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారు. మేం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించాం. గతంలో మా ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలతోనే ఇప్పుడు పెట్టుబడులు ...6లో

హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం..

"హైదరాబాద్ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నాం. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సబ్‌కమిటీలో సభ్యులుగా ఉంటారు. మాది ప్రజా ప్రభుత్వం. ప్రతిపక్షాల సలహాలు స్వీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ ఉపసంఘానికి ప్రతిపాదనలు, సూచనలు ఇవ్వాలి. మేధావులు కూడా అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలి. సహేతుకంగా ఉంటే అమలు చేస్తాం. గోదావరి జలాలు మూసీలో పారాలి. మాపై కోపంతో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను శిక్షించొద్దు. ప్రభుత్వం ఏం చేసినా అడ్డుకుంటామంటే అంగీకరించం. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఎలా ఆపాలో మాకు తెలుసు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా ...6లో



'ఈసీ నియామక చట్టం'పై విచారణ

తప్పుకున్న సీజేఐ

జనవరి ఆరు నుంచి విచారణ

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామానికి సంబంధించిన నూతన చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల విచారణ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా మంగళవారం తప్పుకున్నారు. ఈ నూతన చట్టం ప్రకారం ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన సెలక్షన్ కమిటీ సిఫారసు మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమించాలి. ఈ నిబంధనను సవాల్ చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) మరికొంత మంది సుప్రీంకోర్టులో పిటీషన్ వేశారు. సెలక్షన్ కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండటాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తే విచారించడం సబబుకాదనే అభిప్రాయంతో సంజీవ్ ఖన్నా ఈ నిర్ణయం తీసుకున్నారు. జనవరి 6 నుంచి ఈ పిటిషన్ విచారణ ప్రారంభం కానుంది.

కార్మికులను క్రమబద్ధీకరించాలి

కదంతొక్కిన మధ్యాహ్న భోజన కార్మికులు

కనీస వేతనం నెలకు రూ.26 వేలు చొప్పున ఇవ్వాలి

సామాజిక భద్రత, పెన్షన్ అమలు చేయాలి

మధ్యాహ్న భోజన కార్మికుల పార్లమెంటు మార్చ్

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉమ్మడి పోరాటాలు : తపన్ సేన్

15లో..



భవనాల అనుమతులకు ఇక బిల్డ్ నౌ

అందుబాటులోకి కొత్త ఆన్‌లైన్ విధానం

ఇంటి నుంచే వేగంగా అనుమతులు : ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో తెలంగాణ ప్రభుత్వం కొత్త ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకే ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు. "లీజింగ్ మార్కెట్ శరవేగంగా పెరుగుతోంది. రాష్ట్రంలో లేఔట్ పర్మిషన్లు దాదాపు 22 శాతం పెరిగాయి. అనుమతులను వారాల నుంచి నిమిషాల వ్యవధికి తగ్గించడానికి బిల్డ్ నౌ విధానాన్ని ప్రవేశ పెడుతున్నాం. ఇది ...6లో

ఫోన్ ట్యాపింగ్‌లో ఎమ్మెల్యే హరీశ్‌రావుపై కేసు

బీజేపీ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు



15లో..

బందీలను తక్షణమే విడుదల చేయాలి

లేదా నరకం చూపిస్తా : ట్రంప్ హెచ్చరికలు



15లో..

దమ్ముకు జీఎస్టీ పొగ!

సిగరెట్, పొగాకుపై 35 శాతం పన్ను

శీతలపానియాలపైనా పెంపు యోచన



15లో..

పార్కులో అక్రమ నిర్మాణంపై బుల్డోజర్

హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-బడంగ్‌పేట్



రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలోని పార్క్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని మంగళవారం హైడ్రా అధికారులు కూల్చివేశారు. వివరాల్లోకెళ్తే.. అల్మాస్‌గూడలోని 5వ డివిజన్‌లో వెంకటేశ్వర కాలనీలో ఓ పార్కు ఉంది. అయితే ఆ పార్కులో పిల్లల ఆట పరికరాలను తొలగించి ఆ స్థలం తనదంటూ ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేశాడు. దాంతో స్థానికులు రెండు రోజుల క్రితం హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు స్థానికంగా లేఅవుట్లను పరిశీలించి.. అది పార్కు స్థలంగా గుర్తించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం అధికారులు కంటైనర్ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని ...15లో

ప్రజా ప్రయోజనాలు తాకట్టు

కార్పొరేట్ సంస్థలపై సబ్సిడీల జల్లులు

కేంద్రం, సెకీ దొందూ దొందే

అదానీ గ్రూపుపై కన్నెత్తి చూడని వైనం

కృత్రిమ బొగ్గు కొరత ద్వారా మరింత లబ్ది



న్యూఢిల్లీ : దేశంలో పునరుద్పాదక ఇంధన వనరులను అభివృద్ధి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 2030 నాటికి 450 గెగావాట్ల ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ నేపథ్యంలోనే అదానీ గ్రూప్ వంటి కార్పొరేట్ దిగ్గజాలకు రెడ్‌కార్పెట్ పరచేలా కేంద్రం విధానాలను రూపొందించింది. ఆ క్రమంలో వినియోగదారుల ప్రయోజనాలను ఫణంగా పెడుతోంది. భారీ, కేంద్రీకృత సౌర విద్యుత్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, పునరుద్పాదక ఇంధన ...8లో

ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ లబ్ది

ఏడాది క్రితం నిరంకుశ పాలనకు చరమగీతం

- నాటి ప్రభుత్వ అప్పులకు ప్రతినెలా రూ.6,500 కోట్ల మిత్తి
- నాడు ధాన్యం క్వింటాకు 9 కేజీల తరుగు.. నేడు రూ.500 బోనస్
- దళారుల జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు
- మరో పదేండ్లూ ఇందిరమ్మ రాజ్యమే...!
- 5న ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఓపెన్
- రేవంత్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిరంతర శ్రమ :ఏడాది పాలనపై నవతెలంగాణతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి


"ఇందిరమ్మ రాజ్యంలో వర్షాలు, పంటలు సమృద్ధిగా.. రాజ్యం సుభిక్షంగా ఉంటోంది. ఏడాది క్రితం నిరంకుశ పాలనకు చరమగీతం పాడాం. ఇందిరమ్మ అంటేనే వైబ్రేషన్.. అమ్మ రాజ్యమంటేనే పేదోళ్ల, బడుగు, బలహీనవర్గాలు, యువత, విద్యార్థులు, దళిత, గిరిజన, మైనార్టీలు, మహిళల రాజ్యం. ఏడాది కాలంలో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆడబిడ్డలకు రూ.3,900 కోట్ల డబ్బులు మిగిలిచ్చాం. ఎవరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల కోసం యాప్ ఓపెన్ చేసి ప్రతి నిరుపేదకూ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తాం. మరో పదేండ్ల పాటూ ఇందిరమ్మ రాజ్యమే ఉండేలా పాలన సాగిస్తాం' అని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి ఏడాదైన సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు మంత్రి పొంగులేటి మాటల్లోనే...

ఏడాది పాలనలో..

సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజున నిరంకుశ పాలనకు చరమగీతం పాడాం. ఇందరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం. నాటి ప్రభుత్వం రూ.7.50 లక్షల కోట్లు అప్పు చేస్తే దానికీ ప్రతినెలా రూ.6,500 కోట్ల మిత్తి కడుతున్నాం. ఇందిరమ్మ రాజ్యమంటేనే పేదోళ్లు, బడుగు బలహీన వర్గాలు, యువత, విద్యార్థి, మహిళా, దళిత, గిరిజన, మైనార్టీల రాజ్యం. 1.23 లక్షల మంది ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఏడాది కాలంలో వారికి రూ.3,600 కోట్లు మిగిల్చాం. రైతులకు ...15లో

సంపాదకీయం

కులరక్కసి రక్తదాహం



కులోన్మాదం ఎంతటి దారుణానికైనా ఒడిగడుతున్నది. ఆ ఉన్మాదం తలకెక్కి సొంతవారినే బలితీసుకుంటున్న పరిస్థితి నెలకొంది. తక్కువ కులం వ్యక్తిని పెండ్లి చేసుకున్నారని కడుపున పుట్టిన పిల్లల్ని సైతం పొట్టన పెట్టుకుంటున్న సమాజంగా దిగజారింది. పరువు పేరుతో రక్త పంచుకు పుట్టినవారి ప్రాణాలు నిలువునా తీస్తున్న దుస్థితికి చేరడం ఆందోళన కలిగిస్తోంది. అలాంటి ఘటనే రెండు రోజులు కిందట హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలోని ఇబ్రహీంపట్నంలో జరిగింది.

ప్రేమించిన వ్యక్తిని పెండ్లి చేసుకున్నందుకు తమ్ముడి చేతిలో మహిళా కానిస్టేబుల్ విగతజీవిగా మారింది. పెండ్లి చేసుకున్న ఇరవైరెండు రోజులకే కడతేరిపోయింది. ఈ ఘటనలో కులంతో పాటు ఆర్థికాంశం కూడా ప్రధాన భూమిక పోషించింది. కులం తక్కువ వ్యక్తిని పెండ్లి చేసుకున్నందుకు తల్లి ద్వారా ఆమెకు సంక్రమించిన ఎకరం పొలాన్ని తిరిగి తన పేర రాయమంటూ ఇబ్బంది పెట్టాడు తమ్ముడు. రాసిన తర్వాత భవిష్యత్తులో మళ్లీ ఎక్కడ పేచీకి వస్తుందోనని, ఇకపై ఆ ఆస్తితో ఆమెకు ఎలాంటి సంబంధం వుండబోదని సంతకాలు పెట్టమని బెదిరింపులకు గురిచేశాడు. ఆమె దానికి ఒప్పుకోకపోవడంతో కక్ష పెంచుకున్నాడు. అవకాశం కోసం ఎదురుచూసి కారుతో గుద్ది, కొడవలితో దాడిచేసి ఆస్తికి అడ్డులేకుండా పాశవికంగా హత్యచేశాడు.

> **కులదురహంకార హత్యలను నివారించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలు వాటి జోలికి వెళ్లే ధైర్యం చేయడం లేదు. సీపీఐ(ఎం) దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును 15 ఏండ్ల కిందటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి అందజేసింది. బాధితులకు షెల్టర్, పరిహారం, కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ తదితర అంశాలు ఆ బిల్లులో పొందుపరిచింది. కానీ నాటి కాంగ్రెస్‌కు గానీ, నేటి బీజేపీకి గానీ ఆ చట్టం రావడం ఇష్టం లేదు. అందుకే మౌనంగా ఉన్నాయి.**

సమాజంలో తరతరాలుగా కొనసాగుతున్న కుల వివక్షకే కాదు, లింగ వివక్షకూ ఈ ఉదంతాన్ని ఓ ఉదాహరణగా చూడొచ్చు. మనుషులు ఇలా కులం కోసం, ఆస్తి కోసం ప్రాణాలు తీస్తూ దారుణాలకు పాల్పడుతున్నారు. కాదు కాదు.. ఇలాంటి పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతున్నారు. మానవ విలువలు, కుటుంబ విలువలను మంటగలుపుతున్నారు. కులోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న నేటి సమాజం వీటికి పరువు హత్యలు, హానర్ కిల్లింగ్స్ అంటూ గౌరవ ప్రదమైన పేర్లతో పిలుస్తోంది. ఇలాంటి హత్యలకు బలైపోతున్న వారు ముఖ్యంగా దళితులు, మహిళలే. వాస్తవానికి ఇవన్నీ కులదురహంకార హత్యలు. సమాజం ప్రజలపై రుద్దిన మూర్ఖత్వపు మూఢాచారాలకు నిదర్శనాలు. అలాంటి మూఢాచారాలను పెంచిపోషిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ హత్యల్లో భాగమున్నట్టే.

ఒకప్పుడు కులదురహంకార హత్యలు ఉత్తర భారతదేశానికి మాత్రమే పరిమితం. కానీ ఇప్పుడు దక్షిణ భారతదేశానికి కూడా వ్యాపించాయి. మరీ ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రా, తెలంగాణలో ఇటీవల కాలంలో కులోన్మాద హత్యల సంఖ్య నానాటికి పెరిగిపోతోంది. 'చంపకపోతే మనకు పరువు లేదు, చంపితేనే మన కులగౌరవాన్ని నిలబెట్టిన వాళ్ళు అవుతారు' అంటూ ఇలాంటి హత్యలను రెచ్చగొడుతున్న వారు చుట్టూ ఎందరో ఉన్నారు. ఇక మనిషి అణువణువునా అంటరాని తనాన్ని జొప్పించే మనువాదాన్ని నెత్తిన పెట్టుకు తిరుగుతున్న నేటి బీజేపీ పాలనలో కులదురహంకార హత్యలు పెరగడంలో ఆశ్చర్యమేముంది. మనుధర్మం మనుషులను ముక్కలుగా చేస్తోంది. కుల, మతాల గీతలు గీసుకుని బయటి ప్రపంచాన్ని చూడలేక దేశం తిరోగమన దారిపట్టింది.

అంటరానితనం అమానుషం అని స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి చెప్పుకుంటూనే ఉన్నాం. అయినా కులం తన పంజా విసురుతూనే ఉంది. తక్కువ కులాలపై కత్తులతో దాడి చేస్తూనే ఉంది. దీనికి కారణమెవరు? కచ్చి తంగా స్వార్థ రాజకీయాలే. తమ రాజకీయాలకు అనుకూలంగా వీటిని మార్చుకుంటున్నారు. కులాల మధ్య చిచ్చురేపి అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూసే నాయకులు ఉన్నంత కాలం కులం ఇలా వర్ధిల్లుతూనే ఉంటుంది. పరువు పేరుతో ఎంతమందినైనా పొట్టన పెట్టుకుంటుంది.


అందుకే కులాంతర వివాహాల సమస్యను కేవలం కుటుంబ వ్యవహారంగా కాక అదొక సామాజిక సమస్యగా పరిగణించాల్సిన అవసరం ఉంది. ప్రేమ పెండ్లి చేసుకున్నందువల్ల గత రెండు శతాబ్దాల్లో దేశ వ్యాప్తంగా 44,412 హత్యలు జరిగాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. బయటపడని కేసులను కూడా లెక్కకడితే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది.

ఈ నేపథ్యంలో కులదురహంకార హత్యలను నివారించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలు వాటి జోలికి వెళ్లే ధైర్యం చేయడం లేదు. సీపీఐ(ఎం) దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును 15 ఏండ్ల కిందటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి అందజేసింది. బాధితులకు షెల్టర్, పరిహారం, కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ తదితర అంశాలు ఆ బిల్లులో పొందుపరిచింది. కానీ నాటి కాంగ్రెస్‌కు గానీ, నేటి బీజేపీకి గానీ ఆ చట్టం రావడం ఇష్టం లేదు. అందుకే మౌనంగా ఉన్నాయి. అయితే రాజకీయ జోక్యం లేకుండా కేవలం సామాజిక అభివృద్ధి ద్వారా మాత్రమే కుల నిర్మూలన, లింగ సమానత్వం అసాధ్యమని అంబేద్కర్ ఏనాడో చెప్పాడు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వాలు దీనిపై దృష్టిపెట్టాలి. కుల దురహంకార హత్యల నిరోధానికి ప్రత్యేక చట్టం రూపొందించాలి. ఇలాంటి హత్యలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. కుల వివక్షను, ఇలాంటి దారుణాలను తీవ్రంగా పరిగణించి అరికట్టడం ప్రభుత్వాల విధి.

సంభాల్ మసీదు మితిమీరుతున్న న్యాయవ్యవస్థ

పార్లమెంటు 1991లో రూపొందించిన ప్రార్థనా స్థలాల చట్టం (ప్రత్యేక నిబంధనలు) ప్రాధాన్యతేమిటో ఇటీవల సంభవించిన సంభాల్ మసీదు ఘటనలు, అయిదుగురు ముస్లిం యువకుల మరణాలు నొక్కిచెప్పాయి. ఏదైనా ప్రార్థనా స్థలం మార్పిడి (సెక్షన్3)ని ఆ చట్టం నిషేధిస్తున్నది. 'ఏదైనా ప్రార్థనా స్థలం 1947 ఆగష్టు 15వ తేదీన మత పరంగా ఎలాంటి స్వభావం కలిగివుందో దాని కొనసాగింపు' (సెక్షన్ 8) జరగాలని చెబుతున్నది. ఏవ్యక్తి అయినా 'ఏ మత సంబంధమైన లేదా అందులో ఒక తరహాకు చెందిన ప్రార్థనా స్థలాన్ని గానీ లేదా అందులో కొంత భాగాన్ని కానీ అదే మతానికి సంబంధించిన మరో విశ్వాసానికి లేదా మరో మతానికి మార్చడం' కుదరదని చెప్పింది. రామ జన్మభూమి-బాబ్రీ మసీదు వివాదాన్ని మాత్రం ఈ చట్టం పరిధిలోకి తీసుకోకుండా మినహాయింపునిచ్చింది.

2019లో అయోధ్య వివాదంపై వెలువడిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు కూడా ప్రార్థనా స్థలాల చట్టం చెల్లుబాటును పునరుద్ఘాటించింది. ప్రస్తుతమున్న ప్రార్థనా స్థలాలకు వ్యతిరేకంగా ఎలాంటి దావాలను స్వీకరించడానికి లేదని ప్రకటించింది. అయితే 2022 మే నెలలో



సుప్రీంకోర్టు వారణాసిలోని గ్యానవాపి మసీదు సర్వేకు అనుమతినిచ్చింది. ఒక ఆలయ శిథిలాలపై ఆ మసీదు నిర్మించబడిందని జిల్లా కోర్టులో దాఖలైన ఒక పిటిషన్ పేర్కొంది. అప్పుడు సిజెఐగా వున్న చంద్రచూడ్ అధ్యక్షతనగల ధర్మాసనం సర్వేను కొనసాగించడానికి అనుమతినిచ్చింది. ఒక మత ప్రదేశం స్వభావం ఏమిటో కనుగొనడం 1991చట్టం కింద నిషేధించబడలేదని అభిప్రాయపడింది. పిపిటిషన్‌దారుడు 1947 ఆగష్టు 15వ తేదీ నాటికి ఆ ప్రార్థనా స్థలం పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నారే గానీ చట్టం చెప్పిన ప్రకారం దాని స్వభా వాన్ని మార్చడం లేదా మార్పిడి చేయడం జరగాలని కోరడం లేదని కూడా కోర్టు భావించింది.

మసీదు వివాదాల ప్రజ్వలన

సందేహాస్పదమైన ఈ తీర్పుతో ఎక్కడెక్కడ మసీదులు వున్నా వివాదాలు రగిలించేందుకు హిందూ మతతత్వ వాదులకు తలుపులు బార్లా తెరచినట్టయింది. గ్యానవాపి మసీదు సర్వే కోర్కె తర్వాత మధుర ఈద్గా మైదానంలోనూ అలాంటి కేసే రాగా జిల్లా కోర్టు సర్వేకు ఉత్తర్వునిచ్చింది. ఆ వరుసలో తర్వాత సంభాల్ వచ్చి చేరింది. 1526లో మొఘల్ యుగంలో నిర్మించిన ఈ మసీదుపై విష్ణుశంకర్ జైన్ అనే ఒక న్యాయవాది అభ్యర్థనపై నవంబరు 19న జిల్లా కోర్టు సర్వేకు అనుమతినిచ్చింది. అంతకు ముందు మధుర, వారణాసిలపై జిల్లా కోర్టులో పిటిషన్లు వేసింది కూడా ఈయనే. ఆ మసీదు రక్షిత కట్టడంగా వున్నప్పటికీ ఆ దరఖాస్తుకు వెంటనే అనుమతి లభించింది. దిగ్భ్రాంతి కలిగించేంత వేగంతో కోర్టు న్యాయవాదుల కమిటీని ఏర్పాటు చేసి ఆ రోజే సర్వే చేయాలని చెప్పింది. నవంబరు 29న సర్వే నివేదిక ఇవ్వాలన్నది. మసీదు కమిటీ వాదన సరిగా వినిపించడానికి కూడా సమయం ఇవ్వలేదు.

మసీదు కమిటీ పూర్తి సహకారంతో సర్వే పూర్తయింది. అయితే నవంబరు 24న మరోసారి సర్వే చేయాలని సర్వేబృందం అక్కడకు చేరుకుంది. అయితే ఈసారి వారితో పాటు పోలీసులేగాక 'జై శ్రీరాం' అని నినాదాలిస్తూ భారీ జన సమూహం కూడా వచ్చింది. ముస్లింలు కూడా సమీకృతులయ్యారు. కొద్ది సేపట్లోనే పరిస్థితి అదుపు తప్పిపోయింది. రాళ్ల రువ్వడం లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగం కాల్పుల దాకా వెళ్లింది. తుపాకి తూటాలు తగిలి ముగ్గురు ముస్లిం యువకులు కాల్పుల్లో చనిపోగా మరో ఇద్దరు తర్వాత గాయాలతో మరణించారు. స్థానిక సమాజ్‌వాది పార్టీ ఎంపీ, ఆయన కుమారుడు అల్లర్లు, హింసాకాండ రెచ్చగొట్టారంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకు సమర్పించారు.ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో ఏదో ఒక సాకుతో ముస్లింలపై దాడికి దిగడం పూర్తి స్థాయిలో సాగిపోతున్నది. కొద్ది వారాల కిందట బరైచ్‌లో జరిగిన మత హింసాకాండ ముస్లింలపై నిర్బంధానికి దారితీసింది. డజన్లకొద్ది ముస్లిం పురుషులను అరెస్టు చేశారు. హిందూత్వ సంస్థలు అనేక మసీదులను టార్గెట్ చేసుకుని లీగల్ వివాదాలను ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాయి.

సుప్రీంకోర్టు తక్షణ జోక్యం

సంభాల్‌లో 16వ శతాబ్ది నాటి మసీదు వివాదం రగిలించేందుకు జరిగిన ప్రయత్నాలకు నాయ వ్యవస్థ కుమ్మక్కు దోహదపడింది. యూపీలోని స్థానిక కోర్టులలో (వారణాసి, మధుర తర్వాత ఇప్పుడు సంభాల్ లో) మనం చూసింది ఒక క్రమపద్ధతిలో సాగుతున్నదే. హిందూ ఆధిక్యత నెలకొల్పడం కోసం శతాబ్దాల నాటి మసీదులను రణరంగాలుగా మార్చడం. ఇందులో అత్యంత ఆందోళనకరమైన అంశమేమంటే సాక్షాత్తూ సుప్రీంకోర్టు జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలో అవకాశం కల్పించడం. అందుకోసం అంతకుముందు తనే అందరూ అమలు చేయాలని ఆదేశించిన చట్టాన్ని బేఖాతరు చేయడం. వినాశకరమైన ఈ పంథాను వెనక్కుకొట్టాలంటే సుప్రీంకోర్టు తక్షణం జోక్యం చేసుకోవాలి. ఒక ప్రార్థనా స్థలంలో 1947ఆగష్టు15 తర్వాత ఎలాంటి న్యాయవివాదాలకు అవకాశం లేదని చెబుతున్న ప్రార్థనా స్థలాల చట్టం శిరోధార్యతను గట్టిగా చెప్పడం జరగాలి.

(నవంబరు 27 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

డాలరుకు ఎసరొస్తోందా! ట్రంప్ బెదిరింపులకు అర్థమేమిటి?



ఎం కోటేశ్వరరావు
8331013288

తమ కరెన్సీ డాలరును పక్కన పెట్టి ప్రత్యామ్నాయ కరెన్సీతో వాణిజ్యం జరిపేందుకు 'బ్రిక్స్' కూటమి దేశాలు పూనుకుంటే వందశాతం పన్ను విధిస్తామని జనవరి 20న పదవీ బాధ్యతలు చేపట్టనున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరించాడు.బ్రిక్స్ దేశాలని, వేరే కరెన్సీ అని చెప్పినప్పటికీ స్థానిక కరెన్సీలతో లావాదేవీలు జరిపే అన్ని దేశా లకూ వర్తింపచేస్తామనే హెచ్చరిక దీని వెనుక ఉంది.ప్రస్తుతం బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా, ఇరాన్,ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏయి) ఉన్నాయి.మరో 34 దేశాలు చేరేందుకు ఆసక్తి వ్యక్తం చేశాయి. వాటిని నిరుత్సాహపరిచేందుకు కూడా ట్రంప్ ఈ ప్రకటన చేశాడు. నిజానికి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ ఏడాది మార్చి నెలలోనే దీని గురించి చెప్పాడు. ఆర్‌బిఐ మాజీ గవర్నర్ దువ్వూరు సుబ్బారావు వంటి వారు ట్రంప్ మాటలు ఊకదంపుడేనా, నిజంగా అమలు జరుగుతాయా, అమెరికా చట్టాలు అందుకు అనుమతిస్తాయా? అన్న సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. చైనా వస్తువుల మీద పదిశాతం, కెనడా, మెక్సికోల నుంచి వచ్చే వాటి మీద 25శాతం పన్ను విధిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. చర్యకు ప్రతిచర్య ఉంటుంది, అది ఏ రూపంలో అన్నది చూడాల్సిఉంది.

మొదటి ప్రపంచ యుద్ధం వరకు ప్రపంచ మారకపు కరెన్సీగా బ్రిటీష్ పౌండు ఉన్నది.1920దశకం నుంచి డాలరు క్రమంగా పెరిగి పౌండ్‌ను వెనక్కునెట్టింది. రెండో ప్రపంచ యుద్ధ ముగింపులో ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల ఏర్పాటు తరువాత పూర్తిగా డాలరు పెత్తనం ప్రారంభమైంది. గతంలో ఒక ఔన్సు(28.35 గ్రాములు) బంగారం 35 డాలర్లకు సమానమైనదిగా మారకపు విలువ నిర్ణయించారు. 2024 డిసెంబరు రెండవ తేదీన ఒక ఔన్సు బంగారం ధర 2,626 డాలర్లు ఉంది. 1971లో డాలరు-బంగారం బంధాన్ని తెంచిన తరువాత డాలరుకు ఎదురులేకుండా పోయింది. దాన్ని అడ్డుకొనేందుకు ఐరోపా ధనికదేశాలు యూరో కరెన్సీని ముందుకు తెచ్చినా డాలరుకు ప్రత్యామ్నాయం కాలేకపోయింది. గత పదిహేనేండ్లుగా డాలరు ప్రభావం క్రమంగా తగ్గుతోంది. రాజకీయంగా తమ పెత్తనానికి ఎదురు దెబ్బలు తగులుతున్న పూర్వరంగంలో ఆర్థికంగా నిలిచి ప్రపంచ ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని అమె రికా చూస్తున్నది, అదే ట్రంప్ అజెండా, దానికనుగుణంగా ప్రకటనలు ఉన్నాయి.అయితే అది జరిగేనా?

డాలరుకు ప్రత్యామ్నాయ కరెన్సీని ముందుకు తేవాలని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డిసిల్వా 2023లో ప్రతిపాదించాడు. అంతకుముందు నుంచే దీని గురించి చర్చ ఉంది. డాలరును ఉపయోగించవద్దని ఏ దేశం మీద కూడా ఒత్తిడి తేవద్దని, బ్రిక్స్ మద్దతు ఇచ్చే కరెన్సీలో చెల్లింపులు పెరగాలని, దుర్బలత్వాలను తగ్గించుకోవాలని లూలా అన్నాడు. తనకు నచ్చని దేశాల మీద డాలరును అమెరికా ఆయుధంగా ఉపయోగిస్తున్నది. ఇరాన్‌తో లావాదేవీలపై అమెరికా నిషేధం విధించిన కారణంగా మనదేశం అక్కడి నుంచి చమురు కొనుగోలు నిలిపివేసింది. ఉక్రెయిన్ సంక్షోభానికి రష్యా ఒక్కదాన్నే బాధ్యు రాలిగా చేస్తూ దాని మీద కూడా అమెరికా తీవ్రమైన ఆంక్షలు విధించింది. అక్కడి నుంచి ముడి చమురు కొనుగోలు చేసేందుకు మన ప్రభుత్వం ఇతర కరెన్సీలతో కొనుగోలు చేయాల్సి వచ్చింది.మరోవైపు మన కరెన్సీని అంగీకరించే విధంగా 23 దేశాలతో ఇప్పటికే అవగాహనకు వచ్చిన సంగతి తెలిసిందే. రూపాయితో లావాదేవీలు జరిగితే ఎగుమతి, దిగుమతిదార్లకు కరెన్సీ మారకపు విలువ హెచ్చుతగ్గుల ముప్పు ఉండదు. మన విదేశీ వాణిజ్యంలో మూడోవంతు ఈ దేశాలతోనే జరుగుతున్నది.అమెరికాతో ఉన్న రాజకీయ బంధం, డాలరుతో తెగతెంపులు చేసుకోవటం పూర్తిగా ఇష్టం లేని కారణంగా మనదేశం ఇరకాటవస్థలో ఉంది.తామెన్నడూ డాలరును దెబ్బతీసేందుకు లక్ష్యంగా చేసుకోలేదని మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. కొన్ని సందర్భాలలో తమ వాణిజ్య భాగస్వాములకు డాలర్లు ఉండటం లేదని, ఆ కారణంగా ప్రత్యామ్నాయాలను చూస్తున్నాం తప్ప ఎలాంటి దురుద్దేశ్యాలు లేవని చెప్పారు. చైనాతో మన వాణిజ్యం లోటులో ఉండగా అమెరికాతో మిగులులో ఉంది. ఈ కారణంగానే దానితో సంబంధాల విషయంలో మనదేశం ఆచితూచి వ్యవహరిస్తున్నది. ఉమ్మడి కరెన్సీ పథకాలకు దూరంగా ఉంటోంది. కొన్ని లావాదేవీల్లో డాలర్లకు ఆటంకాలు ఉన్నందున స్థానిక కరెన్సీలతో ఏర్పాట్లు చేసుకుంటున్నది.డాలరుతో తెగతెంపులు చేసుకొనేందుకు, తద్వారా అమెరికా మార్కెట్‌ను కోల్పోయేందుకు మనదేశంలోని ఐటి, దాని అనుబంధ, సేవారంగాల్లో, ఔషధ, వస్త్ర పరిశ్రమల కార్పొరేట్లు అంగీకరించే అవకాశం లేదు. కార్పొరేట్ శక్తులు పశ్చిమదేశాల మార్కెట్ మీద కేంద్రీకరించిన కారణం కూడా విస్మరించరానిదే. మనదేశం డాలర్ పెట్టుబడులను ఆశిస్తున్నందున దాన్ని దెబ్బతీసేందుకు ముందుకు పోదన్నది అభిప్రాయం. బ్రిక్స్ కూటమి జీడీపీలో 70శాతం వాటా చైనాదే. ప్రత్యామ్నాయ కరెన్సీ రూపొందితే దానిలో ఆధిపత్యం ఉండే అవకాశం ఉంది, రాజకీయంగా దాన్ని ఎదుర్కోవాలని కోరుతున్న మనదేశంలోని చైనా వ్యతిరేకశక్తులు అంగీకరించే అవకాశం కూడా లేదు.

'అంతర్జాతీయ వాణిజ్యంలో డాలరుకు బదులు మరో కరెన్సీని వినియోగించే అవకాశం లేదు. ఎవరైనా అలాంటి ప్రయత్నాలు చేస్తే అమెరికాకు వీడ్కోలు చెప్పాల్సి ఉంటుంది. బ్రిక్స్ దేశాలు డాలరుకు దూరంగా ఉండాలని ప్రయత్నిస్తుండటాన్ని మేము గమనించటం ముగిసింది. అద్భుతమైన అమెరికా ఆర్థిక వ్యవస్థలో తమ వస్తువులను అమ్ముకోవటానికి స్వస్తి పలకాల్సి ఉంటుంది' అని ట్రంప్ బెదిరించాడు. ప్రస్తుతం డాలర్‌దే ఆధిపత్యమైనా అన్ని దేశాలూ తమ విదేశీమారక ద్రవ్యంలో ఒక్క డాలరు మీదే ఆధారపడటం లేదు. ఇతర కరెన్సీలను కూడా నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే సమయంలో ఎటుబోయి ఎటువస్తుందో అన్నట్లుగా బంగారం నిల్వలను కూడా పెంచుకుంటున్నాయి. ఇరాన్, రష్యా దేశాలపై ఆంక్షలు విధించి తన సొంతచట్టాలను రుద్దుతోంది. దానిలో భాగంగా అంతర్జాతీయ అంతర బ్యాంకుల ద్రవ్య లావాదేవీల టెలికమ్యూనికేషన్ సమాజ (స్విఫ్ట్) వ్యవస్థ నుంచి వాటిని ఏకపక్షంగా తొలగించింది. రేపు తనకు నచ్చని లేదా లొంగని ఏ దేశం మీదనైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడవచ్చు గనుక గత కొన్నేండ్లుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కరెన్సీల గురించి ఆలోచిస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు ప్రపంచ వాణిజ్యంలో 23శాతం కలిగి ఉన్నాయి. ఇవి నూతన కరెన్సీని సృష్టించటం లేదా డాలరును పక్కనపెట్టే మరొక కరెన్సీకి మద్దతు ఇవ్వబోమని తమకు హామీ ఇవ్వాలని డోనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేశాడు. మహావృక్షం వంటి డాలరుకు బదులు మరొక పిలక కోసం ప్రయత్నించినా ఫలితం ఉండదన్నాడు. సార్వభౌమత్వం కలిగిన ఏ దేశమూ ఇలాంటి హామీ ఇవ్వదు. అమెరికా నాయకత్వంలోని జి7 కూటమిని ఎదుర్కోవాలంటే బ్రెజిల్,రష్యా,భారత్,చైనా చేతులు కలిపి ఒక కూటమిని ఏర్పాటు చేయాల్సి ఉంటుందని గోల్డ్‌మన్ శాచస్ ప్రధాన ఆర్థికవేత్త జిమ్ ఓ నెయిల్ 2001లో ప్రతిపాదించాడు. తరువాత అది నిజంగానే 2011లో ఉనికిలోకి వచ్చింది. డాలరును తాము ఏకపక్షంగా తిరస్కరించటం లేదని,



> బ్రిక్స్ దేశాల మీద ట్రంప్ దాడి ఉన్నప్పటికీ కేంద్రీకరణ అంతా చైనా మీదనే అన్నది స్పష్టం.అక్కడి మార్కెట్‌లో తన వస్తువుల విక్రయాలకే ఈ ఒత్తిడి. ఎవరు అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ దాడి తీవ్రత పెరగవచ్చని ఊహించిన చైనా ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు గత ఆరేండ్లుగా ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నది. దాని అమ్ముల పొదిలో కూడా అమెరికాను దెబ్బతీసే కొన్నిఅస్త్రాలు ఉన్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. ఉదాహరణకు చైనా వద్ద అమెరికా తీసుకున్న రుణం 734 బిలియన్ డాలర్లు ఉంది.2017 నుంచి క్రమంగా ఈ మొత్తాలను తగ్గిస్తున్నది. దాన్ని ఇతర దేశాలకు చైనా విక్రయిస్తే ప్రపంచ మార్కెట్ల మీద ప్రతికూల ప్రభావం, అమెరికా బాండ్ల మీద వచ్చే రాబడి తగ్గి ఆకర్షణ కోల్పోతుంది. తన దగ్గర ఉన్న 3.38లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యాన్ని వదిలించుకుంటే చైనాకూ సమస్యలు వస్తాయి.అమెరికాను దెబ్బతీయాలంటే తన కరెన్సీ యువాన్ విలువ తగ్గింపు ఒక ఆయుధం. దానితో లాభం-నష్టం రెండూ ఉన్నాయి.


డాలరు లావాదేవీలపై పరిమితులు విధిస్తున్నందున ప్రత్యామ్నాయాన్ని చూసుకోవాల్సి వస్తోందని ఆంక్షలకు గురైన రష్యా అధినేత పుతిన్ ఇటీవల జరిగిన కజాన్ బ్రిక్స్ సమావేశాల్లో చెప్పాడు. ఇప్పటికే ఈ కూటమి ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బాంక్(ఎన్‌డిబి)ని మరింతగా విస్తరించాలని కూడా నిర్ణయించారు.

ప్రస్తుతం అమెరికా ఖండాల్లో వాణిజ్యంలో 96శాతం, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో 74, ఇతర చోట్ల 74శాతం డాలరు వినియోగంలో ఉంది. ఐరోపాలో మాత్రం 66శాతం యూరో ఆక్రమించింది. ప్రపంచ దేశాల విదేశీ మారకద్రవ్య నిల్వల్లో 60శాతం డాలర్ల రూపంలో, మిగిలింది ఇతర కరెన్సీలు, బంగారం రూపంలో ఉంటుంది. ప్రపంచ బ్యాంకు సమాచారం ప్రకారం 1960దశకంలో ప్రపంచ జీడీపీలో అమెరికా వాటా 40శాతం కాగా 2023లో 26శాతానికి పడిపోయింది.చైనాను చూస్తే 2000 సంవత్సరంలో 3.6శాతంగా ఉన్నది 16.9శాతానికి పెరిగింది. మన జీడీపీ ఇదే కాలంలో 1.4 నుంచి 3.4శాతానికి మాత్రమే పెరిగింది. దేశాల రిజర్వుబ్యాంకులు తమ వద్ద నిల్వ ఉంచుకొనే విదేశీ కరెన్సీలలో డాలరు వాటా 2002లో 70శాతం ఉండగా 2024 మార్చి ఆఖరులో 59శాతం ఉంది. ఇదే సమయంలో యూరో, ఎన్, పౌండ్ తప్ప ఇతర కరెన్సీల వాటా 1.8 నుంచి 10.9శాతానికి పెరిగింది. అనేక దేశాలు డాలరును క్రమంగా వదిలించుకుంటున్నాయి. ఎప్పుడు ఎలాంటి అస్థిరతకు గురికావాల్సి వస్తుందో అన్న భయంతో ఇటీవలి కాలంలో బంగారం కొనుగోళ్లను గణనీయంగా పెంచుతున్నాయి. దేశాల రిజర్వుబాంకులు 2010లో 79.15 టన్నుల బంగారం కొనుగోలు చేయగా 2015లో 579.6 టన్నులు, 2023లో 1,037.1టన్ను కొనుగోలు చేశాయి. మన విషయానికి వస్తే ఆర్‌బిఐ ప్రతినెలా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నది.జనవరి నుంచి 43 టన్నులు కొనుగోలు చేయగా మొత్తం నిల్వ 846 టన్నులకు పెరిగింది. చైనా రిజర్వుబాంకు వద్ద అక్టోబరు ఆఖరులో 2,264 టన్నుల బంగారం ఉంది. గతేడాది అన్ని దేశాల కేంద్ర బాంకులు కొనుగోలు చేసిన 1,037 టన్నుల్లో 30శాతం చైనా పీపుల్స్ బాంకు కొను గోలు చేసింది. ఈ ఏడాది అంతకుమించి కొనుగోలు చేయనున్నట్లు జనవరి- మార్చినెలల్లో లావాదేవీలు వెల్లడించాయి. ఎందుకు ఈ విధంగా కొనుగోలు చేస్తున్నదంటే డాలరుకు ప్రత్యామ్నాయంగా కరెన్సీని ముందుకు తెచ్చేందుకే అని పరిశీలకులు చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం ఆయా దేశాల్లో విదేశీమారక నిల్వల్లో పోర్చుగల్‌లో బంగారం వాటా 72శాతం, అమెరికా 70, జర్మనీ 69, ఫ్రాన్సు 67, ఇటలీ 66, నెదర్లాండ్స్ 58, టర్కీ 30, రష్యా 26శాతం భారత్ 9, చైనా నాలుగుశాతం మాత్రమే కలిగి ఉన్నాయి. శాతం రీత్యా చూస్తే మనం ఎగువన ఉన్నప్పటికీ విలువలో చూస్తే చైనాతో ఎంత తేడా ఉందో పైన పేర్కొన్న అంకెలు వెల్లడిస్తాయి.

మొత్తంగా బ్రిక్స్ దేశాల మీద ట్రంప్ దాడి ఉన్నప్పటికీ కేంద్రీకరణ అంతా చైనా మీదనే అన్నది స్పష్టం.అక్కడి మార్కెట్‌లో తన వస్తువుల విక్రయాలకే ఈ ఒత్తిడి. ఎవరు అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ దాడి తీవ్రత పెరగవచ్చని ఊహించిన చైనా ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు గత ఆరేండ్లుగా ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నది. దాని అమ్ముల పొదిలో కూడా అమెరికాను దెబ్బతీసే కొన్నిఅస్త్రాలు ఉన్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. ఉదాహరణకు చైనా వద్ద అమెరికా తీసుకున్న రుణం 734 బిలియన్ డాలర్లు ఉంది.2017 నుంచి క్రమంగా ఈ మొత్తాలను తగ్గిస్తున్నది. దాన్ని ఇతర దేశాలకు చైనా విక్రయిస్తే ప్రపంచ మార్కెట్ల మీద ప్రతికూల ప్రభావం, అమెరికా బాండ్ల మీద వచ్చే రాబడి తగ్గి ఆకర్షణ కోల్పోతుంది. తన దగ్గర ఉన్న 3.38లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యాన్ని వదిలించుకుంటే చైనాకూ సమస్యలు వస్తాయి.అమెరికాను దెబ్బతీయాలంటే తన కరెన్సీ యువాన్ విలువ తగ్గింపు ఒక ఆయుధం. దానితో లాభం-నష్టం రెండూ ఉన్నాయి. సెమీకండక్టర్లు, విద్యుత్ బాటరీలకు ఉపయోగించే అరుదైన ఖనిజాల ఎగుమతులు నిలిపివేయవచ్చు. తమ మార్కెట్లో ఆపిల్, టెస్లా వంటి అమెరికా కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తులను బహిష్కరించి దెబ్బతీయవచ్చు.అయితే వాటిని ప్రయోగిస్తుందా లేదా అన్నది చెప్పలేము. ■

పేదల మనిషి-జస్టిస్ వి.ఆర్.కృష్ణ అయ్యర్

- బసవరాజు నరేందర్ రావు
9908516549



> ఇక నిరుపేద, పీడితుల పట్ల న్యాయం కోసం, భారత న్యాయవ్యవస్థలో ఆయన ప్రవేశపెట్టిన ప్రజా ప్రయోజన వ్యాజ్య విధానం సర్వజనామోదం పొందింది. దీని విషయంలో జస్టిస్ భగవతి కూడా ఎంతో కృషిచేశాడు. అప్పటివరకు బాధితుడు మాత్రమే కోర్టుల్లో కేసు వేయడం లేదా రిట్ పిటిషన్ వేయాలన్న నిబంధన వుండేది. అయితే పేదరికం లేదా నిరక్షరాస్యులైన కారణంగా పేద బాధితులు కోర్టులకు వెళ్లలేక వారికి అన్యాయం జరిగేది. అయితే జస్టిస్ కృష్ణ అయ్యర్ ప్రవేశపెట్టిన ప్రజాప్రయోజన వ్యాజ్యం వల్ల, పేద బాధితుల తరపున ఎవరైనా ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని రాష్ట్రాల్లోని ఉన్నత న్యాయస్థానాల్లోను లేదా సర్వోన్నత న్యాయస్థానాల్లోనైనా దాఖలు చేయవచ్చు.

'దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్'- అన్నాడు గురజాడ. కానీ దేశమంటే ధనిక కాదోయ్...నింగినంటే మేడ కాదోయ్ అని పాడుతున్నారిప్పుడు కొందరు. అలా చెప్పడమే కాదు. ఆ పేదల బాగుకోసం శక్తి వంచన లేకుండా నిరంతరం శ్రమిస్తూ, వారికోసం తమ జీవితాలనే అంకితం చేస్తున్నారు. అలాంటి త్యాగధనుల్లో ముందు వరసలో నిలుస్తారు పేదల పక్షపాతి జస్టిస్ వి.ఆర్. కృష్ణఅయ్యర్. ఆయన న్యాయవాద వృత్తిలో పనిచేసినా, ప్రజాప్రతినిధిగా ఎన్నికయినా పేదలకోసమే తన శక్తి యుక్తులన్నీ ధారపోసేవారు. అందుకే పేదలమనిషిగా పేరు తెచ్చుకున్నారు. భారత న్యాయవ్యవస్థకు అయ్యర్ భీష్మ పితామహుడులాంటి వాడని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎ.ఎస్.ఆనంద్ ఘనంగా కొనియాడారు. సుప్రీంకోర్ట్‌బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవె "భారత దేశపు గొప్ప వ్యక్తుల్లో ఆయన ఒక లెజెండ్. అన్యాయాన్ని ఎదుర్కోవడానికి నిలబడ్డ వన్‌మన్ ఆర్మీ" అంటూ కృష్ణ అయ్యర్ గురించి అభివర్ణించాడు.

జస్టిస్ వి.ఆర్. కృష్ణఅయ్యర్ కేరళలోని పాలక్కాడ్‌కు చెందిన వైద్యనాథపురంలో 15 నవంబర్ 1915న జన్మించారు. తండ్రి రామ అయ్యర్ థాలస్సెరి న్యాయస్థానంలో ఒక న్యాయవాది. కృష్ణ అయ్యర్ విద్యాభ్యాసం థాలస్సెరిలోని , బి.ఇ.మిషన్ పార్సి హైస్కూల్‌లో జరిగింది. ఆ తర్వాత పలక్కాడ్‌లోని గవర్నమెంట్ విక్టోరియా కాలేజ్‌లో చేరి 1935లో అన్నామలై విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యారు. తరు వాత చెన్నయ్‌లోని డాక్టర్ అంబేద్కర్ లా కాలేజ్‌లో చేరి 1937లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. ఆ తర్వాత 1938లో తన తండ్రి వి.ఆర్. రామ ఛాంబర్‌లోనే ప్రాక్టీస్ ప్రారభించారు.

1948లో పోలీసులు విచారణ పేరుతో ఒక నిందితుడిని తీవ్రంగా హింసించడంతో లాయర్‌గా అయ్యర్ నిరసన తెలిపినందుకు, ఆయన కమ్యూనిస్టులకు సహకరిస్తున్నాడనే నెపంతో ఒక తప్పుడు కేసుపెట్టారు. ఫలితంగా ఒక నెలరోజులపాటు ఆయన జైలు జీవితం గడపాల్సి వచ్చింది. కేరళ రాష్ట్రం ఏర్పాటు కాగానే 1952లో కుటుపారంబ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 1957-59 మధ్య కమ్యూనిస్టు నంబూద్రిపాద్ ప్రభుత్వంలో హోం, న్యాయ, జైళ్లు, విద్య, ఇరిగేషన్, విద్యుత్, రాష్ట్ర వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. ఆ కాలంలోనే కేరళరాష్టాన్ని అన్నిరంగాలలో త్వరితగతిన అభివృద్ధి చేసేందుకు అనేక చట్టాలను రూపొందించారు. జైలు సంస్కరణలు, పేదలకు సత్వర న్యాయం అందేలా కృషిచేశారు. ఆ సమయంలో ఆయన పేదలకు లీగల్ ఏడ్ సౌకర్యాన్ని కలుగజేశారు. అంతే గాక ఖైదీలకు వారి న్యాయమైన హక్కుల్ని కల్పించడంతో పాటు పెక్కుకోర్టు, దాంతోపాటు స్త్రీలకు, పిల్లలకు రెస్క్యు గృహాలను ఏర్పాటు చేయించారు.ఆయన మంత్రిగా ఉన్న సమయంలోనే ఒక నిరుపేదను పోలీస్‌స్టేషన్‌లో అకారణంగా బంధించారని తెలియడంతో రాత్రి పదిగంటల సమయంలో తనే స్వయంగా కారు నడుపుకుంటూ వెళ్లి అతన్ని విడిపించారు. ఈ ఒక్క ఘటన చాలు, ఆయనకు పేదల పట్ల ఉన్న నిబద్ధత, మమకారాన్ని తెలియజేసేందుకు.

1959లో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ని ఉపయోగించి నంబుద్రిపాద్ ప్రభుత్వాన్ని రద్దు చేసింది. దాంతో కృష్ణ అయ్యర్ మళ్లీ న్యాయవాదవృత్తిని చేపట్టారు. 1968లో కేరళ హైకోర్ట్‌కు, 1973లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించబడ్డారు 14 నవంబర్ 1980లో పదవీ విరమణ చేసేవరకు ఆయన పేదలకోసమే పరితపించారు. ప్రతీ తీర్పులోను పేదలపట్ల, నిర్భాగ్యులపట్ల ఆయనకున్న అవ్యాజ్యమైన, అనురాగం, సానుభూతి ద్యోతకమవుతాయి దాదాపు 700 తీర్పుల్ని పరిశీలిస్తే పేదలపక్షానే నిలబడ్డారు. ఉదాహరణకు స్టేట్ ఆఫ్ హర్యానా దర్శనా దేవి కేసులో ఒక నిరుపేద బాధితురాలి పట్ల అక్కడి ప్రభుత్వం ప్రవర్తించిన తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈకేసులో దర్శనాదేవి భర్త రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడు. ఆయన మరణానికి కారణమైన బస్సు హర్యానా ప్రభుత్వ రాష్ట్ర రవాణాశాఖకు చెందినది. దాంతో దర్శనాదేవి కూతురుతో కలిసి నష్టపరిహారం కోసం కోర్టును ఆశ్రయించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడంతో కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. జస్టిస్ కృష్ణ అయ్యర్ ఈ కేసులో తీర్పునిస్తూ ఒక వితంతువు పట్ల ప్రభుత్వ ప్రవర్తన తీవ్రమైన దుష్ట స్వభావంతో కూడుకుని ఉన్నదిగా వ్యాఖ్యానించారు.

ఇక నిరుపేద, పీడితుల పట్ల న్యాయం కోసం, భారత న్యాయవ్యవస్థలో ఆయన ప్రవేశపెట్టిన ప్రజా ప్రయోజన వ్యాజ్య విధానం సర్వజనామోదం పొందింది. దీని విషయంలో జస్టిస్ భగవతి కూడా ఎంతో కృషిచేశాడు. అప్పటివరకు బాధితుడు మాత్రమే కోర్టుల్లో కేసు వేయడం లేదా రిట్ పిటిషన్ వేయాలన్న నిబంధన వుండేది. అయితే పేదరికం లేదా నిరక్షరాస్యులైన కారణంగా పేద బాధితులు కోర్టులకు వెళ్లలేక వారికి అన్యాయం జరిగేది. అయితే జస్టిస్ కృష్ణ అయ్యర్ ప్రవేశపెట్టిన ప్రజాప్రయోజన వ్యాజ్యం వల్ల, పేద బాధితుల తరపున ఎవరైనా ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని రాష్ట్రాల్లోని ఉన్నత న్యాయస్థానాల్లోను లేదా సర్వోన్నత న్యాయస్థానాల్లోనైనా దాఖలు చేయవచ్చు. ముంబై కాంగార్ సభ వర్సెస్ అబ్దుల్ థాయి (1976) కేసు సందర్భంగా ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) ప్రవేశపెట్టబడింది. అయితే హుస్సైన్ ఖాతూన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ (1979)కేసుతో ప్రజాప్రయోజన వ్యాజ్యం అంటే ఏమిటో భారతావనికి తెలియవచ్చింది. బీహార్ జైళ్లలో ఖైదీలపై, విచారణలోనున్న ఖైదీలపై జరుగుతున్న వేధింపులపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం వల్ల విచారణ కొనసాగి, పెక్కుమంది ఖైదీల విడుదలకు మార్గం సుగమమైంది. ఆయన హయంలోనే బెయిల్ నిబంధనలు సరళ తరమయ్యాయి. విచారణ సమయంలో నిందితులకు బేడీలు వేయ డాన్ని తప్పు పట్టారాయన.

మరోకేసులో రుణగ్రహీతలకు అండగా నిలిచారు. పేదరికం నేరం కాదని, తీసుకున్న రుణం తీర్చలేకపోయాడన్న కారణంగా రుణగ్రహీతకు జైలు శిక్ష విధించడం ఆర్టికల్ 21ని ఉల్లంఘించడమేనని తీర్పునిచ్చాడు. ఈ తీర్పువల్ల దేశంలోని ఎంతోమంది రుణగ్రహీతలకు ఉపశమనం లభించింది. మధ్యప్రదేశ్- రత్లాం మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై మురుగునీరు ప్రవహించడంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని కొంతమంది కోర్టును ఆశ్రయించారు. విచారణలో తమ శాఖలో నిధులు లేవని, సానిటరి విషయంలో చర్యలు చేపట్టలేమని మున్సిపాలిటీ వాదించింది. నిధుల కొరత పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే సహించబోమని, వెంటనే సమస్య పరిష్కరించాలని ధర్మాసనం తీర్పునిచ్చింది. ఇలా చెప్పుకుంటూ పోతే జస్టిస్ అయ్యర్ తీర్పులన్నీ కూడా పేదలపక్షమే ఉండేవి.

జస్టిస్ కృష్ణ అయ్యర్ 1971నుండి 1973 వరకు లా కమిషన్ సభ్యుడిగా పనిచేశారు. ఇక బిరుదుల విషయానికొస్తే లెక్కలేనన్ని బిరుదులతో ఆయన సత్కరించబడ్డారు. అందులో ముఖ్యంగా 1999లో ఆయనకు లభించిన పద్మ విభూషణ్ అవార్డు. రష్యా కూడా ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది. రచయితగా ఆయన సుమారు వంద వరకు గ్రంథాలను రచించాడు. అందులో ఎక్కువ భాగం న్యాయ శాస్త్రానికి సంబంధించినవే వున్నాయి.తన అనన్య ప్రతిభతో న్యాయ శాస్త్ర రంగంలో సేవలందించి, పేదల పక్షపాతిగా పేరుగడించిన జస్టిస్ కృష్ణ అయ్యర్ 4 డిసెంబర్ 2014 న కోచిలోని ఒక ట్రస్ట్ ఆస్పత్రిలో మృతిచెందారు. ఆయన మరణంతో దేశం ఒక గొప్ప న్యాయ కోవిదుడిని, దాన్ని మించి ఒక గొప్ప మానవతావాదిని కోల్పోయింది. ఆయన కలగన్నది అంతరాలు లేని సమాజం. దాన్ని నేరవేర్చేందుకు కృషిచేయాల్సింది నేటితరం. ■

అదానీ వ్యవహారం దేశానికి అప్రతిష్ట

ఇప్పటికీ మోడీ మాట్లాడకపోవడం దారుణం

కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలు సరే... ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల సంగతేంటి?

- అఖిలపక్షం పిలిచి సీఎం సూచనలు తీసుకోవాలి : సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ దేశాలు దోషిగా తేల్చిన అదానీ వ్యవహారం దేశానికి అప్రతిష్ట అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ పెద్దలకు అదానీ గ్రూప్ భారీగా ముడుపులు ముట్టజెప్పిందని అమెరికా కోర్టులో కేసు నమోదైందన్నారు. దీనిపై ప్రపంచవ్యాప్తంగా కోడై కూస్తున్నా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నోరు మెదపకపోవడం దారుణమన్నారు.

ఇప్పటికైనా అదానీ వ్యవహారంపై స్పందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నల్లగొండ 21వ జిల్లా మహాసభలు మంగళవారం మిర్యాలగూడలోని బృందావన్ గార్డెన్ (అనంతరామశర్మనగర్‌లో కామ్రేడ్ రాచమల్ల రామచంద్రం, మారోజు చంద్రమౌళి ప్రాంగణం)లో ప్రారంభమయ్యాయి. ప్రతినిధుల మహాసభలో పార్టీ జెండాను సీనియర్ నాయకులు పామను గుండ్ల అచ్చాలు ఆవిష్కరించారు. అనంతరం అమరుల చిత్రపటాలకు తమ్మినేని పూలమాలాలు వేసి జోహార్లు అర్పించారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. సభలో మాట్లాడిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అనేక విషయాలలో అదానీ, అంబానీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ వచ్చిందన్నారు. దేశ ప్రజల సంపదను దోచి పెడుతున్నదని విమర్శించారు.

'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా ఉత్సవాలు చేసుకోవడం మంచిదే. వాటిని తాము తప్పు పట్టడం లేదు. ఇచ్చిన హామీలపైనా, ప్రజల సమస్యలపైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించరు' అని ప్రశ్నించారు. మహిళలను బస్సు ఎక్కించడం తప్ప మిగతా హామీలు ఏవీ సరిగ్గా అమలు కావడం లేదన్నారు. రుణమాఫీ కొంత అమలు చేశారని, రెండు లక్షలు మాఫీ కాని వారు చాలామంది ఉన్నారని అన్నారు. నేటికీ రైతుభరోసా, మహిళలకు రూ. 2500, నిరుద్యోగభృతిపై స్పష్టత లేదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ప్రజల సమస్యలపై సీపీఐ(ఎం) ఆందోళనలు చేస్తూనే ఉన్నామన్నారు.

మూసీ ప్రక్షాళనలో హైడ్రా ఒక భాగమన్నారు. 'మూసీ ప్రక్షాళన చేయాల్సిందే... మూసీలోకి హైదరాబాద్‌లోని కెమికల్స్ రాకుండా చూడాలి, శుద్ధి చేసే ఫ్యాక్టరీలు పెట్టాలి' అని డిమాండ్ చేశారు. దీనికోసం15 వేల పేదల ఇండ్లు కూలగొట్టడం సరికాదన్నారు. అది చేయాలంటే ముందే కొత్త ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యం అన్నారు. కానీ రేవంత్ మాటల్లోనే ప్రజాస్వామ్యం... చేతల్లో నిర్బంధకాండ ప్రయోగిస్తున్నారు అని విమర్శించారు.

లగచర్లకు వెళ్తుంటే సీపీఐ(ఎం) కార్యకర్తలను అరెస్ట్ చేశారని, అప్పటి మాదిరిగానే ఇపుడు అరెస్టుల పర్వం కొనసాగుతున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద కూడా తాము అరెస్టులపై ప్రస్తావించామన్నారు. లగచర్లలో తొండలు గుడ్లు పెట్టని భూములు అని సీఎం అన్నారు ఇది సరికాదని తాము కలిసినప్పుడు చెప్పామని, అక్కడ అన్ని పంటలు పండే భూములే ఉన్నాయని ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చామని అన్నారు. పంటలు పండని భూములు తీసుకోవాలని 2013 చట్టం చెప్తుంది. దాని విస్మరించొద్దని గట్టిగా చెప్పామని అన్నారు. తమ పోరాటంతో ఫార్మాసిటీ రద్దు అని సీఎం ప్రకటించారు. ఇండస్ట్రీరియల్ కారిడార్‌కు అయినా గురునాథరెడ్డికి చెందిన సీలింగ్ భూములు తీసుకోవాలని చెప్పామని, గిరిజన భూములు తీసుకోవద్దని స్పష్టం చేసామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, హైడ్రా, మూసీ, పరిశ్రమలు, తదితర అంశాలపై చర్చించేందుకు అఖిలపక్షం పిలవాలని ఆమన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. హక్కులు సాధించాలంటే... ప్రజా ఉద్యమాలు నిర్మించాలంటే... సీపీఐ(ఎం) ఉండాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి పోరాటాలతోనే ప్రభుత్వం మెడలు వంచగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతా రాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి. మల్లు లక్ష్మి, పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, నారి అయిలయ్య, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, చినపాక లక్ష్మీనారాయణ కున్‌రెడ్డి నాగిరెడ్డి, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, లెల్లెల బాలకృష్ణ, కట్ట నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



పారిశ్రామిక, మౌలిక వసతుల అభివృద్ధి సహా

9 అంశాల ఒప్పందంపై నేపాల్, చైనా సంతకాలు

బీజింగ్ : నేపాల్, చైనాలు మంగళవారం 9 అంశాల ఒప్పందంపై సంతకాలు చేశాయి. ప్రస్తుతం బీజింగ్‌లో పర్యటిస్తున్న నేపాల్ ప్రధాని కె.పి.శర్మ ఓలి, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయి పలు అంశాలపై చర్చలు జరిపారు. బీజింగ్‌లోని స్టేట్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో అనుసంధానత, పారిశ్రామికా భివృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి, వాణిజ్యం, పర్యాటకం సహా పలు రంగాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. అంతకుముందు ఓలి,చైనా ప్రధాని లీ కియాంగ్‌తో కూడా సమావేశ మయ్యారు.

పలు అవగాహనా ఒప్పందాలతో సహా 9అంశాల ఒప్పందంపై ఇరువురు నేతలు సంతకాలు చేశారని నేపాల్ విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి కృష్ణ ప్రసాద్ ధాకల్ తెలిపారు. నేపాల్-చైనా వాణిజ్య అభివృద్ధి, ఆర్థిక, సాంకేతిక సహకారం, నిర్మాణ పనులు, ఇరు దేశాల మీడియాల మధ్య కమ్యూనికేషన్ టెక్నాలజీలో సహకారంపై పలు అవగాహనా ఒప్పందాలు కుదిరాయి.

సీపీఐ(ఎం)

సిద్దిపేట జిల్లా కమిటీ ఎన్నిక

కార్యదర్శిగా ఆముదాల మల్లారెడ్డి

21 మందితో జిల్లా కమిటీ ఎన్నిక



ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

గజ్వేల్ పట్టణంలో డిసెం బర్ 1, 2 తేదీల్లో జరిగిన సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా 3వ మహా సభలు విజయ వంతంగా ముగి శాయి. ఈ మహాసభల్లో 21 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా ఆముదాల మల్లారెడ్డి తిరిగి ఎన్నిక య్యారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా కాముని గోపాల స్వామి, రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపెల్లి సత్తిరెడ్డి, గొడ్డు బర్ల భాస్కర్‌ను ఎన్ను కున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా కొంగరి వెంకట మావో, ఆలేటి యాద గిరి, చొప్పరి రవికుమార్, బండకింది అరుణ్ కుమార్, అమ్ములబాల నర సయ్య, తాడూరి రవీందర్, బద్ది పడిగ కృష్ణారెడ్డి, సింగిరెడ్డి నవీన, అత్తిని శారద, తిప్పారపు శ్రీనివాస్, రాములు, దాసరి ప్రశాంత్, జాలిగపు శిరీష ఎన్నికయ్యారు.

ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక

కార్యదర్శిగా దర్శనాల మల్లేష్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీపీఐ(ఎం) ఆదిలాబాద్ జిల్లా 13వ మహాసభల్లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శిగా దర్శనాల మల్లేష్ తిరిగి ఎన్నికయ్యారు. ఈ మహాసభల్లో 15మందితో నూతన జిల్లా కమిటీ ఎన్ను కున్నారు. జిల్లా కార్యదర్శిగా మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా లంక రాఘవులు, తొడసం భీంరావు, పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్ ఎన్నికయ్యారు.



దర్శనాల మల్లేష్

వీరితో పాటు మరో పది మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. మహాసభల్లో జిల్లాను పారిశ్రామిక, వ్యవ సాయకంగా అభివృద్ధి చేసేలా పాలకులు దృష్టి కేంద్రీకరిం చాలని పలు తీర్మానాలు ఆమోదించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడు తామని నూతన కమిటీ తెలిపింది.

గుజరాత్ పారిశ్రామిక యూనిట్‌లో ప్రమాదం

నలుగురి మృతి

భరూచ్ : గుజరాత్‌లోని ఒక పారిశ్రామిక యూనిట్‌లో స్టోరేజ్ ట్యాంక్ పేలిన ప్రమాదంలో నలుగురు కార్మికులు మరణించారు. భరూచ్ జిల్లాలోని అంకలేశ్వర్ జీఐడీసీ ప్రాంతంలో ఉన్న డిటాక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలోని స్టోరేజ్ ట్యాంక్ మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా పేలిపోయింది. ఆ సమయంలో ట్యాంక్‌పై పని చేస్తున్న నలుగురు కార్మికులు మరణించారు. సమాచారం తెలిసి వెంటనే అగ్నిమాపక సిబ్బందితో పాటు పారిశ్రామిక భద్రత, ఆరోగ్య విభాగాలకు చెందిన బృందాలు, పోలీసులు అక్కడకు చేరుకున్నారు. వెంటనే ప్రాథమిక విచారణ ప్రారంభించారు. అక్కడ




ఎలాంటి అగ్ని ప్రమాదం సంభవించలేదని జిల్లా ఎస్పి మయూర్ చవ్డ తెలిపారు. ఎందువలన స్టోరేజ్ ట్యాంక్ పేలిందనే కారణంపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డిటాక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేయడం, డిస్పోజ్ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

నూతన క్రిమినల్ చట్టాలకు బలమైన ముందడుగు : ప్రధాని మోడీ



చండీగఢ్: తమ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన క్రిమినల్ చట్టాలు వలసవాద యుగం నాటి చట్టాల ముగింపునకు బలమైన ముందడుగు అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. వలసవాద యుగం చట్టాలన్ని దురదృష్టవశాత్తూ 'శిక్షాస్పద మనస్తత్వం' చుట్టూ తిరుగుతూనే ఉన్నాయని విమర్శించారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అభినియ అనే మూడు నూతన క్రిమినల్ చట్టాలను అమల్లోకి తీసుకొచ్చినందుకు గుర్తుగా 'సెక్యూర్ సొసైటీ, డెవలెప్డ్ ఇండియా- ఫ్రం పనిష్‌మెంట్ టూ జస్టిస్' అనే కార్యక్రమాన్ని చండీగఢ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మట్లాడుతూ బ్రిటీష్ వారు తీసుకొచ్చిన భారతీయ శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ మొదలైన చట్టాలన్నీ కూడా భారతీయుల్ని శిక్షించడానికి, బానిసలుగా ఉంచడానికి ఉద్దేశించినవే అని విమర్శించారు. విచారకరంగా వాటిని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా అమలు చేశామని అన్నారు. ఈ ఏడాది జూలై 1 నుంచి పైన తెలిపిన మూడు కొత్త చట్టాలు తీసుకొచ్చామని తెలిపారు.

చైనా సెమీ కండక్టర్ పరిశ్రమపై అమెరికా ఆంక్షలు



వాషింగ్టన్ : చైనా సెమీ కండక్టర్ పరిశ్రమను లక్ష్యంగా చేసుకుంటూ అమెరికా కొత్త ఆంక్షలు విధించింది. చిప్‌లను తయారుచేసే నారా టెక్నాలజీ గ్రూప్‌తో సహా 140 కంపెనీలకు ఎగుమతులను నిలిపి వేసింది. చిప్ సామాగ్రి, సాఫ్ట్‌వేర్ తది తరాలపై ఆంక్షలతో పాటూ పలు చర్యలు కూడా తీసుకుంది.

ఆ పరిశ్రమను అణచివేసే లక్ష్యంతో ఇలా అమెరికా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడమనేది గత మూడేళ్లలో ఇది మూడోసారి. అడ్వాన్స్‌డ్ నోడ్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌లను తయారుచేసేందుకు అవసర మయ్యే సెమీ కండక్టర్ తయారీ పరికరాలపై కొత్త నియంత్రణలు తీసుకువచ్చారు. అలాగే ఈ సర్క్యూట్‌లను తయారుచేసే లేదా అభివృద్ధిపరిచే సాఫ్ట్‌వేర్ సాధనాలపై కూడా కొత్త నియంత్రణలు విధించారు. సెమీ కండక్టర్ ఫాబ్రికేషన్ ప్లాంట్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలతో సహా మొత్తంగా 140 కంపెనీలు అమెరికా వాణిజ్య శాఖ జాబితాలో వున్నాయి. ఇవన్నీ కూడా చైనా అధునాతన చిప్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు బీజింగ్ తరపున పనిచేస్తాయి. ప్రపంచంలోని ఇతర ప్రాతాల్లో అమెరికా, జపాన్, డచ్ తయారీ సంస్థలు రూపొందించే చిప్ తయారీ పరికరాలు చైనాలోని చిప్ ప్లాంట్‌లకు ఎగుమతవకుండా దెబ్బ తీసేందుకు అమెరికా అధికారాలను విస్తరిస్తూ కొత్త నిబంధనలు తీసుకువచ్చారు. ఇజ్రాయిల్, మలేసియా, సింగపూర్, దక్షిణ కొరియా, తైవాన్‌ల్లో తయారయ్యే పరికరాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. జపాన్, నెదర్లాండ్స్‌ల్లో మినహాయింపు వుంటుంది. విస్తరించిన విదేశీ ప్రత్యక్ష ఉత్పత్తి నిబంధన 16 కంపెనీలకు వర్తించబడుతుంది. ఇవన్నీ కూడా చైనా చిప్ తయారీ కార్యకలాపాలకు అత్యంత కీలకమైనవి.

కిం కర్తవ్యం?



- అగ్రరాజ్యంలో అడుగు పెడితే అరెస్ట్ తప్పదు
- అమెరికా కోరితే మోడీ అప్పగిస్తారా?
- ట్రంప్ ప్రభుత్వం ఏర్పడితే పరిస్థితి ఏమిటి?
- అదానీ భవిష్యత్తుపై అనేక ప్రశ్నలు

న్యూఢిల్లీ : అదానీ ముడుపుల వ్యవహారం పార్లమెంటును కుదిపేస్తోంది. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ప్రభుత్వం రొటీన్ డైలాగ్ వల్లె వేస్తుండగా ప్రతిపక్షాలు మాత్రం ఈ వ్యవహారంపై చర్చ జరగాల్సిందేనని పట్టుపడుతున్నాయి. అదానీపై న్యూయార్క్ జిల్లా కోర్టులో ఐదు రకాల అభియోగాలు మోపారు. లంచం, సెక్యూరిటీల మోసం కుట్ర, ఎలక్ట్రానిక్ పరికరాల సాయంతో కుట్ర, సెక్యూరిటీల మోసం, చట్టాన్ని అడ్డుకునే కుట్ర...ఇలా ఆయనపై మోసం, కుట్రకు సంబంధించి అమెరికా ప్రాసిక్యూటర్లు ఛార్జిషీటు దాఖలు చేశారు. వీటిలో గౌతమ్ అదానీ, సాగర్ అదానీపై ఐదు అభియోగాలూ మోపారు.

అమెరికాలోనే ఎందుకు?

మరి మన దేశంలోని ప్రభుత్వాధినేతలు, అధికారులకు అదానీ గ్రూప్ ముడుపులు ఇస్తే అమెరికా న్యాయస్థానంలో ఎందుకు కేసు నమోదైంది ? అనే ప్రశ్న ఉదయిస్తుంది. ఎందుకంటే అదానీ తదితరులు అమెరికా పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టించి వారి నుండి నిధులు సమీకరించారు. అమెరికా పెట్టుబడిదారుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి నేరానికి పాల్పడ్డారని న్యాయస్థానం తేల్చింది. దీనికితోడు ఆర్థిక అవకతవకలకు పాల్పడిన నేరానికి అదానీపై అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) సవివరమైన ఫిర్యాదు దాఖలు చేసింది. పెట్టుబడిదారులకు తప్పుడు సమాచారం ఇచ్చినందుకు గౌతమ్ అదానీని శిక్షించడానికి అవసరమైన ఆధారాలు ఉన్నాయని, అవి ఈ కేసుకు బలాన్ని ఇచ్చాయని అమెరికాకు చెందిన క్రిమినల్ అటార్నీ మెగ్ స్ట్రిక్లర్ తెలిపారు. విచారణ ప్రక్రియ కొనసాగే సమయంలో లభించే ఆధారాలను బట్టి అదనంగా మరికొన్ని అభియోగాలు నమోదు చేసే అవకాశం కూడా ఉన్నదని ఆమె చెప్పారు.

అడుగు పెడితే అరెస్టే

అదానీ, ఇతరులపై మోపినది క్రిమినల్ కేసే కానీ సివిల్ దావా కాదు. నిందితులు అమెరికా భూభాగంపై అడుగు పెట్టిన మరు క్షణమే వారిని అరెస్ట్ చేస్తారు. అనంతరం న్యూయార్క్ కోర్టులో హాజరు పరుస్తారు. అమెరికాలో ప్రవేశించకపోతే అరెస్ట్ నుండి అదానీ తప్పించుకోవచ్చు. అయితే అలా చేసినప్పటికీ ఆయనకు ఇబ్బందులు తప్పక పోవచ్చునని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలతోనూ అమెరికాకు నేరస్థుల అప్పగింత ఒప్పందాలు ఉన్నాయి. చైనా, రష్యా, ఉత్తర కొరియా, కొన్ని ఆఫ్రికా దేశాలతో మాత్రం అమెరికాకు ఈ ఒప్పందం లేదు. కాబట్టి యూరో పియన్ యూనియన్‌కో, బ్రిటన్‌కో, ఉత్తర లేదా దక్షిణ అమెరికాకో వెళ్లాలని అదానీలు అనుకుంటే వారిని నిర్బంధించి అమెరికాకు అప్పగించే అవకాశం ఉంది.

అప్పగించాలని కోరితే...

అదానీల పర్యటనపై అమెరికా రెడ్ కార్నర్ నోటీసు జారీ చేస్తే వారు ఏ దేశమేగినా, ఎందుకాలిడినా పట్టుకొని వాషింగ్టన్‌కు అప్పగించాల్సిందే. కాబట్టి దేశాలు దాటుకొని ప్రయాణించడం అదానీలకు సాధ్యం కాదని స్ట్రిక్లర్ స్పష్టం చేశారు. అదీకాక అదానీలను అప్పగించాల్సిందిగా అమెరికా ప్రభుత్వం భారత్‌ను లాంఛ నంగా కోరే అవకాశం కూడా ఉంది.

ఈ రెండు దేశాలు 1997లోనే నేరస్థుల అప్పగింత ఒప్పందంపై సంతకాలు చేశాయి. కాగా అమెరికా అధికారులు ఇప్పటికే గౌతమ్, సాగర్‌పై అరెస్ట్ వారంట్లు జారీ చేశారని తెలిసింది. కాబట్టి అదానీలను అప్పగించాల్సిందిగా అమెరికా ప్రభుత్వం మన దేశాన్ని కోరే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

ప్రభుత్వం మారితే...

అయితే అదానీల అప్పగింతకు మోడీ ప్రభుత్వం అంగీకరిస్తుందా అన్నదే ప్రశ్న. ఎందుకంటే భారత్ చేసిన ఇలాంటి అభ్యర్థనలు అనేకం అమెరికా ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయి. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, జాతీయ భద్రతా చట్టం వంటి కఠినమైన భారతీయ చట్టాల ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు అమెరికాలో దర్జాగా తిరుగుతున్నారు. ఇక్కడ మరో ముఖ్యమైన విషయాన్ని గమనంలో ఉంచుకోవాల్సి ఉంటుంది. అమెరికాలో జనవరిలో ప్రభుత్వం మారబోతోంది. డొనాల్డ్ ట్రంప్ దేశాధ్యక్షుడు అవుతారు. అధికార గణంలో కూడా పెద్ద ఎత్తున మార్పులు చోటు చేసుకుంటాయి. అదానీ కేసును చేపట్టిన ప్రాసిక్యూటర్ల స్థానంలో వేరే వారిని నియమించవచ్చు. అప్పుడు ఈ ప్రాసిక్యూషన్ మొత్తం రద్దవుతుందని స్ట్రిక్లర్ చెప్పారు.

పకడ్బందీగానే అభియోగాలు

గత వారం ఇద్దరు సీనియర్ న్యాయవాదులు...మహేష్ జెత్మలానీ, మాజీ అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గీ అదానీ గ్రూపును సమర్థిస్తూ ప్రకటనలు చేశారు. అదానీపై 'తీవ్రమైన' అభియోగాలు మోపలేదని రోహత్గీ అంటే నిర్దిష్ట ఆధారాలేవీ లేవని జెత్మలానీ తేల్చేశారు. అయినప్పటికీ కుట్ర ఏ విధంగా జరిగిందో ఛార్జిషీటు, ఎస్ఈసీ ఫిర్యాదు సవివరంగా తెలియజేశాయి. అదీకాక గ్రాండ్ జ్యూరీ సమీక్ష తర్వాతే ఛార్జిషీటు దాఖలైంది. ఎస్ఈసీ ఫిర్యాదులో ఈ కేసుకు సంబంధించిన అనేక వివరాలు ఉన్నాయి. 'పరస్పర న్యాయ సహాయంలో భాగంగా సమన్లు జారీ చేయాలనో లేదా అరెస్ట్ వారంట్ జారీ చేయాలనో ఓ విదేశీ ప్రభుత్వం అభ్యర్థిస్తే దానిని పరిశీలించడం జరుగుతుంది. అయితే అమెరికా ప్రభుత్వం నుండి ఇప్పటి వరకూ అలాంటి అభ్యర్థన ఏదీ అందలేదు' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పారు.



తగ్గుముఖం పట్టిన వర్షాలు

- ముమ్మరంగా సహాయక చర్యలు
- కుటుంబానికి రూ 2 వేల పరిహారం : స్టాలిన్

చెన్నై : ఫెంగల్ తుపాను కారణంగా గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు మంగళవారానికి తగ్గుముఖం పట్టాయి. బుధవారానికి అల్పపీడనం మరింత బలహీనపడనుందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం రాత్రి నుంచి పశ్చిమ దిశగా ప్రయాణించిన అల్పపీడనం ప్రభావంతో నీలగిరి, కృష్ణగిరి, తిరుప్పూర్, ఈరోడ్, తేని, మదురై జిల్లాల్లో మంగళవారం ఒక మోస్తారు వర్షాలు కురిసాయి. దీంతో సేలం-కోయంబత్తూరు జాతీయ రహదారిపై వర్షపు నీరు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించింది. కాగా, ఫెంగల్ తుపాను కారణంగా నష్టపోయిన విల్లుపురం, కడలూరు, కళ్లకురిచి జిల్లాలోని ఒక్కొక్క కుటుంబానికి రూ. 2 వేలు చొప్పున పరిహారం అందచేస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మంగళవారం ప్రకటించారు. అలాగే, బాధిత ప్రాంతాల్లో రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ముమ్మరంగా సహాయక చర్యలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రూ. 2 వేల కోట్ల సహాయం అందించండి : మోడీకి స్టాలిన్ లేఖ

ఫెంగల్ తుపాను కారణంగా దెబ్బతిన్న తమిళనాడులో సహాయక కార్యక్రమాలు చేపట్టేందుకు రూ. 2 వేల కోట్లు కేటాయించాలని ప్రధాని మోడీని ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. ఈ మేరకు లేఖ రాసారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి ఈ సహాయం అందించాలని కోరారు. ఫెంగల్ కారణంగా రాష్ట్రంలో 12 మంది మరణించారని, 2.11 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యాయని తెలిపారు. దాదాపు 300 ఇళ్లు పూర్తిగా ధ్వంస మయ్యాయి, 963 పశువులు చనిపోయాయని తెలిపారు. అలాగే, సుమారు 9,500 కి.మీ మేర రోడ్లు, 1,847 కల్వర్టులు, 417 చెరువులు దెబ్బతిన్నాయని చెప్పారు. 1,649 కి.మీ విద్యుత్ సరఫరా లైన్లు దెబ్బతిన్నాయి, 997 ట్రాన్స్‌ఫార్మర్లు నిరుప యోగంగా మారయని తెలిపారు. 4,200 అంగన్‌వాడీ కేంద్రాలు, 205 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5,936 పాఠశాల భవనాలు, 381 కమ్యూనిటీ హాళ్లు, 623 నీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయని లేఖలో తెలిపారు.

నవతెలంగాణ

బుధవారం 4 డిసెంబర్ 2024

భవనాల అనుమతులకు ఇక బిల్డ్ నౌ

(మొదటిపేజీ తరువాయి)

భవన నిర్మాణానికి అవసరమైన సమాచారాన్ని, అనుమతులను, వివరాలను వేగంగా అందిస్తుంది. టెక్నాలజీ ద్వారా ప్రజలు తమ భవన నిర్మాణానికి ముందే అగ్మెంటెడ్ విసువలైజేషన్ ద్వారా చూడవచ్చు. పెద్ద పెద్ద భవనాలు, ఫ్లాట్లను త్రీడీలో వీక్షించే అవకాశం ఉంది. ఇంగ్లీష్ తెలుగు, ఉర్దూ, భాషల్లో బిల్డ్ నౌ టెక్నాలజీ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇదే సమయంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలను అమలు చేస్తున్నాం. ప్రజలకిచ్చిన హామీలను ఒక్కోటి నెరవేరుస్తున్నాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు. మల్టీ నేషనల్ కంపెనీలు, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌కు పెద్ద సంఖ్యలో వస్తున్నాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికే హైదరాబాద్ మొదటి స్థానంలో ఉండగా, ఐటీలో బెంగుళూరుతో పోటీ పడుతూ దూసుకు పోతోందని వెల్లడించారు. ఈ రంగంలో 10 లక్షల మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులు నగరంలో పని చేస్తున్నారని తెలిపారు. " ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 18 కిలోమీటర్ల పొడవుతో రెండు ఎలివేటెడ్ కారిడార్లను చేపడుతున్నాం. సావిల్స్ గ్రో హబ్ రిపోర్ట్ ప్రకారం హైదరాబాద్ నగరం పట్టణాభివృద్ధిలో ప్రపంచంలోనే ఐదో స్థానంలో ఉంది. మూసీ సుందరీకరణ తదితర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ద్వారా మొదటి స్థానం కోసం పోటీ పడుతున్నాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

'బిల్డ్ నౌ' సాంకేతిక పురోగతులు

1. స్క్రూటినీ సమయాన్ని భారీగా తగ్గిస్తుంది
టీజీ బీపాస్... 2 నుంచి 30 రోజులు
బిల్డ్ నౌ.....గరిష్టంగా 5 నిమిషాలు

2. స్నేహపూర్వక సిటిజన్ పోర్టల్
టీజీ బీపాస్...దరఖాస్తు చేయడం, స్టేటస్ ట్రాకింగ్, ఫీజు చెల్లింపులు, ఇతరాల కోసం వేర్వేరు ప్లాట్‌ఫాంలను ఆశ్రయించాల్సిన పరిస్థితి. దీని వల్ల గందరగోళం, జాప్యం జరుగుతోంది.
బిల్డ్ నౌ...డ్రాయింగ్ స్క్రూటినీ, దరఖాస్తు ప్రక్రియ రెండింటిని కలిగి ఉన్న ఏకీకృత పోర్టల్. వినియోగదారులకు నిరాటంకమైన సేవలను అందిస్తుంది. అవసరమైన పనులను ఒకే దగ్గర అందుబాటులో ఉండేలా చూస్తుంది.

3. భవనాలు, లేఅవుట్ల 3డీ విజువలైజేషన్
టీజీ బీపాస్.....భవనాల ప్లాన్లు సాంప్రదాయ ఫార్మట్లో సమీక్షించబడతాయి. తప్పులు జరగడానికి అవకాశం ఉంటుంది. అదనంగా ప్రాజెక్ట్‌లను దృశ్యరూపకంగా చూడటానికి, నిర్మాణదారులు రూపొందించిన ప్లాన్లను ధృవీకరించడానికి మార్గం లేదు.
బిల్డ్ నౌ.....అగ్మెంటెడ్ రియాలిటీ టెక్నాలజీ ద్వారా అద్భుతమైన విజువలైజేషన్‌లను అందిస్తుంది. ఈ కొత్త ఫీచర్ ద్వారా ప్రజలు ప్రతిపాదిత ప్రాజెక్టులను వాస్తవ రూపంలో చూసి అవగాహన పెంపొందించుకోవడానికి వీలుంటుంది.
ఇంటరాక్టివ్ 3డీ మోడళ్ల ద్వారా, నిర్మాణం ప్రారంభం కాకముందే ప్రజలు భవనాల నమూనాలను వీక్షించొచ్చు. ఇది రియల్ ఎస్టేట్ అభివృద్ధికి కూడా దోహదపడుతుంది.

4. బ్లాక్ బ్లాక్‌చెయిన్‌తో ధృవీకరణ
టీజీ బీపాస్...లావాదేవీలు, ఆమోదాలు ప్రజలకు పూర్తిగా కనిపించవు. ఫలితంగా నమ్మకం, జవాబుదారీతనంలో అంతరాలకు దారి తీస్తుంది.
బిల్డ్ నౌ.....పబ్లిక్ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా నమ్మకం, జవాబుదారీతనాన్ని పెంచుతుంది. ఈ విధానంతో అనుమతులు, లావాదేవీలు పారదర్శకంగా జరుగుతుతాయి. తద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

5. వర్చువల్ ద్వారా మార్గదర్శకత్వం
టీజీ బీపాస్.దరఖాస్తు ప్రక్రియ యొక్క సంక్లిష్టమైన దశలు మరియు నిబంధనలను అర్థం చేసుకోవడంలో ప్రజలు ఇబ్బందులు పడతారు. దీనివల్ల పొరపాట్లు, ఆలస్యం జరిగే అవకాశం ఉంటుంది.
బిల్డ్ నౌ.....ఆధారిత వర్చువల్ అసిస్టెంట్ ప్లాట్‌ఫారమ్‌లో విలీనం చేయబడింది. ప్రజలకు తగిన సహాయాన్ని అందిస్తుంది. ఈ ఫీచర్ దరఖాస్తు ప్రక్రియలో వారికి మార్గనిర్దేశం చేస్తుంది. ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు వ్యక్తిగత మద్దతును అందిస్తుంది.

6. చాట్ సపోర్ట్ ద్వారా తక్షణ సమాచారం
టీజీ బీపాస్..ప్రజలు నియమ, నిబంధనలను సులభంగా యాక్సెస్ చేయలేరు. తరుచూ పెద్ద డాక్యుమెంట్లను శోధించవలసి ఉంటుంది లేదా ప్రభుత్వ స్పందన కోసం వేచి ఉండాల్సి ఉంటుంది.
బిల్డ్ నౌ..... ఈ ప్లాట్‌ఫారమ్ చాట్ సపోర్ట్ వ్యవస్థను కలిగి ఉంది. ఇది వినియోగదారులకు భవన నియమాలు, నిబంధనలపై తక్షణ సమాచారం అందిస్తుంది. పౌరులకు దరఖాస్తు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తుంది.

7. అనుకూల పనితీరు
టీజీ బీపాస్... ప్రస్తుతం ఉన్న వర్క్ ఫ్లో కఠినమైంది. ప్రత్యేక సందర్భాల అవసరాలకనుగుణంగా సర్దుబాటు సాధ్యం కాదు.
బిల్డ్ నౌ.... నిర్దిష్ట అవసరాలు, వాటికనుగుణంగా ప్రక్రియను అనుమతించే వర్క్‌ఫ్లో ఇంజిన్‌ను కలిగి ఉంది. ఈ ఫీచర్ దరఖాస్తులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు వర్క్‌ఫ్లోలు అవసరాలకు అనుకూలంగా ఉంటుంది.

8. ఏ వన్ ఆధారిత డేటా కో పైలట్
టీజీ బీపాస్... మాన్యువల్ డేటా విశ్లేషణ ద్వారా నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యంతో పాటు పొరపాట్లకు దారి తీస్తుంది.
బిల్డ్ నౌ.... రియల్-టైమ్ విశ్లేషణను డేటా కో-పైలట్ తక్షణమే అందిస్తుంది. సహజ భాషలో ప్రశ్నలు అడిగడం ద్వారా అధికారులు సమాచారాన్ని అందుకుంటారు. నిర్ణయం తీసుకోవడంతో పాటు దరఖాస్తు ప్రక్రియలో సామర్థ్యాన్ని పెంచుతుంది.

9. జీఐఎస్ ఇంటిగ్రేషన్
మాస్టర్ ప్లాన్‌లు, సీఆర్‌ఎంపీ, ఎస్‌ఎల్‌ఐపీ, కమర్షియల్ రోడ్లతో నిబంధనల తనిఖీలు, సమ్మతి ధృవీకరణను జీఐఎస్ ఇంటిగ్రేషన్ తదితరాలను ఆటోమేటిక్‌గా నిర్ధారిస్తుంది. ఇది నాన్-హై-రైజ్ భవనాల ప్రక్రియ సమయాలను గణనీయంగా తగ్గిస్తుంది.

10. రేరా ఇంటిగ్రేషన్
ఈ కొత్త సిస్టమ్‌ను రేరాతో అనుసంధానం చేయబడుతోంది. దీంతో భవన అనుమతులకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారం పౌరులకు అందుబాటులో ఉంటుంది.

హైదరాబాద్ అభివృద్ధికి బీజేపీ అడ్డు

(మొదటిపేజీ తరువాయి)

వస్తున్నాయి. రూ.35 వేల కోట్లతో 360 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించబోతున్నాం. వాటికి అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మించి నగరాన్ని మరింత అభివృద్ధి చేయనున్నాం. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్లో కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. 40 నుంచి 50వేల ఎకరాల్లో అంతర్జాతీయ నగరాలైన న్యూయార్క్, టోక్యోల తరహాలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం. 10 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసేలా వాటర్ హార్వెస్టింగ్ బావులను నిర్మిస్తున్నాం. మా ప్రభుత్వ హయాంలో స్థిరాస్తి వ్యాపారం 29 శాతం పెరిగింది. అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చుతోంది" అని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ నగరాలకు ధీటుగా జరుగుతున్న అభివృద్ధికి అందరూ సహకించాలని కోరారు.

రూ.5,827 కోట్లతో చేపట్టిన పనులు

1). గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో ఫేజ్-1లో రూ.3446 కోట్లతో పనులు
2).రహదారులు, జంక్షన్ల సుందరీకరణకు రూ.150 కోట్లు,
3). వర్షపు నీటి సంరక్షణ, వరద నీటిని నియంత్రించే పనులకు రూ.17 కోట్లు,
4).హైదరాబాద్ జల మండలి అధ్వర్యంలో రూ.669 కోట్ల పనులు
5).తాగునీటి సరఫరాకు అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ వివిధ ప్రాంతాల్లో రూ.45 కోట్లతో చేపట్టిన 19 రిజర్వాయర్లు
6). హైదరాబాద్ రోడ్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్‌డీసిఎల్) అధ్వర్యంలో గ్రేటర్ సిటీలో రూ.1500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు
7). ఏఐ అనుసంధానంతో కొత్త ఆన్లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్ వేర్ ప్రారంభం

హైదరాబాద్ అబివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం..


(మొదటిపేజీ తరువాయి)

తీర్చిదిద్దే బాధ్యత మేం తీసుకున్నాం. అందరూ సహకరించాలి" అని సీఎం ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవెలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన రూ.5827 కోట్ల వివిధ అభివృద్ధి పనులను ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

నెట్ జీరో సిటీకి హంగులు

అభివృద్ధికి రూ.12,972 కోట్లతో ప్రతిపాదనలు

- ఎలక్ట్రానిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్, ఏఐసీటీ, హెల్త్‌సిటీ, లైఫ్‌సైన్స్, ఎడ్యుకేషన్, యూనివర్సిటీ జోన్
- ఆర్థిక సహకారం అందించాల్సిందిగా 16వ ఆర్థిక సంఘానికి ప్రభుత్వం ప్రతిపాదనలు



14వేల ఎకరాల్లో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ కాలుష్య రహిత నగరం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్ శివారుల్లో కాలుష్య రహితం, వందశాతం కార్బన్ ఉద్గారాల రహిత (నెట్ జీరో సిటీ) నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఫార్మాసిటీ కోసం గతంలో సేకరించిన భూముల్లోనే ఈ నగరాన్ని నిర్మించబోతుంది. ఈ నెట్ జీరో సిటీ అభివృద్ధికి రూ.12,972 కోట్లు అవసరమని ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చింది. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఏ పనికి ఎంత ఖర్చు అవుతుందనే అంశంపై కూడా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీనికి సంబంధించి ఆర్థిక సహాయం అందజేయాల్సిందిగా కోరుతూ 16వ ఆర్థిక సంఘాన్ని ప్రభుత్వం కోరింది. కాగా, ఫార్మాసిటీ పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కందుకూరు, యాచారం మండలాల పరిధిలో ఇప్పటికే 14వేల ఎకరాల భూమిని సేకరించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఫార్మాసిటీ స్థానంలో ఫోర్త్‌సిటీ, నెట్‌జీరో సిటీని తెరపైకి తెచ్చింది. దీనిలో భాగంగా ఇటీవల మీర్‌ఖాన్‌పేట కేంద్రంగా ఇటీవల స్కిల్ యూనివర్సిటీకి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎలక్ట్రానిక్, మాన్యుఫాక్చరింగ్ జోన్, ఏఐ సిటీ, లైఫ్‌సైన్స్, ఎడ్యుకేషన్, యూనివర్సిటీ జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇక్కడ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో పెద్ద సంఖ్యలో పెట్టుబడులు పెట్టించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. అంతేకాదు.. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లపై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించి, భవిష్యత్తులో మరో కొత్తనగరాన్ని ఆవిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్టుగా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. దీనిలో భాగంగా భూసేకరణ, రహదారుల నిర్మాణం, భవనాలు, తాగునీరు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, విద్యుత్ సరఫరా, పార్కులు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలను సిద్ధం చేసి, ఆ మేరకు 16వ ఆర్థిక సంఘానికి నివేదించింది. అయితే కేంద్రం దీనికి ఏ మేరకు నిధులను కేటాయిస్తుందనేది వేచి చూడాల్సిందే.

ప్రతిపాదనలు, భూమి ఖరీదు రూ.1579.30 కోట్లు

అంతర్గత మౌలిక సదుపాయాల కల్పనకు రూ.3671.19 కోట్లు, అంతర్గత రహదారులకు రూ.1201.54 కోట్లు, తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి కేంద్రాలకు రూ.567.32 కోట్లు, విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్లకు రూ.1902.33 కోట్లు, సీఈటీపీకి రూ.500 కోట్లు, ఎక్స్‌టర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ.1154.00 కోట్లు, ప్రాజెక్ట్ విస్తరణ రూ.1035.67 కోట్లు, అంతర్గత నిర్మాణాలకు రూ.1905.64 కోట్లు, పరిపాలనపరమైన ఖర్చులు రూ.399.39 కోట్లు, ఐదుశాతం ఈఎంపీ ఫండ్ రూ. 266.26 కోట్ల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపారు. అలాగే, స్పోర్ట్స్ హబ్‌కోసం 4 ఇండోర్ స్టేడియాలు (బ్యాడ్మింటన్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్) రూ.120 కోట్లు, అథ్లెటిక్ స్టేడియం(8 లేన్ల ట్రాక్) రూ.100 కోట్లు, ఆర్చరీ కాంప్లెక్స్ రూ.20 కోట్లు, అవుట్‌డోర్ టెన్నిస్ స్టేడియం(12 కోర్ట్స్) రూ.50 కోట్లు, ఫుట్‌బాల్ స్టేడియం(30 వేల మంది కూర్చొని వీక్షించే సామర్థ్యం) రూ.80 కోట్లు, షూటింగ్ రేంజ్ రూ.40 కోట్లు, స్పోర్ట్స్ విలేజ్(1000 మంది అథ్లెట్స్/అఫిషియల్స్ రూ.370 కోట్లు, స్పోర్ట్స్ సైన్స్ సెంటర్ రూ.100 కోట్లు అక్వాటిక్‌పూల్స్(ఒలింపిక్ సైజ్ పూల్స్) రూ.80 కోట్లు అథ్లెట్స్ రీ హాబిలిటేషన్ సెంటర్స్ రూ.20 కోట్లు, ఫ్యాన్ జోన్ రూ.20 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు అధికారులు చెబుతున్నారు.

రూ.1000 కోట్లతో స్పోర్ట్స్ హబ్

ఫోర్త్‌సిటీలో భాగంగా 200 నుంచి 250 ఎకరాల్లో అత్యాధునిక స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. రూ.1000 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి, 16వ ఆర్థిక సంఘానికి పంపింది. క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ పోటీలకు పంపి, వారు సాధించే పతకాలతో అంతర్జాతీయంగా దేశానికి గుర్తింపు తీసుకురావాలని యోచిస్తోంది. అంతేకాదు, 2036లో నిర్వహించే ఒలింపిక్స్ పోటీలకు ఫోర్త్‌సిటీని వేదికగా నిలపాలని భావిస్తోంది. విశాలమైన స్టేడియాలను ఏర్పాటు చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించింది. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇది క్రీడాపోటీలకు ఎంతో అనువైన ప్రదేశం. రక్షణ పరంగానే కాకుండా వాతావరణ పరంగానూ నాలుగో నగరం అనుకూలం.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

- సేఫ్టీ కిట్లు, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి : కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- ములుగు



ఎన్నికల సమయంలో కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధరించాలని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సంఘం జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సదస్సులో రమణ మాట్లాడారు. రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, వారి ఉపాధి మెరుగుపడేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తాటి చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, నీరా తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా ప్రజలకు కల్లు అందజేయాలని, తద్వారా గీత కార్మికుల ఉపాధి మెరుగు పడుతుందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనంలో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి రూ.8కోట్ల బడ్జెట్ కేటాయించిందని, బిల్డింగ్ నిర్మాణం కూడా పూర్తైందన్నారు.

ఇందుకు సంబంధించిన మిషనరీని ఏర్పాటుచేశారని, కానీ నేడు అది వృధాగా దర్శనమిస్తోందన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కల్లు గీత వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్లు, ద్విచక్రవాహనాలు అందజేయాలని కోరారు. పెండింగ్ ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలని అన్నారు. సుప్రజ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. కల్లుగీత వృత్తి ప్రమాదకరమైందని, వృత్తిని ఆధునీకరించి గౌడ యువతకు ఉపాధి కల్పించాలని తెలిపారు.

ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్టు చైర్మెన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ముస్నిపల్లి కుమార్‌గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, కునుర్ అశోక్ గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలను నరకకూపాలుగా మారుస్తున్న నారాయణ, శ్రీచైతన్య

- అన్నోజిగూడలో విద్యార్థి ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరపాలి
- ఏపీ మంత్రి నారాయణను బర్తరఫ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నారాయణ, శ్రీచైతన్య కార్పొరేట్ విద్యాసంస్థల్లో వరుసగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ కాలంలోనే బాచుపల్లి, అన్నోజిగూడ, హయత్ నగర్, మాదాపూర్‌లో శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థులు వరుస ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపింది. విద్యాసంస్థలను నరకకూపాలుగా మారుస్తున్నాయని విమర్శించింది. శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలపై విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్ చేసింది. ఆత్మహత్యలు, వేధింపులకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ సిలబస్ పూర్తి చేసి రివిజన్ పేరుతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. లెక్చరర్లు, ఉపాధ్యాయులు తీవ్రంగా వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలపై విజిలెన్స్ దాడులు చేసి కార్పొరేట్ విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నారాయణ విద్యాసంస్థల్లో వరుసగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, వాటి నియంత్రణ కోసం ప్రభుత్వాలు పని చేయడం లేదని తెలిపారు. ఉభయ రాష్ట్రాల్లో కార్పొరేట్ కళాశాలలకు ఇంటర్ బోర్డులు తొత్తులుగా మారాయనీ, అధికారులు అవినీతిలో కూరుకుపోయారని విమర్శించారు. రాష్ట్రంలో ఇంటర్ బోర్డును ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థలలో సిబ్బంది విద్యార్థులను స్నాప్ చాట్ లో వేధింపులు చేయడం వంటి ఘటనలపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీలో మంత్రిగా ఉండి, ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్న నారాయణను ఆ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒత్తిడి లేకుండా చదువు చెప్పాలనీ, కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు. అవి పాటిస్తేనే కాలేజీలకు అనుమతి ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో అనుమతి లేకుండా 400కుపైగా కార్పొరేట్ కాలేజీలు నడుస్తున్నాయని విమర్శించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలనీ, ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

పథకం ప్రకారమే హత్య

- మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్య కేసు నిందితుడి రిమాండ్
- వివరాలు వెల్లడించిన సీఐ సత్యనారాయణ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



కుల దురహంకార హత్యకు పాల్పడిన నిందితుడు కొంగర పరమేశ్‌ను ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేశారు. అతన్ని మంగళవారం రిమాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు. నిందితుని తల్లిదండ్రులు పదేండ్ల క్రితమే చనిపోగా అప్పటినుంచి తన ఇద్దరు అక్కలు హైమావతి, నాగమణితో కలిసి రాయపోల్ గ్రామంలోని మేనమామ వద్ద ఉంటున్నారు. హైమావతికి 2009లో వివాహం జరిగింది. 2014లో కొంగర నాగమణికి ఎంపీ పటేల్‌గూడకు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. ఈ వివాహం సందర్భంగా పసుపు, కుంకుమల కింద ఎకరా భూమిని బహుమతిగా ఇచ్చారు. కానీ ఆమె భర్తతో వివాదాల కారణంగా స్వగ్రామానికి వచ్చింది. ఈ క్రమంలో 2020లో నాగమణి పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించింది. కుషాయిగూడ, హయత్ నగర్ పోలీసు స్టేషన్లలో పనిచేసింది. ఆ తర్వాత మొదటి భర్త నుంచి విడాకులు పొందింది. అనంతరం ఆమెకు అదే గ్రామానికి చెందిన ఎస్సీ కులానికి చెందిన బండారి శ్రీకాంత్‌తో పరిచయం ఏర్పడి ఇద్దరూ ప్రేమించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న నిందితుడు కొంగర పరమేష్, కుటుంబ సభ్యులు.. నాగమణిని హెచ్చరించారు. దాంతో ఆమె వ్యక్తిగత జీవితంలో కుటుంబ సభ్యుల జోక్యం చేసుకోవద్దని తేల్చి చెప్పింది. ఆమెకు ఇచ్చిన ఎకరం భూమిని తిరిగి నిందితుని పేర రిజిస్ట్రేషన్ చేసింది. 2024 నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్ట టెంపుల్ వద్ద నాగమణి తను ప్రేమించిన బండారి శ్రీకాంత్‌ను కులాంతర వివాహం చేసుకుంది. అప్పటినుంచి భార్యా భర్తలిద్దరూ వనస్థలిపురంలోని సహారా ఎస్టేట్స్‌లో అద్దెకు ఉంటున్నారు. ఈ తరుణంలో నాగమణి తన ఎకరం భూమిని తిరిగి ఇవ్వాలని సోదరుడిపై ఒత్తిడి పెంచింది. దాంతో కులాంతర వివాహం చేసుకోవడమే కాకుండా తిరిగి భూమిని అడుగుతుండటంతో ఆమెపై తన కోపాన్ని పెంచుకున్నాడు. తన అక్కను అంతమొందించడానికి ఒక పథకం వేశాడు. ఆదివారం నాగమణి తన భర్తతో కలిసి రాయపోల్ గ్రామానికి వచ్చింది. అది తెలుసుకున్న నిందితుడు ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నాడు. ఈ విషయంలో తన స్నేహితుడు అచ్చన శివ (ఏ2) సహాయంతో నాగమణి కదలికలపై నిఘా పెట్టాడు. కాగా, విధులకు వెళ్లేందుకు నాగమణి రాయపోల్ నుంచి సోమవారం ఉదయం సుమారు 8:30 గంటలకు స్కూటీపై ఇంటి నుంచి బయలుదేరింది. పోల్కంపల్లి రోడ్డు మీదుగా వెళ్తుండగా చూసిన శివ.. వెంటనే పరమేశ్‌కు సమాచారం ఇచ్చాడు. పరమేష్ కారుతో తన సోదరిని ఫాలో అయ్యాడు. మాన్యగూడ గ్రామం వైపు నాగమణి చేరుకున్న సమయంలో రోడ్డు నిర్మానుషంగా ఉండటంతో కారుతో నాగమణి స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టాడు. దాంతో నాగమణి ఒక్కసారిగా కింద పడిపోయింది. అప్పటికే కారులో సిద్ధంగా ఉంచుకున్న కత్తితో ఆమె మెడపై నరికి హత్య చేశాడు. విషయం తెలుసుకున్న సీఐ సత్య నారాయణ, తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడిని పోల్కంపల్లి గ్రామం పరిధిలోని జనార్ష వెంచర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అతన్ని మంగళవారం రిమాండ్‌కు తరలించారు. నాగమణి హత్యకు ఉపయోగించిన మారణాయుధాలతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు.



వికలాంగుల పట్ల కేంద్రం నిర్లక్ష్యం

- త్వరలో రాష్ట్రంలో పింఛన్ పెంచుతాం
- విప్లవాత్మక మార్పులు తెస్తాం : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క

నవతెలంగాణ-కల్చరల్

వికలాంగుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మంత్రి సీతక్క విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ, సహకార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర సర్కారు పింఛన్‌ను రూ. 300ల నుంచి రూ మూడు వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో 11ఏండ్లుగా బీజేపీ అధికారంలో ఉందనీ, అయినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులుగా పేరు మార్చి చేతులు దులుపుకున్నదని ఎద్దేవా చేశారు. వికలాంగుల పింఛన్‌ను పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని.. రాష్ట్రం నుంచి ఉన్న కేంద్ర మంత్రులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే పింఛన్‌ను పెంచుతామనీ, వికలాంగులను ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. ఇప్పటికే జాబ్ పోర్టల్ కూడా ప్రారంభించామనీ, రాబోయే నాలుగేండ్లలో వికలాంగుల సంక్షేమంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని చెప్పారు. మ్యారేజీ ఇన్సెంటీవ్‌లకు రూ.10కోట్లు, మొత్తం వికలాంగుల సంక్షేమానికి రూ. 87 కోట్లకు పైగా కేటాయించినట్టు తెలిపారు. ఉద్యోగాల్లో నాలుగు శాతం, సంక్షేమంలో ఐదు శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తామని చెప్పారు. వికలాంగులు వైకల్యంతో బాధపడకుండా ఆత్మస్థైర్యంతో ప్రపంచాన్ని జయించిన వికలాంగులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమ శాఖ, వికలాంగుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదట వీరిని గుర్తించి పింఛన్ ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనే అని తెలిపారు. ఉపాధి హామీ చట్టం తెచ్చి వికలాంగులకు 100 రోజులు పని కల్పించిందన్నారు. వికలాంగులు హక్కుల చట్టం -2016ను ఏకసభ్య కమిషన్-2011 ద్వారా రూపొందించిందని గుర్తు చేశారు. వికలాంగులకు విద్యలో, ఇండ్లలో రిజర్వేషన్లు ఇచ్చిందన్నారు. రాబోయే కాలంలో వికలాంగుల్లో 40శాతం వైకల్యం కలిగిన వారికి ఉచితంగా సహాయ ఉపకరణాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో నెలకొన్న సమస్యలు, వికలాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో అద్భుత విజయాలు సాధించి, రాష్ట్రస్థాయి అవార్డ్స్ పొందిన 21 మంది వికలాంగులను మంత్రితో కలిసి చైర్మెన్ అవార్డులు, ప్రైజ్‌మనీ అందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజ, జీఎం ప్రభంజన్ రావ్ వికలాంగులు పాల్గొన్నారు.

వికలాంగులను మోసం చేసిన కాంగ్రెస్

- ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల్లో వికలాంగులకిచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం ప్రతినిధులు హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని ఆమె నివాసంలో కవితను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ సర్కార్ వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలను శాసన మండలిలో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దివ్యాంగుల సమైఖ్య సంఘం ప్రతినిధులు కవితకు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

కల్వకుంట్ల కవితకు గంగపుత్రుల ధన్యవాదాలు

తెలంగాణ జాగృతి తరపున బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు రిపోర్ట్ సమర్పించినందుకుగానూ గంగపుత్రం సంఘం నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో కవితతో గంగపుత్ర సంఘం నాయకులు సమావేశమయ్యారు. పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని శాసన మండలిలో లేవనెత్తాలని కోరారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ పాల్గొన్నారు.

లక్ష కేసులు పెట్టినా భయపడను : హరీశ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, తప్పులను ఎత్తిచూపుతున్నందుకు తనపై అక్రమంగా లక్ష కేసులు పెట్టినా భయపడేది లేదని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించడాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. 'రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినావు' అని అన్నందుకు యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో, ఇచ్చిన హామీలను ఎగవేస్తున్నందుకు ఎగవేతల రేవంత్‌రెడ్డి అని అన్నందుకు బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసులు పెట్టించారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో ఓ కేసు, పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే మానకొండూరులో ఒక కేసు, తాజాగా పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో మరోకేసు పెట్టించారని చెప్పారు.

ఆర్టిజన్లకు ప్రమోషన్లు ఇవ్వండి

- విద్యుత్‌శాఖ మంత్రికి ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జీ సంజీవరెడ్డి డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. మంగళవారంనాడాయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం (327) తరఫున మంత్రిని కలిసారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై చర్చించారు. ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న సీబీడీ గ్యాంగ్ ఉద్యోగులకు హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరే విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 2004 పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. వీటిపై త్వరలో ఆదేశాలు ఇస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఇతర సమస్యల్ని ఆయా సంస్థల సీఎమ్‌డీలతో మాట్లాడి పరిష్కరించుకోవాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో 327 యూనియన్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ప్రభాకర్, సెక్రటరీ జనరల్ ఈ శ్రీధర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజీవరెడ్డిని మంత్రి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు.

రేపు ఆర్టీసీ కార్మికుల చలో బస్‌భవన్

- మాకు సంబంధం లేదు-టీఎమ్‌యూ అశ్వత్థామరెడ్డి
- రెండు జేఏసీలను అల్పాహారానికి ఆహ్వానించిన రవాణామంత్రి



ముషీరాబాద్ డిపోలో గేట్ మీటింగ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 5వ తేదీ చలో బస్‌భవన్‌కు టీజీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. కార్మికులు, ఉద్యోగుల ఈ ఆందోళనలో భారీగా పాల్గొనాలని జేఏసీ చైర్మెన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మెన్ థామస్‌రెడ్డి, కన్వీనర్ ఎమ్‌డీ మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బీ యాదగిరి పిలుపునిచ్చారు. ఇప్పటికే పలు డిపోల ఎదుట గేట్ మీటింగ్స్ పెట్టి ఆర్టీసీ కార్మికుల ఐక్యతను చాటేలా హైదరాబాద్‌కు తరలిరావాలని కోరుతున్నారు. ఆర్టీసీలో యూనియన్లపై ఆంక్షలు ఎత్తేయాలనీ, వెల్ఫేర్ కమిటీలు రద్దు చేయాలనీ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనీ, 2021 వేతన సవరణ 30శాతాన్ని వెంటనే అమలు చేయాలనీ, కార్మికులపై పనిభారాలు తగ్గించాలనీ, ఖాళీలు భర్తీ చేయాలనే పలు డిమాండ్లు చేస్తున్నారు. స్పెషల్ ఆఫ్ ఉన్నవారు, ఆఫ్‌లో ఉన్నవారు, ఇన్‌కమింగ్ అయినవారు, ఫస్ట్‌షిఫ్ట్ డ్యూటీ దిగినవారు సహా అందరూ చలో బస్‌భవన్ ఆందోళనలో భాగస్వాములు కావాలని కోరుతున్నారు. మంగళవారం జేఏసీ చైర్మెన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మెన్ ఎస్ కమలాకర్, కో కన్వీనర్ కత్తుల యాదయ్య తదితరులు ముషీరాబాద్ డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించి, ఆర్టీసీ కార్మికులను చైతన్యపరిచే కార్యక్రమం నిర్వహించారు.

మాకు సంబంధం లేదు-ఇ అశ్వత్థామరెడ్డి, టీఎమ్‌యూ

డిసెంబర్ 5వ తేదీ జేఏసీ పేరుతో చలో బస్‌భవన్ ఇచ్చిన పిలుపునకూ, తమ సంఘానికి ఎలాంటి సంబంధం లేదని టీఎమ్‌యూ ప్రధాన కార్యదర్శి, మెజారిటీ సంఘాల జేఏసీ చైర్మెన్ ఇ అశ్వత్థామరెడ్డి తెలిపారు. డిసెంబర్ 9లోపు ప్రభుత్వంతో చర్చలు జరిపిన తర్వాత, తమ కార్యాచరణను వెల్లడిస్తామన్నారు. కార్మికులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

జేఏసీలకు రవాణామంత్రి ఆహ్వానం

ఆర్టీసీలోని రెండు జేఏసీల నేతల్ని ఈనెల 5వ తేదీ అల్పాహార విందుకు రావాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించినట్టు తెలిసింది. ఈదురు వెంకన్న (ఎంప్లాయీస్ యూనియన్) చైర్మెన్‌గా ఉన్న కార్మిక సంఘాల జేఏసీ, అశ్వత్థామరెడ్డి నేతృత్వంలోని జేఏసీలను మంత్రి ఆహ్వానించారు. ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 5వ తేదీ నెక్లెస్‌రోడ్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్‌లో రవాణాశాఖ, టీజీఎస్‌ఆర్టీసీల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సభలో పాల్గొనేందుకు ఒక్కో డిపో నుంచి కనీసం 30 మందిని పంపాలని మంత్రి పేషీ నుంచి మౌఖిక ఆదేశాలు వెళ్ళినట్టు సమాచారం. అదే రోజు ఈదురువెంకన్న నేతృత్వంలోని జేఏసీ చలో బస్‌భవన్‌కు పిలుపునిచ్చింది. ప్రభుత్వంతో చర్చల తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అశ్వత్థామరెడ్డి నేతృత్వంలోని జేఏసీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రెండు జేఏసీల నేతల్ని రవాణామంత్రి అల్పాహార విందుకు ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది.

ఏడాదిలో అందర్నీ మోసం చేశారు

- సీఎం రేవంత్‌పై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల విమర్శ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సీఎం రేవంత్‌రెడ్డి అధ్వర్యంలోని ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేశారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు విమర్శించారు. మంగళవారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏడాదిలో ఏం సాధించారని విజయోత్సవ సంబురాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. చేతి వృత్తిదారులు, నాయి బ్రాహ్మణులు, మత్స్యకారులు సహా అన్ని వర్గాల వారు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి కోతల రాయుడిగా మారి, పాలనలో విఫలం అయ్యారనీ, ఆయన ధోరణి నచ్చక, కాంగ్రెస్ సీనియర్లు చాలామంది కేసీఆర్‌తో టచ్‌లో ఉన్నారని అన్నారు. బస్తీ దవాఖానాల్లో మందులు, డాక్టర్లు లేరనీ, కాంగ్రెస్ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజలకు కష్టాలు తప్పట్లేదని చెప్పారు.

రైజింగ్ కాదు..రివర్సింగ్

- బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఏడాది పాలనతోనే తెలంగాణ రైజింగ్ అంటూ కాంగ్రెస్ సర్కారు చేసుకుంటున్న ప్రచారం హాస్యాస్పదంగా ఉందని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్‌రెడ్డి విమర్శించారు. మంగళవారంనాడాయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో నిర్బంధాలు, కూల్చివేతలు, హత్యలు, అత్యాచారాలు, రైతుల కష్టాలు, ఆత్మహత్యలు, గురుకులాల విద్యార్థుల మరణాలు, ధర్నాలు, లాఠీచార్జీలు, అక్రమ అరెస్టులు, ఎన్‌కౌంటర్లలో రైజింగ్ అవుతున్నదని ఎద్దేవా చేశారు. ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో రివర్స్‌లోకి వెళ్లిందని విమర్శించారు.

డాలర్ కల్లలు





డాలర్ సంకెళ్లను త్రెంచుకునేందుకు బ్రిక్స్ దేశాలు సిద్ధం కావడం అమెరికాకు నిద్రపట్టనీయడం లేదు. ప్రపంచ ప్రజల సంపద దోచుకుంటూ కులుకుతున్న ఆ దేశం తన పెత్తనానికి ఎక్కడ ముప్పు వస్తుందోనన్న భయంతో వణికిపోతోంది. కొత్త అధ్యక్షుడిగా వచ్చే నెలలో కొలువుదీరనున్న పచ్చి మితవాది, శ్వేత జాతి దురహంకారి డోనాల్డ్ ట్రంప్ 2016లో తొలిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు విశ్వమానవాళికి నష్టం చేకూర్చే అనేక నిర్ణయాలు తీసుకున్నాడు. ఇంకా పాలనా పగ్గాలు చేపట్టకుండానే ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేయడం మొదలు పెట్టాడు. అధికారంలోకి వచ్చిన తొలిరోజే చైనాతోపాటు పొరుగుదేశాలైన మెక్సికో, కెనడాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 10, 25 శాతం చొప్పున పన్ను విధిస్తానని హెచ్చరించాడు. ఈ పద్ధతి అమలైతే ప్రతి కుటుంబం మీద 1900 నుంచి 7,600 డాలర్ల భారం పడటంతోపాటు ద్రవ్యోల్బణం 1.4 నుంచి 5.1 శాతానికి పెరిగిపోవడం యుఎస్‌ఎకే నష్టదాయకం.

అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని సృష్టించేందుకు 'బ్రిక్స్' దేశాలు ప్రయత్నిస్తే ఆ దేశాలపై వంద శాతం పన్నులు వేస్తానని తాజాగా సోషల్ మీడియా వేదికగా చేసిన హెచ్చరికా అలాంటిదే. 2011లో ఏర్పాటైన బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలు. ఈ ఏడాది ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, యుఎఇ చేరాయి. ఈ దేశాలు... ప్రపంచ జనాభాలో దాదాపు సగం, జిడిపిలో 35 శాతానికిపైగా ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. మరో 34 దేశాలు చేరడానికి సిద్ధంగా ఉన్నాయి.

అమెరికా ఆధిపత్యం కొనసాగించడంలో ఐదు అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. అంతర్జాతీయ మారకంగా డాలర్ పెత్తనంతోపాటు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, మానవ విధ్వంసక ఆయుధాలు, సహజ వనరులపైనా, సాంస్కృతిక అంశాలపైనా ఆధిపత్యం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికా డాలర్ గుత్తాధిపత్యానికి కళ్లెం వేయాలని, పరస్పర ప్రయోజనాల రీత్యా వ్యాపార, ద్రవ్య లావాదేవీలను సొంత కరెన్సీలో నిర్వహించుకోవాలనే అంశాలపై బ్రిక్స్ దేశాలు చర్చిస్తున్నాయి. ఈ పరిణామాలు అమెరికాకు కంటగింపుగా మారింది. 50 ఏళ్ల క్రితం డాలర్లలో చమురు విక్రయాలు జరిపేందుకు సౌదీ అరేబియా, అమెరికా మధ్య 'పెట్రో డాలర్' ఒప్పందం కుదిరింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం కుదిరిన ఈ ఒప్పందం ఆసరాగా యుఎస్‌ఎ చెలరేగిపోయింది. డాలర్ పెత్తనానికి అడ్డం తిరిగితే... పెద్ద దేశాలను ఆర్థిక ఆంక్షలతో ముప్పుతిప్పలు పెట్టడం, చిన్నదేశాలపై యుద్ధాలు చేసి పాలకులను అంతమొందించడం అమెరికాకు అలవాటుగా మారిపోయింది. ఐరోపా దేశాలు పాతికేళ్ల క్రితం 'యూరో' కరెన్సీని తీసుకురావడంతో విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో, అంతర్జాతీయ చెల్లింపుల్లో డాలర్ల ఆధిపత్యం కొద్దిమేర తగ్గింది. ఆ కరెన్సీలో లావాదేవీలు నిర్వహించేందుకు సిద్ధం కావడమే... ఇరాక్ మాజీ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌పై యుద్ధం చేసి, అంతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది. రూపాయి మారకంగా ఇరాన్‌తో కుదుర్చుకున్న లాభదాయకమైన చమురు కొనుగోలు ఒప్పందానికి మనదేశం తిలోదకాలివ్వడానికి అమెరికా ఒత్తిళ్లే కారణం. పెట్రో డాలర్ ఒప్పందాన్ని కొనసాగించడానికి సౌదీ ఇష్టపడకపోవడం, ప్రత్యామ్నాయ కరెన్సీ కోసం చైనా, రష్యా, ఇండియా తదితర బ్రిక్స్ దేశాలు ప్రయత్నిస్తుండడం అమెరికాకు గడ్డు పరిస్థితిని సృష్టిస్తోంది. ఈ తరుణంలోనే అమెరికా హూంకరింపులు పెరుగుతున్నాయి. తన విధానాల ద్వారా అమెరికా ఆర్థిక సార్వభౌమాధికారాన్ని పెంచుకోవచ్చుననేది ట్రంప్ వ్యూహం. వంద శాతం పన్నులు అమలులోకి వస్తే అది ప్రపంచ వాణిజ్య యుద్ధంగా మారిపోతుంది. ఈ పరిణామాలతో మొదట నష్టపోయేది అమెరికన్లే. ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్, వ్యవసాయక ఉత్పత్తులుసహా రోజువారీ అవసరాలైన అనేక సరుకుల ధరలు భారీగా పెరుగుతాయి. ఇతర దేశాల విడిభాగాలపై ఆధారపడినందున అమెరికా వ్యాపార సంస్థలు చేసుకునే దిగుమతులపై భారం పెరిగి, లాభాలు తగ్గిపోతాయి. అమెరికా ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌లో వెలవెలబోతాయి. ఈ పన్నుల బాధిత దేశాలకు ప్రతి చర్యలకు పూనుకుంటే పరిస్థితి మరింత దిగజారుతుంది. గతంలో అమెరికా చేసుకున్న అనేక అంతర్జాతీయ ఒప్పందాలు అర్థంలేనివిగా మారిపోతాయి. ఉద్రిక్తతలు మరింత పెరిగి, దేశాలతో సంబంధాలు, దీర్ఘకాలిక సహకారం దెబ్బతింటాయి. ఈ పరిణామాలు బ్రిక్స్ దేశాలకు మరిన్ని వర్ధమాన దేశాలను అక్కున చేరుస్తాయి. ట్రంప్ ఆచితూచి వ్యవహరించకపోతే... అమెరికాతోపాటు ప్రపంచానికి ముప్పు. ప్రపంచ దేశాలను సాధ్యమైనంత మేర లొంగదీసుకుని కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చాలన్న ట్రంప్ ఎత్తుగడ ఆ దేశానికే సంకెళ్లుగా మారే అవకాశం ఉంది.

ప్రజాపాలనకు ఏడాది పూర్తి

రాష్ట్ర ప్రజలకు మహేష్‌కుమార్‌గౌడ్ శుభాకాంక్షలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో నియంత పాలనకు చరమ గీతం పాడి ప్రజాపాలనను ఏర్పాటు చేసేందుకు సంపూర్ణంగా సహకరించిన తెలంగాణ ప్రజలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గడీల పాలన, ఫాం హౌస్ పాలనతో విసిగిపోయి, అవినీతి, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ కట్టబెట్టారని తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల సమిష్టి నిర్ణయాలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రం రైజింగ్ తెలంగాణగా పరుగులు పెడుతున్న విషయం ప్రజలకు తెలుసనని వివరించారు. దేశంలోని ఏ రాష్ట్రం, ఏ ప్రభుత్వం చేయలేనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కు గ్యాస్ కనెక్షన్ ఇచ్చి ప్రభుత్వం మాట నిలబెట్టుకున్నదని తెలిపారు. రెండు లక్షల రైతురుణమాఫీ కోసం రూ. 21 వేల కోట్లు కేటాయించడంతో 23 లక్షల మందికి లబ్ధి చేకూరిందని వివరించారు. సన్న ధాన్యానికి రూ. 500ల బోనస్ ఇవ్వడం వల్ల రైతులకు ప్రయోజనం కలిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఒక్క ఏడాదిలోనే సుమారు 54,500 ఉద్యోగాలు ఇచ్చి యువతను అదుకున్నామని పేర్కొన్నారు. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయబోతున్నట్టు గుర్తుచేశారు. డ్రగ్స్ నివారణకు కృషి జరుగుతుందని తెలిపారు. మూసీ నది పునర్ జీవన పథకమని ఆయన వివరించారు. అన్ని రకాల పథకాలు, అన్ని రకాల అభివృద్ధి పనులు ప్రజల సహకారంతో జరుగుతున్నాయని పేర్కొన్నారు. మహిళ కార్పొరేషన్ చైర్మెన్ బండ్రు శోభారాణి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారితోపాటు అసువులు బాసిన ఉద్యమకారులందరికీ జోహార్లు అర్పించారు. వారి త్యాగం వృథా పోదని చెప్పారు. పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రజా ద్రోహం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనపై బీజేపీ చార్జిషీట్ విడుదల చేసినట్టే...ఈనెల 7న బీఆర్‌ఎస్ విడుదల చేస్తామని చెబుతున్నదనీ, బీజేపీని కాపీని బీఆర్‌ఎస్ నేతలు మరోసారి విడుదల చేస్తారా? అని ప్రశ్నించారు.

నియంత పాలన నుంచి విముక్తి : ఏడాది ప్రజాపాలనపై మెట్టుసాయికుమార్

కేసీఆర్ నియంతపాలన నుంచి రాష్ట్ర ప్రజలు విముక్తి చెంది నేటికి ఏడాది కాలం గడిచిపోయిందని ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టుసాయికుమార్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంగళవారం ఆయన ప్రజా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. నిరుద్యోగులను, అమరవీరుల కుటుంబాలను, ప్రజా సంఘాలను కాంగ్రెస్ ప్రభుత్వం అక్కున చేర్చుకుందని చెప్పారు. దశాబ్దకాలంపాటు అణిచివేయబడిన ప్రజాసంఘాలకు స్వేచ్ఛ కల్పించిందన్నారు. కులగణన ఈ దేశానికే రోల్ మోడల్ అవుతుందని అభిప్రాయపడ్డారు.

ఏక్‌నాథ్ శిండేతో ఫడ్నవీస్ ములాఖాత్



ముంబయి : మహారాష్ట్ర అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండేతో బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ మంగళవారం సాయంత్రం భేటీయ్యారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసం 'వర్షా'లో ఈ సమావేశం జరిగింది. 5న రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధన్యత సంతరించుకుంది. కాగా, మంగళవారం ఉదయం ముందుగా థానేలో ఒక ప్రయివేటు ఆస్పత్రిలో శిండే వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. సాధారణ వైద్య పరీక్షల్లో భాగంగానే వీటిని నిర్వహించుకున్నారు. వైద్య పరీక్షలు తరువాత ఇంటికి చేరుకున్న గంటల వ్యవధిలోనే ఫడ్నవీస్‌తో సమావేశం జరిగింది.

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై 11 రోజులు గడుస్తున్నా ఇంకా ముఖ్యమంత్రిని ఎన్నుకోని సంగతి తెలిసిందే. బుధవారం జరిగే బీజేపీ ఎమ్మెల్యేల సమావేశంలో ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని సమాచారం. మరోవైపు ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం అజాద్ మైదాన్‌లో చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి సుమారు 2 వేల మంది వీవీఐపీలు, 40 వేల మంది అభిమానులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగినట్టుగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

కేంద్ర మంత్రితో రాష్ట్రానికి ఉపయోగం ఉందా?


- కిషన్‌రెడ్డిపై చనగాని దయాకర్ ఫైర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండటం వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా ఉపయోగం ఉందా? అని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఫైరయ్యారు. బీజేపీ నాయకులకు ప్రజాపాలన గురించి మాట్లాడే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రి ఉండటం వల్ల రాష్ట్రానికి ఏం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజా పాలనపై కాదు...బీజేపీ మంత్రులపై చార్జిషీట్ వేసుకోవాలని సూచించారు. పదేండ్లు పాలించిన బీఆర్‌ఎస్ నేతల అవినీతిపై ఏనాడైనా ప్రశ్నించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ లక్ష కోట్ల అవినీతి బీజేపీకి పట్టాదా? అని నిలదీశారు. రాష్ట్రానికి ఒక జాతీయ సంస్థలను తీసుకొచ్చారా? చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ అరెస్టు కాకుండా ఇద్దరూ కేంద్ర మంత్రులు రక్షిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు.

పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులపై ఫిర్యాదులకు అంతర్గత కమిటీలు

- కేంద్ర, రాష్ట్రాలను ఆదేశించిన సుప్రీం కోర్టు
- చట్టం అమల్లో అలసత్వంపై అసంతృప్తి



న్యూఢిల్లీ : అన్ని ప్రభుత్వ విభాగాల్లో, సంస్థల్లోని పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులపై ఫిర్యాదులు చేసేందుకు అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసిసి)లను ఏర్పాటు చేస్తూ చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. 2013లో లైంగిక వేధింపుల నిరోధక (పిఓఎస్‌హెచ్) చట్టం అమల్లోకి వచ్చినా ఇప్పటికీ తీవ్రమైన లోపాలు నెలకొనడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రభుత్వాల స్థాయిలో అధికారుల అలసత్వమే దీనికి కారణమని పేర్కొంది. జాతీయ స్థాయిలో ఈ చట్టానికి అందరూ కట్టుబడి వుండేలా చూసేందుకు ఇటువంటి కమిటీల ఏర్పాటు అవసరమని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ చట్టం దేశవ్యాప్తంగా ఏకరీతిన అమలు కావాలని కోరింది. డిసెంబరు 31కల్లా ప్రతి జిల్లాలో ఒక ఆఫీసర్‌ను నియమించాలని, ఆ అధికారి వచ్చే ఏడాది జనవరి 31కల్లా స్థానిక ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని, తాలుకా స్థాయిల్లో నోడల్ అధికారులను నియమించాలని ఆదేశాలు జారీ చేసింది. పిఓఎస్‌హెచ్ చట్టంలోని సెక్షన్ 26 కింద ఐసిసిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో సర్వే నిర్వహించాలని డిప్యూటీ కమిషనర్లు లేదా జిల్లా మేజిస్ట్రేట్లను కోర్టు ఆదేశించింది. వారు ప్రైవేటు రంగ అధికారులతో మాట్లాడి ఐసిసిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటారని, చట్టబద్ధమైన నిబంధలకు కట్టుబడి వుండేలా చూస్తారని సుప్రీం పేర్కొంది. తన ఆదేశాలు అమలు చేసేందుకు వచ్చే ఏడాది మార్చి 31వరకు గడువు ఇచ్చింది. మొత్తంగా ఈ ఆదేశాల అమలును పర్యవేక్షించాలంటూ చీఫ్ సెక్రటరీలను ఆదేశించింది.

పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల ఆరోపణలపై దర్యాప్తుకు కమిటీలను ఏర్పాటు చేశారా లేదా అని నిర్దిష్ట కాలపరిమితిలో నిర్ధారించాల్సిందిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆదేశిస్తూ గతేడాది మే లో కోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన బెంచ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై బాంబే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ గోవా యూనివర్సిటీకి మాజీ హెడ్ ఆఫ్ ది డిపాంమెంట్ ఆరిలియానో ఫెర్నాండెజ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఆదేశాలు వెలువడ్డాయి.

బొగ్గు ఉత్పత్తి పెంచండి

- అధికారులకు సింగరేణి సీఎమ్‌డీ బలరాం ఆదేశాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణిలో రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేస్తూ, 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలని ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ బలరాం ఏరియా జనరల్ మేనేజర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఉత్పత్తితోపాటు నాణ్యత, రక్షణకు కూడా తొలి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. మంగళవారంనాడిక్కడి సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అధికారులతో మాట్లాడారు. విద్యుత్ డిమాండ్ క్రమేణా పెరుగుతున్నదనీ, ఒప్పందంలో ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా ఉత్పత్తి పెంచాలని కోరారు. కంపెనీ యంత్రాలను కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. కొత్త ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని వీకే ఓపెన్‌కాస్ట్, ఇల్లందులోని రోంపేడు ఓపెన్‌కాస్ట్‌లో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డైరెక్టర్లు డీ సత్యనారాయణరావు, వేంకటేశ్వరరెడ్డి, జీఎం(కోఆర్డినేషన్) ఎస్‌డీఎమ్ సుభానీ, జీఎం(మార్కెటింగ్) డీ రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్‌పై పూర్తి నివేదిక ఇవ్వండి

పోలీసులకు హైకోర్టు ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం పూలకొమ్మ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై పూర్తి నివేదిక ఇవ్వాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్ తర్వాత చట్టపరంగా తీసుకున్న చర్యలను తెలపాలని పేర్కొంది. ఎన్‌కౌంటర్లో మృతి చెందిన ఏడుగురి మృత దేహాల్లో పిటిషనర్ భర్త మృతదేహాన్ని భద్రపర్చాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. మిగిలిన ఆరు మృతదేహాల విషయంలో బంధువులు కోరితే వాటిని అప్పగించాలంది. ఎన్‌కౌంటర్ ఘటనా స్థలం నుంచి మావోయిస్టుల మృతదేహాల తరలింపు నుంచి పోస్టుమార్టం వరకు నిబంధనల అమలుపై నివేదిక ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది. పిటిషనర్ ఐలమ్మ భర్త మల్లయ్య మృత దేహాన్ని తదుపరి విచారణ వరకు భద్రపర్చాలంది. ఈ మేరకు ఏటూరునాగారం పోలీసులను ఆదేశించింది. మిగిలిన ఆరు మృతదేహాలను వారి బంధువులకు అప్పగించాలంది. విచారణను గురువారానికి వాయిదా వేసింది. ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమనీ, పోలీసులే విషారం సరఫరా చేయించి మత్తులోకి జారుకున్నాక మావోయిస్టులను కాల్చిచంపారంటూ మృతుడు మల్లయ్య భార్య కె.ఐలమ్మ అలియాస్ మీనా పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి మంగళవారం విచారణ జరిపి ఉత్తర్వులు జారీ చేశారు. కాకతీయ ఆస్పత్రికి చెందిన ఎనిమిది మంది డాక్టర్ల ఆధ్వర్యంలో పోస్టుమార్టం చేశాక తిరిగి రీపోస్టుమార్టం ఎందుకని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఎన్ని రోజులు మృతదేహాల్ని భద్రపర్చాలని ఆదేశాలు ఇవ్వలన్నారు. ఇలాంటి ఉత్తర్వులు పొడిగిస్తే శాంతి భద్రతల సమస్యలు కూడా వస్తాయన్నారు.

పుష్ప-2 రిలీజ్ ఆపబోం: హైకోర్టు

ఎర్రచందనం స్మగ్లింగ్ కథతో తీసిన పుష్ప-2 సినిమా రిలీజ్‌ను ఆపాలంటూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. పుష్ప-1లోని కథ ఆధారంగా అదే తీరుగా పుష్ప-2 కూడా ఉంటుందని ఊహాజనితంగా కేసు వేశారని తప్పుపట్టింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకోవాలంటూ సికింద్రాబాద్‌కు చెందిన ఎస్ శ్రీశైలం వేసిన పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం కొట్టేసింది. సినిమా వల్ల తనకు ఎలాంటి నష్టం వస్తుందో పిటిషనర్ ఆధారాలు చూపలేదని పేర్కొంది. సినిమా రిలీజ్‌కు రెండు, మూడు రోజుల ముందు పిటిషన్ వేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. పుష్ప-2 బెనిఫిట్ షో, టిక్కెట్ రేట్లను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేసిన మరో పిటిషన్‌ను కూడా హైకోర్టు విచారించింది. సినిమా రేట్ల పెంపునకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని చెప్పింది. బెనిఫిట్ షో టిక్కెట్ల అమ్మకాలు, వసూళ్లపై కౌంటరు దాఖలు చేయాలని నిర్మాతలను ఆదేశిస్తూ విచారణను ఈనెల 17కి వాయిదా వేసింది.

ఆకలి కేకలపై అణచివేత చర్యలు

- ప్రజల ఆందోళనలపై నైజీరియా ప్రభుత్వ ఉక్కుపాదం

అబుజ : జీవన వ్యయ సంక్షోభానికి దారి తీస్తున్న, ప్రజల్లో ఆకలి బాధలను పెంచుతున్న ఐఎంఎఫ్ విధానాలను నిరసిస్తూ నైజీరియా ప్రజలు చేస్తున్న నిరసనలు, ఆందోళనలపై అధ్యక్షుడు బోలా టినుబు ఉక్కుపాదం మోపారు. మూకుమ్మడి అరెస్టులు, కస్టడీల్లో వేధింపులు, దేశద్రోహం అభియోగాలు నమోదు, అనధికార హత్యలు ఇలా పలు అమానుషమైన పద్ధతులకు నైజీరియా ప్రభుత్వం పాల్పడుతోంది. ఆగస్టులో తలెత్తిన ఈ నిరసనలు, ఆందోళనలను ఎలాగైనా హింసాత్మక పద్ధతిలోనైనా అణచివేయాలని ఈ చర్యలకు దిగుతోంది. ఫలితంగా డజన్ల సంఖ్యలో మరణాలు సంభవించాయి. బ్లడీ అగస్టు అనే శీర్షికతో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఈ పరిణామాలన్నింటిపై నవంబరు 28న ఒక నివేదిక వెలువరించింది. 24మందిని అమానుషంగా హత్య చేశారని ఆ నివేదిక పేర్కొంది. పైగా ఆందోళనలకు దిగిన జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలపై అదనంగా పెద్ద సంఖ్యలో కేసులు మోపుతున్నారని పేర్కొంది. మృతుల్లో చాలామంది టీనేజ్‌లో వున్నవారే. వీరు ఇళ్లలో దాక్కున్నా వదిలిపెట్టకుండా వెళ్లి సైనికులు చంపేస్తున్నారని ఆ నివేదిక పేర్కొంది. పోలీసులు విచ్చలవిడిగా జరిపిన కాల్పుల్లో ఈ ఆందోళనలతో సంబంధం లేనివారు కూడా అశువులు బాశారని ఆ నివేదిక విమర్శించింది. ప్రభుత్వం ఇంత అమానుషంగా వ్యవహరిస్తున్నా పది రోజుల పాటు ఆందోళనలు సాగాయి. ఆగస్టు 10న పది లక్షల మందితో రాజధాని అబుజలో ప్రదర్శన నిర్వహించారు. ఆందోళనలకు సంబంధించి వేలాదిమందిని అరెస్టు చేశారు. వారిలో చాలామందిని అనధికారికంగా కస్టడీల్లో వుంచి వేధింపులకు గురి చేశారు.

యూపీ పోలీసు ఎఫ్‌ఐఆర్‌ను సవాలు చేసే పిటిషన్..

విచారణ నుంచి వైదొలగిన అలహాబాద్ హైకోర్టు బెంచ్

న్యూఢిల్లీ : తనపై యుపి పోలీసులు దాఖలు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను సవాలు చేస్తూ జర్నలిస్ట్, నిజ నిర్ధారణ పరిశీలకుడు మహ్మద్ జుబేర్ పెట్టుకున్న పిటిషన్‌పై విచారణ నుండి జస్టిస్ మహేష్ చంద్ర త్రిపాఠి, జస్టిస్ ప్రశాంత్ కుమార్‌లతో కూడిన అలహాబాద్ హైకోర్టు బెంచ్ వైదొలగింది. మతపరమైన వివిధ కమ్యూనిటీల మధ్య శతృత్వాన్ని పెంపొందించేందుకు జుబేర్ ప్రయత్నిస్తున్నారని, హిందూ నేత యతి నర్సింగానంద్‌కు వ్యతిరేకంగా ముస్లింలను రెచ్చగొడుతున్నారని ఎఫ్‌ఐఆర్‌లో అభియోగాలు మోపారు. గత నెల్లో నర్సింగానంద్ సహాయకుడు ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశారు. భారత న్యాయ సంహిత (బిఎన్‌ఎస్) లోని సెక్షన్ 152 కింద భారతదేశ సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతలకు జుబేర్ ముప్పుగా పరిణమించారంటూ నవంబరు 27న యుపి పోలీసులు అదనపు అభియోగాన్ని ఆ ఎఫ్‌ఐఆర్‌కు జత చేశారు. ఈ బెంచ్ ముందు ఆ ఎఫ్‌ఐఆర్ మంగళవారం విచారణకు వచ్చిన 20నిముషాల వ్యవధిలోనే బెంచ్ విచారణ నుండి వైదొలగింది. మరోబెంచ్ ముందు ఈ కేసును పెట్టాల్సిందిగా ఆదేశించింది. మహ్మద్ ప్రవక్త, ఖురాన్‌ల గురించి ప్రశ్నలు లేవనెత్తకుండా నర్సింగానంద్‌పై నిషేధం విధించాలని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం కూడా ఇదే కోర్టులో పెండింగ్‌లో వుంది.

డబ్ల్యూఎఫ్‌టీయూ గౌరవాధ్యక్షులు జార్జియోస్ మావ్రికోస్‌తో

ఏఐఏడబ్ల్యూయూ, ఏఐకేఎస్ నేతల భేటీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ మాజీ ప్రధాన కార్యదర్శి, గౌరవాధ్యక్షులు జార్జియోస్ మావ్రికోస్ మంగళవారం ఢిల్లీకి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనతో ఏఐఏడబ్ల్యూయూ, ఏఐకేఎస్ జాతీయ నేతలు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వ్యవసాయ కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉధృతమవుతున్న రైతు, వ్యవసాయ కార్మికుల ఉద్యమాల గురించి మావ్రికోస్ వివరించారు.

నేడు హైదరాబాద్‌కు రాక, సెమినార్‌లో ప్రసంగం

డబ్ల్యూఎఫ్‌టీయూ మాజీ ప్రధాన కార్యదర్శి, గౌరవాధ్యక్షులు జార్జియోస్ మావ్రికోస్, ఉప ప్రధాన కార్యదర్శి స్వదేశ్ దేవ్‌రాయ్ బుధవారం హైదరాబాద్‌కు వస్తున్నారనీ, సెమినార్‌లో ప్రసంగిస్తారని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డబ్ల్యూఎఫ్‌టీయూ అనుబంధ సంఘాలైన ఏఐటీయూసీ-సీఐటీయూ-ఏఐయూటీయూసీ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే 'అంతర్జాతీయ కార్మికోద్యమ చరిత్ర-నేటి పరిస్థితులు' అనే సెమినార్‌లో మావ్రికోస్ ముఖ్యవక్తగా ప్రసంగించనున్నారు. ఈ సెమినార్‌ను జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.

సీఎంను కలిసిన మాజీ మంత్రి తలసాని

- తన సోదరుడి కూతురు వివాహానికి ఆహ్వానం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. తన సోదరుడి కూతురు వివాహానికి రావాలని ఆహ్వానించారు. తప్పకుండా హాజరవుతానని సీఎం ఆయనకు హామీ ఇచ్చారు.

నేడే న్యాస్ (పరాస్) పరీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించేందుకు కేంద్ర విద్యాశాఖ బుధవారం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్) పరీక్షను నిర్వహించనుంది. ఉదయం 10.30 గంటలకు ఈ పరీక్ష ప్రారంభమవుతుంది. రాష్ట్రంలో 3,342 పాఠశాలల్లో మూడు, ఆరు, తొమ్మిదో తరగతులకు చెందిన సుమారు లక్షల మంది విద్యార్థులకు న్యాస్ పరీక్షను రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) నిర్వహిస్తుంది. లాంగ్వేజ్‌లు, సాంఘిక, గణితం సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తారు. అయితే కేంద్ర ప్రభుత్వం న్యాస్ సర్వే పేరును ఫెర్ఫార్మెన్స్ అసెస్‌మెంట్ రివ్యూ అండ్ అనాలసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఫర్ హోలిస్టిక్ డెవలప్‌మెంట్- రాష్ట్రీయ సర్వేక్షన్-24 (పరాస్) పేరుతో నిర్వహిస్తున్నది.

కాలిన శరీరానికి ఉచిత ప్లాస్టిక్ సర్జరీలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



పెగా సిస్టమ్స్ ఆధ్వర్యంలో కాలిన శరీరానికి ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీలు చేయనున్నారు. కాలిన తర్వాత అంగవైకల్యం ఏర్పడిన వారికి హైదరాబాద్‌లో డిసెంబర్ 6 నుంచి ఉచితంగా ఈ సర్జరీలు చేయనున్నట్టు బీఎస్ఎంఎస్ ట్రస్ట్ ప్రెసిడెంట్ శేషగిరి మండలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాస్టిక్ సర్జరీ అవసరమున్న వారు డిసెంబర్ 6లోపు రిజిష్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ కోసం 78160 79234లో సంప్రదించాలని శేషగిరి సూచించారు.

నకిలీ వైద్యుని వద్ద మందుల పట్టివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడుల్లో నకిలీ వైద్యుల వద్ద భారీ ఎత్తున మందులు బయటపడుతున్నాయి. డ్రగ్ లైసెన్స్ లేకుండా మందులను అమ్మేందుకు నిల్వ ఉంచుకోవడం చట్టరీత్యా నేరం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలువురు వందలాది మంది అర్హత లేని వైద్యుల నుంచి మందులను స్వాధీనం చేసుకుని కేసులను నమోదు చేశారు. అయినప్పటికీ ప్రతి రోజూ రాష్ట్రంలో ఏదో ఒక చోట నకిలీ వైద్యులు పట్టుబడుతూనే ఉన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు తాజాగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలం, ఉప్పల్ ఖల్సా గ్రామం, బీరప్పగడ్డ డ్రగ్ కంట్రోల్ అధికారులు తాజాగా దాడులు నిర్వహించారు. బీరప్పగడ్డలోని శ్రీనగర్ కాలనీలోని బానోతు శ్రీనుకు చెందిన ప్రాంగణంలోని అంజలి క్లినిక్‌లో సోదాలు చేశారు. ఈ సోదాల్లో యాంటీబయాటిక్స్ తదితర మందులను గుర్తించారు. అర్హత లేని వైద్యులు ఇలాంటి మందులిస్తే ప్రజారోగ్యానికి ప్రమాదమని అధికారులు హెచ్చరించారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

ప్రజా ప్రయోజనాలు తాకట్టు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రిత్వ శాఖతో పాటు సెకీ కూడా వాటికి గణనీయంగా సబ్సిడీలు అందజేస్తోందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో వినియోగదారులకు నేరుగా ప్రయోజనం కలిగిస్తున్న వికేంద్రీకృత సౌర విద్యుత్ ప్లాంట్లు దెబ్బతింటున్నాయని వారు తెలిపారు.

వికేంద్రీకృత వ్యవస్థలే మేలు

వికేంద్రీకృత వ్యవస్థలు ఇంధన ఉత్పత్తిపై వినియోగదారులకు అధికారాన్ని కల్పిస్తాయి. బడా కార్పొరేట్ సంస్థల ఆధిపత్యానికి గండి కొడతాయి. వినియోగదారులు మిగులు విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, దానిని తిరిగి గ్రిడ్‌కు విక్రయించవచ్చు. సొంత విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా వినియోగదారులు గ్రిడ్‌పై ఆధారపడడం తగ్గుతుంది. వారి ఇంధన బిల్లులు కూడా తగ్గుతాయి. కేంద్రీకృత సౌర విద్యుత్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించడాన్ని జాతీయ ప్రణాళికా సంఘం మాజీ ప్రధాన సలహాదారు (ఎనర్జీ) ఈఏఎస్ శర్మ తప్పుపట్టారు. ఈ వైఖరి వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తుందని, చివరికి వారికి హానికరంగా మారుతుందని ఆయన చెప్పారు.

వినియోగదారులపైనే భారం

'కేంద్రీకృత ప్రాజెక్టుల్లో అనేక అసమర్థతలు కన్పిస్తాయి. అవి తక్కువ సామర్థ్యం కలిగిన నిర్వహణ రేట్లతో నడుస్తాయి. సరఫరాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పనలో భారీ పెట్టుబడులు కోరతాయి. సరఫరా సమయంలో ఎంతో విద్యుత్‌ను కోల్పోతాయి' అని శర్మ వివరించారు. ఈ కారణాలతో అవి వినియోగదారులపై మరింత ఆర్థిక భారం మోపుతాయని చెప్పారు. అంతిమంగా ఈ అసమర్థతల కారణంగా ఆర్థిక భారం భరించేది వినియోగదారులేనని ఆయన తెలిపారు.

కార్పొరేట్ సంస్థలకు సబ్సిడీల పంట

కేంద్రీకృత సౌర విద్యుత్ ప్లాంట్లను లాభాల బాట పట్టించేందుకు ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు గణనీయంగా సబ్సిడీలు అందిస్తోంది. నూతన-పునరుద్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, సెకీ సంయుక్తంగా సబ్సిడీల అందజేతకు శ్రీకారం చుట్టాయని, అది పన్ను చెల్లింపుదారుల నుండి సమకూరిన సొమ్మేనని శర్మ గుర్తు చేశారు. అంటే పౌరులు తమ డబ్బుతో కార్పొరేట్ సంస్థలు నిర్వహించే ప్రాజెక్టులకు లాభాలు సంపాదించి పెడుతున్నారని అన్నారు. ఉదాహరణకు ఉత్పత్తితో ముడిపెట్టిన ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకం కింద అదానీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అజూర్ పవర్ ఇండియా సంస్థలు వరుసగా రూ. 663 కోట్లు, రూ.186.4 కోట్ల మేర సబ్సిడీలు పొందాయి. ఆ తర్వాత అజూర్ పవర్ ఇండియాతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసి, దానిని అదానీ రెన్యువబుల్ ఎనర్జీ హోల్డింగ్ ఫోర్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు.

రంగంలోకి సెకీ, ఇంధన శాఖ

పన్ను చెల్లింపుదారులు సమకూరుస్తున్న నిధుల మద్దతు లేకుంటే ఈ ప్రాజెక్టులు మనుగడ సాగించడం అసంభవమని శర్మ తేల్చి చెప్పారు. పౌరుల సంక్షేమం కంటే కార్పొరేట్ ప్రయోజనాలకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనడానికి ఇది స్పష్టమైన ఉదాహరణ అని తెలిపారు. అయితే ప్రభుత్వం, సెకీ మద్దతు లభిస్తున్నప్పటికీ ఈ ప్రాజెక్టులు మనుగడ సాగించలేకపోతున్నాయి. యూనిట్ ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలంటే చాలా ఖర్చు అవుతోంది. దీంతో అమ్మకపు ధర కూడా అధికంగానే ఉంటోంది. ఫలితంగా మార్కెట్‌లో డిమాండ్ ఉండడం లేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సెకీ ప్రయత్నించింది. కొనుగోలుదారులు లేని పక్షంలో కంపెనీలు స్వచ్ఛందంగా ధరలను తగ్గించేందుకు అది అనుమతించింది. రాష్ట్ర విద్యుత్ పంపిణీ కంపెనీలు (డిస్కమ్‌లు) విద్యుత్‌ను కొనుగోలు చేస్తాయని ఆశించింది. కానీ గత రెండు సంవత్సరాల కాలంలో 9,046 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 19 లేదా 20 ప్రాజెక్టులు వినియోగదారులను ఆకర్షించడంలో విఫలమయ్యాయి. ఈ పరిస్థితుల్లో విద్యుత్ మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. కార్పొరేట్ సంస్థలకు అనువైన వాతావరణాన్ని కల్పించింది.

కృత్రిమ బొగ్గు కొరత

'సౌర విద్యుత్ రంగంలో అవినీతి చోటుచేసుకోవడానికి మంత్రిత్వ శాఖ నేరుగా ఆస్కారం కల్పించింది. రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ అవసరాల్లో కనీసం 10 శాతం మేర కేంద్రీకృత సౌర విద్యుత్ ప్లాంట్ల నుండి పొందాలని ఆదేశాలు జారీ చేసింది. అదానీ గ్రూప్ వంటి కార్పొరేట్ సంస్థలు, విదేశాలకు చెందిన అజూర్ కంపెనీ ఈ ప్లాంట్లను నెలకొల్పాయి. ధర ఎంతైనా సరే రాష్ట్ర విద్యుత్ సంస్థలు వీటి నుండే కొంతమేర కొనుగోళ్లు జరపాలని కేంద్రం హుకుం జారీ చేసింది' అని శర్మ వివరించారు. విదేశాల్లో బొగ్గు గనులను కలిగి ఉన్న కార్పొరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చడానికి ఇంధన మంత్రిత్వ శాఖ బొగ్గు, రైల్వే శాఖలతో కలిసి కృత్రిమంగా బొగ్గు కొరతను సృష్టించిందని కూడా ఆయన ఆరోపించారు. బొగ్గు మార్కెట్‌లో చోటుచేసుకున్న ఈ పరిణామాల కారణంగా వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం అధికమైంది. అదే సమయంలో కార్పొరేట్ సంస్థల లాభాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి.

ధర తగ్గినా ప్రయోజనం లేదు

అదానీ వంటి బడా కార్పొరేట్ సంస్థలకు, రాష్ట్ర డిస్కమ్‌లకు మధ్య ప్రభుత్వ రంగ సంస్థ అయిన సెకీ బ్రోకర్ పాత్ర పోషించిందని శర్మ తెలిపారు. ఈ మధ్యవర్తిత్వం ఖరీదైన సౌర విద్యుత్‌ను విక్రయించేందుకు, వినియోగదారుల ప్రతిఘటన నుండి కంపెనీలను కాపాడేందుకు దోహదపడింది. ప్రభుత్వ ఒత్తిడికి తలవంచిన సెకీ పాతిక సంవత్సరాల విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకునేలా రాష్ట్రాలను బలవంతపెట్టిందని శర్మ అన్నారు. దీర్ఘకాలిక కాంట్రాక్టుల కారణంగా రాష్ట్రాలు, వినియోగదారులు నిర్ధారిత ధరకు సౌర విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్తులో సౌర విద్యుత్ ధరలు తగ్గినప్పటికీ రాష్ట్రాలు చేయగలిగింది ఏమీ ఉండదు.

ఆ చర్యలు లేవేం?

అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు ఛార్జిషీటు దాఖలు చేసినప్పటికీ సెకీ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. గతంలో ఇదే తరహా ఉల్లంఘనలకు పాల్పడిన ఇతర కంపెనీలపై సెకీ చర్యలు తీసుకుంది. ఉదాహరణకు నకిలీ బ్యాంక్ గ్యారంటీలు ఇచ్చిన ఆర్‌పవర్ అనే కంపెనీపై రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఎలాంటి ప్రాజెక్టులకు బిడ్డింగ్ దాఖలు చేయకుండా సెకీ ఆంక్షలు విధించింది. అయితే దీనిపై హైకోర్ట్ స్టే విధించడం వేరే విషయం. విదేశీ సంస్థల ఆరోపణలకు గురైన కంపెనీలపై భారత అధికారులు చర్యలు తీసుకున్న ఉదంతాలు కూడా గతంలో జరిగాయి. కానీ అదానీ విషయంలో మాత్రం అటు ప్రభుత్వం, ఇటు సెకీ ద్వంద్వ ప్రమాణాలు పాటించడం విమర్శలకు దారితీస్తోంది.

బీఆర్‌ఎస్ కంటే కాంగ్రెస్ పాలన మెరుగు

- 60 మార్కులతో పాస్
- ప్రజలతో మంత్రులు మమేకం కావాలి
- మావోయిస్టుల ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్‌ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 90 శాతం మెరుగ్గా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తొలి ఏడాదిలో 60 శాతం మార్కులతో కాంగ్రెస్ పాసైందనీ, ప్రజాభిమానంతో డిస్టింక్షన్ సాధించాలని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో కొన్నింటిని అమలు చేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా, కళ్యాణలక్ష్మి, తులం బంగారం, మహిళా జ్యోతి, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల పెంపు వంటి పథకాలను అమలు చేయాలని కోరారు. ఫిర్యాదులను స్వీకరించే ప్రజాపాలన కార్యక్రమం విఫలమైందని అన్నారు. సమస్యలను తెలుసుకునేందుకు మంత్రులు, అధికారులు ప్రజలతో మమేకం కావాలని సూచించారు. మాజీ సీఎం వైఎస్ మాదిరిగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు గంటపాటు ప్రజలను కలవాలని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనను విమర్శిస్తున్న బీజేపీ పదేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులను అమ్ముకోవడం తప్ప, ప్రజలకు చేసిందేమీలేదని విమర్శించారు. రాష్ట్రానికి జీఎస్టీ నిధులు ఇవ్వకుండా, రైతులు, అసంఘటితరంగ కార్మికులను పట్టించుకోకుండా, లేబర్ కోడ్‌లను తెచ్చిన బీజేపీకి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. రాజ్యాంగ సూత్రాలకు ఆ పార్టీ తిలోదకాలిస్తున్నదని విమర్శించారు. బీజేపీ అసలు ఎజెండా అభివద్ధా?, మతమా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు, చెప్పిన అబద్దాలు ఎవ్వరూ చెప్పలేదన్నారు. దళిత బంధు, రుణమాఫీ, ఉద్యోగాల భర్తీలో విఫలమైందని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పూర్తిగా చేయలేదంటూ విమర్శించే హక్కు బీఆర్‌ఎస్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పదేండ్ల కాలంలో చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చిందా? అని అడిగారు. దేశమంతా అల్లకల్లోల భారత్‌గా తయారైందని అన్నారు. దేశంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల పేరుతో జరుగుతున్నవన్నీ ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు. దేశంలో మానవ హక్కుల పరిరక్షణలో అత్యున్నత న్యాయవ్యవస్థ భాగస్వామ్యం కావాలని కోరారు. పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగిన సంఘటనలను న్యాయవ్యవస్థ సుమోటోగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. న్యాయవ్యవస్థ పట్టించుకోనట్లయితే దేశంలో మానవ హక్కులకు స్థానం లేకుండా పోతుందన్నారు. 2026 నాటికి మావోయిస్టులను తుడిచిపెడతామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించడంలో అర్థమేంటని అడిగారు. ప్రశ్నించే వారికి స్వేచ్ఛ లేదా?, వారిని బతకనివ్వరా? అన్నారు. మావోయిస్టులతోపాటు కమ్యూనిస్టులందరి భావజాలం ప్రశ్నించడమేనని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ పదేండ్లలో దాదాపు 10 వేల మంది మావోయిస్టులను మట్టుబెట్టిందనీ, ప్రశ్నిస్తున్న ప్రజాస్వామ్యవాదులు, మేధావులను అర్బన్ నక్సలైట్ల పేరుతో జైళ్లలో సంకెళ్లు వేసి చంపేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్‌కౌంటర్లు ప్రభుత్వానికి తెలిసే జరుగుతున్నాయా? లేక అమిత్‌షా చెప్పినట్టు చేస్తున్నారా?అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై సమీక్షించాలని సూచించారు. సీపీఐకి కార్పొరేషన్ చైర్మెన్ పదవులు, ఎమ్మెల్సీ ఇవ్వాలనీ, మిత్రధర్మం పాటించాలని సూచించారు. రైతుభరోసాపై రైతు సంఘాలతో అఖిలపక్షం నిర్వహించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వికలాంగుల పింఛన్ గణనీయంగా పెంచారు

వికలాంగుల కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నాటి కేసీఆర్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందని వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వాసుదేవరెడ్డి తెలిపారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ భవన్‌లో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ వికలాంగులకు డబల్ బెడ్ రూమ్‌లలో ఐదు శాతం రిజర్వేషన్లను కల్పించారని తెలిపారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన పలు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రభుత్వం మోసం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేత దేవి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

తొలి ఏడాదిలోనే 54,520 కొలువులు భర్తీ

- నిరుద్యోగులకు బాసటగా ప్రజా ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నది. తొలిఏడాదిలోనే 54,520 ఉద్యోగాలను భర్తీ చేసింది. 54,520 మంది నిరుద్యోగ యువకుల కుటుంబాల్లో వెలుగులు నింపింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా 12,324 ఉద్యోగాలు, మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్‌బీ) ద్వారా 7,378 ఉద్యోగాలు, తెలంగాణ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీపీఆర్బీ) ద్వారా 16,067 ఉద్యోగాలు, తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఆర్ఈఐ ఆర్‌బీ) ద్వారా 8,304 ఉద్యోగాలు, జిల్లా నియామక సంస్థ (డీఎస్సీ) ద్వారా పాఠశాల విద్యాశాఖలో 10,006 ఉపాధ్యాయ పోస్టులతోపాటు ఇతర సంస్థల్లో 441 పోస్టులు కలిపి మొత్తం 54,520 ఉద్యోగాలను భర్తీ చేసింది. బుధవారం పెద్దపల్లిలో యువ వికాసం సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా గ్రూప్-4 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు నియామకపత్రాలను అందుకుంటారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని నడపాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించింది.

తొలిఏడాదిలో భర్తీ చేసిన ఉద్యోగాలు

ఉద్యోగాలు భర్తీ చేసిన సంస్థ	కొలువులు
టీజీపీఎస్సీ	12,324
మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు	7,378
పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు	16,067
గురుకులాల బోర్డు	8,304
డీఎస్సీ	10,006
ఇతర సంస్థలు	441
మొత్తం	54,520

5 నుంచి డీసెట్ రెండోవిడత కౌన్సెలింగ్

- 13న సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ), డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సుల్లో 2024-26 బ్యాచ్ ప్రవేశాల కోసం డీసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు ఈనెల ఐదు నుంచి రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు డీసెట్ కన్వీనర్, మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. ఈనెల 13న సీట్లు కేటాయిస్తామని వివరించారు. ఈనెల 13 నుంచి 17 వరకు కేటాయించిన కాలేజీల్లో ఫీజు చెల్లించి అడ్మిషన్ లెటర్‌ను పొందాలని సూచించారు. ఈనెల 13న సీట్లు కేటాయించిన అభ్యర్థులకు స్లైడింగ్‌కు అవకాశముందని పేర్కొన్నారు. ఈనెల 18న వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. సీట్లు కేటాయించిన అభ్యర్థులు ఈనెల 18 నుంచి 21 వరకు కేటాయించిన కాలేజీల్లో ఫీజు చెల్లించి చేరాలని సూచించారు. ఇతర వివరాలకు https://deecet.cdse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

బంధువులకు మావోయిస్టు మృతదేహాలు అప్పగింత

- మల్లయ్య మృతదేహాన్ని ఆపిన పోలీస్‌శాఖ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాకలో ఆదివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలను మంగళవారం సాయంత్రం వారి బంధువులకు అప్పగించారు. సోమవారం ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రిలో కాకతీయ మెడికల్ కళాశాల ఫోరెన్సిక్ నిపుణులు ఏడు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. వారిలో ఏసుగోలు మల్లయ్య మృతదేహాన్ని బంధువులకు ఇవ్వకుండా నిలిపివేశారు. అతని మృతిపై అనుమానం ఉందని మల్లయ్య భార్య మీనా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే మల్లయ్య మృతదేహాన్ని గురువారం వరకు ఆస్పత్రిలోనే భద్రపర్చాలని కోర్టు ఆదేశాలు జారీచేసింది. మిగిలిన ఆరు మావోయిస్టుల మృతదేహాలు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవి కావడంతో వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. సోమవారం రాత్రి వరకు ఆస్పత్రికి వద్ద వేచి ఉన్నా కోర్టులో పిటిషన్ ఉండటంతో మంగళవారం వరకు మావోయిస్టు కుటుంబ సభ్యులు వేచిఉండకతప్పలేదు. ఎలాంటి అభ్యంతరాలు లేకుంటే మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని మంగళవారం కోర్టు ఆదేశాలు జారీ చేయగా భారీ బందోబస్తు మధ్య అప్పగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ములుగు డీఎస్పీ రవీందర్, ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, స్పెషల్ పార్టీ బందోబస్తు చేపట్టారు. మల్లయ్య అలియాస్ మధు మృతిపై అనుమానాలుండటంతో పిటిషన్ వేశామని, హైకోర్టు గురువారం వరకు ఇక్కడే భద్రత పర్చాలని ఆదేశాలు ఇచ్చినట్టు మధు భార్య మీనా తెలిపారు. గాంధీ ఆస్పత్రి ఫోరెన్సిక్ నిపుణులతో పోస్టుమార్టం చేయించాలని కోరామన్నారు. నిపుణులు అందుబాటులో లేకపోవడం, ఇతర కారణాల దృష్ట్యా గురువారం వరకు మృతదేహాన్ని తీసుకెళ్లడం లేదని తెలిపారు.

ప్రధాని జవాబుదారీగా ఉండాలి



(మొదటిపేజీ తరువాయి)

సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, డీఎంకే ఎంపీ టిఆర్ బాలు, జేఎంఎం ఎంపీ మహువా మాంఝీ, శివసేన (యూబీటీ) అరవింద్ సావంత్‌తో సహా ప్రతిపక్ష పార్టీల ఎంపీలు పాల్గొన్నారు.

పార్లమెంట్ వ్యూహంపై ఇండియా బ్లాక్ పార్టీల భేటీ

పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఇండియా బ్లాక్ పార్టీలు భేటీ అయ్యాయి. మంగళవారం రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. రాహుల్ గాంధీతో సహా ఇండియా బ్లాక్ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అదానీ అంశంతో పాటు ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నిధుల కోత, మణిపూర్ సంక్షోభం లాంటి అంశాలపై కూడా చర్చ జరగాలని ఇండియా బ్లాక్ పార్టీలు డిమాండ్ చేశాయి.

లోక్‌సభలో ప్రతిపక్షాల వాకౌట్

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మంగళవారం కూడా విపక్షాలు ఆందోళనకు దిగాయి. గౌతమ్ అదానీ వ్యవహారంపై చర్చకు ఇండియా ఫోరం ఎంపీలు లోక్‌సభలో ఆందోళన చేపట్టారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రతిపక్షాలు అదానీ అంశాన్ని లేవనెత్తాయి. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలతో హోరెత్తించిన ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.


రాజ్యసభలో 42 వాయిదా తీర్మానాల నోటీసులు తిరస్కరణ

రాజ్యసభలో 42 వాయిదా తీర్మానాలను చైర్మెన్ జగదీప్ ధన్కర్ తిరస్కరించారు. రాజ్యాంగం ఆమోదించిన తర్వాత అత్యధికంగా రూల్ 267 కింద 42 నోటీసులు వచ్చాయని తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రంలోకి "చొరబాటుదారులను", "రోహింగ్యాల"ను స్వాగతించిందని పశ్చిమ బెంగాల్ బీజేపీ ఎంపీ సమిక్ భట్టాచార్య చేసిన వ్యాఖ్యలపై సభలో కొద్దిసేపు గందరగోళానికి దారితీశాయి. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అయితే ఆ వ్యాఖ్యలపై ప్రతిపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

రెండు బిల్లులు ఆమోదం

పార్లమెంట్ ఉభయ సభల్లో రెండు బిల్లులు ఆమోదం పొందాయి. రాజ్యసభలో చమురు క్షేత్రాల (నియంత్రణ, అభివృద్ధి) సవరణ బిల్లు, లోక్‌సభలో బ్యాంకింగ్ లా (సవరణ) బిల్లును ఆమోదించారు. రాజ్యసభలో చమురు క్షేత్రాల (నియంత్రణ, అభివృద్ధి) సవరణ బిల్లును కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదించారు. అంతకు ముందు సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, ఎ రహీం బిల్లుపై సరవణలు ప్రవేశపెట్టారు. అలాగే రాజ్యసభలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు భారతీయ వాయుయన్ విధేయక బిల్లును ప్రవేశపెట్టారు. మరోవైపు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ లా (సవరణ) బిల్లుపై చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదించారు.

పక్కా ప్లాన్ ప్రకారమే సంభాల్ హింస



- బీజేపీకి రాజ్యాంగంపై నమ్మకం లేదు
- మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం
- దేశంలో నిప్పంటించే కుట్ర జరుగుతోంది
- దేశంలో అశాంతిని సృష్టించేందుకు ప్రణాళిక : పార్లమెంట్‌లో అఖిలేశ్ యాదవ్, రాంగోపాల్ యాదవ్

పక్కా ప్లాన్ ప్రకారం సంభాల్‌లో హింసకు పాల్పడినట్టు సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మతసామరస్యాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో జీరో అవర్‌లో సంభాల్‌లో జరిగిన హింసపై ఆయన మాట్లాడారు. మసీదు సర్వే ద్వారా.. గంగా-జమునా తెహజీబ్‌ను దెబ్బతీస్తున్నట్టు ఆయన ఆరోపించారు. ఎక్కడపడితే అక్కడ తవ్వాలనుకునేవాళ్లు.. ఒక రోజు ఈ దేశ సోదరభావాన్ని కోల్పోతారని అఖిలేశ్ హెచ్చరించారు. యూపీ, కేంద్రంలోని బీజేపీ సర్కార్లను ఉద్దేశిస్తూ ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేశారు. సంభాల్ హింసలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్టు అఖిలేశ్ ఆరోపణ చేయడంతో సభలో రగడ మొదలైంది. అఖిలేశ్‌కు అండగా పలు ప్రతిపక్ష ఎంపీలు నిలిచారు. అయితే మళ్లీ సభ ఆర్డర్‌లోకి వచ్చిన తరువాత అఖిలేశ్ యాదవ్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విశ్వసించదని, రాజ్యాంగంపై నమ్మకం లేదని విమర్శిం చారు. యూపీలో నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికలను వాయిదా వేశారని ఆరోపించారు. నవంబర్ 19న మసీదులో సర్వే చేయించి, 20న ఎన్నికలు నిర్వహించినట్టు ఆయన చెప్పారు. నవంబర్ 24న మరోసారి సర్వే చేపట్టారని, ఆ ప్రదేశానికి చేరుకున్న ప్రజలపై సర్కిల్ ఆఫీసర్ లాఠిచార్జీ చేశాడని, ఆ తరువాత పోలీసులు ఫైరింగ్ జరిపినట్టు అఖిలేశ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో జనం గాయపడ్డారని, దాంట్లో ఐదుగురు మృతిచెందారని, పోలీసులపై మర్డర్ కేసు నమోదు చేయాలని అఖిలేశ్ డిమాండ్ చేశారు.

సంభాల్ అల్లర్లు ముందస్తు ప్రణాళికతో జరిగిన కుట్ర అని ఆయన అన్నారు. సంభాల్ జిల్లాలో బీజేపీ సామరస్యానికి విఘాతం కలిగిస్తోందని ఆరోపించారు. రాజ్యసభలో కూడా ఎస్పీ ఎంపీ రాం గోపాల్ యాదవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ ఘటనను లేవనెత్తారు. దేశంలో అశాంతిని సృష్టించడానికి ప్రణాళికాబద్ధమైన కుట్ర జరుగుతోందని ఆరోపించారు. "సంభాల్ సమస్య ప్రతిరోజూ లేవనెత్తబడుతోంది. ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. ఇది ముందస్తుగా ప్లాన్ చేసిన కుట్ర కాకపోతే, బుదౌన్, అజ్మీర్ షరీఫ్, జనుపూర్‌లలో అదే జరిగింది. దేశం మొత్తం నిప్పంటించే కుట్ర జరుగుతోంది" అని ఆయన అన్నారు. 500 ఏండ్ల నాటి సంభాల్ మసీదు వద్ద సర్వే చేశారని అన్నారు.



ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ చెక్కులను బాధితులకు మంగళవారం అందజేశారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం అని ఎమ్మెల్యే అన్నారు.

నవతెలంగాణ-ఎల్బీనగర్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బడంగ్ పేట్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పల్లెపల్లెనా ప్రజలకు వివరించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జల్‌పల్లికి చెందిన కళ్యాణ్‌రావుకు రూ.2.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డ్, ఇందు అరణ్య అపార్ట్మెంట్‌లో ఉద్రిక్తత



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ బండ్లగూడ శివారులో హౌసింగ్ బోర్డ్ మరియు ఇందు ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన ఇందు అరణ్య అపార్ట్మెంట్ నివాస సముదాయంలో గృహ నిర్మాణ సంస్థ అధికారులకు, ఇందు అరణ్య సముదాయంలోని నివాసుల మధ్య మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మంగళవారం రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ అధికారులు ఇందు అరణ్య నివాస సముదాయంలో మిగిలిన ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకొని గోడ నిర్మించేందుకు పోలీస్ ప్రొటెక్షన్‌తో వచ్చారు. దీంతో గృహ నిర్మాణ సంస్థ అధికారులను అపార్ట్మెంట్ నివాసితులు అడ్డుకున్నారు. ముందస్తుగా నోటీసులు, సంబంధిత పత్రాలను చూపించాలని అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఈఈ రాధ కృష్ణ మాట్లాడుతూ.. ఇందు సంస్థకు కేటాయించిన స్థలంలో ప్రాజెక్టును నిబంధనల ప్రకారం నిర్మించకపోగా, కార్పొరేషన్‌కు బకాయి పడిందన్నారు. సంస్థ ఎండీ ఆదేశాల మేరకు మిగిలిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి వచ్చినట్లు తెలిపారు. అపార్ట్‌మెంట్ వాసులు మాట్లాడుతూ... ఇది ముమ్మాటికీ హౌజింగ్ బోర్డు నిర్లక్ష్యం వల్లే మాకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. 15 ఎకరాల్లో మొత్తం 22 బ్లాక్‌లకు గాను 17 బ్లాక్ లు మాత్రమే నిర్మించారని అన్నారు. మిగిలిన 5 బ్లాకులను ఈ ఖాళీ స్థలంలోనే నిర్మించాల్సి ఉందన్నారు. అది కాకుండా ఇప్పుడు ఆ ఖాళీ స్థలానికి అపార్ట్మెంట్‌కు మధ్యలో గోడ నిర్మించి స్థలాన్ని ఆక్రమించుకుంటాననడం విడ్డూరంగా ఉందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2008లో హౌజింగ్ బోర్డు మరియు ఇందు అరణ్య ఈస్టన్ ప్రైవేట్ లిమిటెడ్ బిల్డర్ వారు సంయుక్తంగా 680 ఫ్లాట్స్ నిర్మించారని తెలిపారు. 680 ఫ్లాట్స్‌లలో కేవలం 220 ఫ్లాట్లకే రిజిస్ట్రేషన్ ఉందని, మిగిలిన 460 ఫ్లాట్లకు రిజిస్ట్రేషన్ లేదని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న 460 ఫ్లాట్ల యాజమానులు హౌజింగ్ బోర్డు అధికారులను, కోర్టులను ఆశ్రయించిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2013లోనే బిల్డర్ అగ్రిమెంట్ పూర్తి అయ్యిందని హౌజింగ్ బోర్డు అధికారులు తప్పించారని ఆరోపించారు. ఇప్పుడు(2024)లో హౌజింగ్ బోర్డు అధికారులు వచ్చి డెవలప్మెంట్ చేయాల్సిన స్థలంలో లే అవుట్ విరుద్ధంగా గోడ పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. అపార్ట్మెంట్ వాసుల మిగిలిన రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి లే అవుట్ ప్రకారం హౌసింగ్ బోర్డు అధికారులు స్థలాన్ని ఆధీనంలోకి తీసుకుంటే తమకు అభ్యంత్రం లేదని అలా కాని యెడల వారి చర్యలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

అరవింద్ శర్మ



నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ డిమాండ్ చేశారు. అలకాపురి ప్రభుత్వ పాఠశాలను పార్టీ నేతలతో కలిసి మంగళవారం సందర్శించారు. తర్వాత పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు మౌలిక సదుపాయాల గురించి ప్రిన్సిపాల్ అనితను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలుగజేస్తున్నాయని వాపోయారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది అన్నారు. ప్రభుత్వ హాస్టల్స్, పాఠశాలల్లోని విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతే కాకుండా కాంగ్రెస్ పాలనలో కలుషిత ఆహారం తిని ఇప్పటికే 50 మంది విద్యార్థులు చనిపోయారని మండిపడ్డారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, ఆహారం కలుషితమై పలువురి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ హాస్టల్స్, పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు తాగునీటిని సరఫరా చేయాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, రెండు రకాల కూరలు, పెరుగు పెట్టాలని మెనూ ఉందని గుర్తుచేశారు. కానీ నాణ్యం లేని భోజనం, ఒక కూరతోనే భోజనం పెడుతున్నారని ఆరోపించారు. ఆయన వెంట డివిజన్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, పార్టీ సీనియర్ నేతలు న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రమేష్ కుర్మా, జగన్, శ్రీరాములు, శ్రీకాంత్ గౌడ్, నవీన్ గౌడ్, కుమార్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఐ స్టాల్‌ను ప్రారంభించిన అసిత్ సహా



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఉన్న జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శిక్షణ సంస్థ కార్యాలయంలో మంగళవారం హైదరాబాద్ హైటెక్స్‌లో జియో స్మార్ట్ ఇండియా-2024 ఎక్స్పోలో భాగంగా జీఎస్ఐ స్టాల్‌ను మంగళవారం జీఎస్ఐ డైరెక్టర్ జనరల్ అసిత్ సహా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాల్‌లో ఏర్పాటు చేసిన విభిన్న భూవిజ్ఞాన మరియు భౌగోళిక అద్భుతమైన ప్రదర్శన వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. తర్వాత అధికారుల బృందాన్ని అభినందించారు. జీఎస్ఐ శిక్షణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెచ్ఓడీ మాట్లాడుతూ జీఎస్ఐ శిక్షణా సంస్థ స్టాల్‌లోని పోస్టర్లు మన దేశపు స్థిరమైన అభివృద్ధి మరియు ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్ఐ యొక్క సహకారాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఐ శిక్షణా సంస్థతో పాటు డీడీజీలు, డైరెక్టర్లు, సీనియర్ జియాలజిస్టులు, అధికారులు, జీఎస్ఐ ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ మల్లేష్ గంజి, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు అంగవైకల్యం అడ్డుకాదు



కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్

నవతెలంగాణ -నాగోల్

జీవితంలో అంగవైకల్యం అడ్డుకాదని, మానసిక ధైర్యంతో ముందుకెళ్లాలని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ నాథ్ యాదవ్ సూచించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం వికలాంగులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మనిషిలోని అవిటితనాన్ని కాదు చూసేది.. మనిషిని చూడాలని అన్నారు. అంతేకాదు వారిలో ఉన్న ప్రతిభకు, కళకు అంగవైకల్యం అడ్డు కాదని అన్నారు. ఆత్మస్థైర్యామే అన్నింటికీ మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ బలరాం, యూసీడీ సెక్షన్ మమత, ఆర్కేపురం కార్పొరేటర్ రాధ దీరాజ్ రెడ్డి, చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహా గుప్త, గడ్డిఅన్నారం కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, నాయకులు సిద్ధల ఐలయ్య, రావుల శ్రీనివాస్ గౌడ్ అరుణాచారి తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు ఆత్మహత్య

నవతెలంగాణ-హయత్‌నగర్

ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్‌లోని వినాయక నగర్ కాలనీలో మామిడి నరేష్(24)...తన భార్య శ్రీవాణితో కలిసి నివాసం ఉంటున్నాడు. వీరి స్వస్థలం వెలిమి నేడు, చిట్యాల మండలం, నల్గొండ జిల్లా. గత 6 సంవత్సరాలుగా కలిసి ఉంటున్నారు. నరేష్ ఫోన్‌లో ఒక అమ్మాయి ఫోటోలు రావడంతో ఎవరు ఆ అమ్మాయి అని భార్య అడిగింది. దీంతో భార్యభర్తల మధ్య ఈ నెల 1న గొడవ జరిగింది. ఆవేశంతో నరేష్ తలుపులు వేసుకుని ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో..

ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్‌నగర్ బి.డి.ఎల్ కాలనీ భాగ్యలతకు చెందిన కొల్లా అనిల్ కుమార్(33). హెూటల్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 2న తన ఫ్రెండ్ అనిల్ బర్త్ డే ఉన్నదని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. అనిల్ భార్య ప్రవళిక అతనికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. తిరిగి సుమారు 5 గంటలకు ఫోన్ నెంబర్ కు ప్రవళిక మళ్ళీ ఫోన్ చేయగా.. ఆ ఫోన్‌ను వాళ్ల బంధువు హరి కృష్ణ అనే వ్యక్తి ఎత్తాడు. అనిల్ కుమార్ శ్రీ చైత్ర యోయో లాడ్జి, భాగ్యలత నందు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకు న్నాడని హరికృష్ణ చెప్పాడు. వెంటనే ప్రవళిక ఘటనాస్థలానికి వెళ్లి చూడగా.. తన భర్త అనిల్ కుమార్ చనిపోయి వేలాడుతూ ఉన్నాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేస్ నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేయాలి'



నవతెలంగాణ-మీర్‌పేట్

కార్పొరేషన్ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీయూఎఫ్ఐడీసీ) చైర్మెన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనా విజయోత్సవల సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్య కార్మికులు, మహిళా సంఘాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినేటికీ సంవత్సరం పూర్తవుతుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఒక సంవత్సర కాలంలోనే చేపట్టామని పేర్కొన్నారు. మరింత అభివృద్ధికి కోసం రాజకీయ పార్టీలు రాజకీయాలకతీతంగా కార్పొరేషన్ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. అనంతరం పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యులకు రూ 3కోట్ల పావలా వడ్డీ రుణాల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, కమిషనర్ జ్ఞానేశ్వర్, మేనేజర్ చంద్రప్రకాష్ రెడ్డి, ఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, డీఈ వెంకన్న, కృష్ణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా పెద్ద అంబర్‌పేట పురపాలక సంఘంలో చైర్ పర్సన్ పండుగల జయశ్రీరాజు ఆధ్వర్యంలో అర్బన్ డే ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా 5వ వార్డు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో ప్రజా ప్రతినిధులతో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం చైర్‌పర్సన్ జయశ్రీ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా మూడోరోజు పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలో అర్బన్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్స్, ప్రశంసా పత్రాలను అందజేసినట్టు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. వారి సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అలాగే పది మహిళా గ్రూపు స్వయం సహాయక సంఘం గ్రూపులకు కోటి రూపాయల విలువైన లోన్ మంజూరు చేస్తూ చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్స్ పాశం అర్చన, వడ్డేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి, పసుల రాజేందర్, సిద్ధంకి కృష్ణ రెడ్డి, కందాడ అనుపమ సుప్రసేనా రెడ్డి, ఓరుగంటి సుజాత, కమిషనర్ రవీందర్ రెడ్డి, డీఈఈలు శివానందం, సుమంత్, మేనేజర్ కిరణ్, నాయకులు ఓరుగంటి కొండల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దశరథ, వార్డ్ ఆఫీసర్స్, స్వయం సహాయక సంఘాల ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బడంగ్‌పేట్



సీఎం రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని.. సిరిపురం యాదయ్య మున్సిపల్ గ్రౌండ్ నుండి కార్పొరేషన్ కార్యాలయం వరకు శానిటేషన్, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉత్తమ శానిటేషన్ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, ప్రభుత్వం విడుదల చేసిన రూ.3 కోట్ల రూపాయల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. తర్వాత స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఇంకా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డీఈఈ నర్సింహారాజు, ఏఈ వినీల్ గౌడ్, మేనేజర్ నాగేశ్వరరావు, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాద గిరి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, సుభాన్ యాదవ్, వెంకటేష్ గౌడ్, బంగారి అశోక్, దిండు శ్రీనివాస్ గౌడ్, అమృత నాయుడు, రమేష్ గౌడ్, గిరిముదిరాజ్, భాను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్

నీటి వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరీ బాధ్యత అని తుర్కయంజాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ అనూరాధ రాంరెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మూడోరోజు తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తా నుంచి మాసాబ్‌చెరువు వరకు ర్యాలీని నిర్వహించారు. కౌన్సిలర్లు, అధికారులు, పాఠశాల విద్యార్థులతో కలిసి మాసాబ్‌చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను కవర్లను తొలగించారు. అనంతరం తొర్రూరులోని ఫంక్షన్ హాల్లో పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్షణ పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య కౌన్సిలర్లు నక్కా శివలింగంగౌడ్, నారని కవితాశేఖర్‌గౌడ్, కాకుమాను సునీల్, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మధన్‌రాజ్, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



జూట్ బ్యాగ్ తయారీలో శిక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులందరూ స్వయం శక్తితో వ్యాపార, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు గాను స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో గల యూనియన్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో జూట్ బ్యాగ్ తయారీ ప్రొగ్రాంలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 6వ నుంచి 13 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుంది. ఈ శిక్షణకు వయో పరిమితి 19 నుంచి 45 ఏండ్లలో ఉండి ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్, రేషన్ కార్డుల ప్రతులతో పాటు 3 పోటోలను వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచిత భోజన వసతి ఉంటుంది. మరిన్ని వివరాలకు 9391487797, 9177141712, 9618534720, 6301890681, 9441728468 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

'అప్పు తీర్చమన్నందుకు హత్య'

నవతెలంగాణ-హయత్‌నగర్



అవసరాల కోసం డబ్బులను అప్పుగా తీసుకున్నాడు ఓ వ్యక్తి. తిరిగి అప్పు తీర్చాలని అడిగిన అతన్ని ఆ వ్యక్తి హత్య చేశాడు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని అరుణోదయ కాలనీ రోడ్ నెంబర్ 3, ప్లాట్ నెంబర్ 17లో ఎక్కలి కాశీ రావు(37) నివాసం ఉంటున్నాడు. ఇతని స్వస్థలం ప్రకాశం జిల్లా. ఇతను పాత కార్లు అమ్మడం, కొనడం లాంటి వ్యాపారం చేస్తుంటాడు. ప్రస్తుతం అతను నివాసం ఉండే మొదటి అంతస్తులో బ్యాచ్‌లర్స్ అయిన పెద్దగాని శేఖర్, సాయి, ఐతగాని రాజు, శంకర్‌లు అద్దెకు ఉంటున్నారు. హయత్‌నగర్‌లోని బొమ్మల గుడి వద్ద సాయి, శంకర్‌లు ఫాస్ట్ ఫుడ్ వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో శేఖర్.. 2023 జూన్‌లో రూ.1,50,000, మే నెలలో 3,60,000 రూపాయలను కాశీరావు నుండి అప్పుగా తీసుకున్నాడు. అంతేకాదు అతనితో కలిసి కార్ల వ్యాపారం చేసేవాడు. ఈ క్రమంలో తీసుకున్న అప్పు విషయంలో వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఆ డబ్బుకు కొంత వడ్డీ కూడా చెల్లించి మొత్తం ఇచ్చేందుకు గాను రెండు, మూడు సార్లు పెద్దల సమక్షంలో రాజీ చేసిన కాశీ రావు వినలేదు. మంగళవారం శేఖర్ గదిలో ఒక్కడే ఉన్న సమయంలో కాశీరావు ఉదయం 9గంటల ప్రాంతంలో వెళ్లాడు. ఇద్దరి మధ్య డబ్బుల విషయంలో గొడవ జరిగింది. దీంతో కోపంతో ఊగిపోయిన శేఖర్ అతని గదిలో ఉన్న సర్జికల్ బ్లేడ్‌తో కాశీరావును గొంతు కోసి చంపాడు. శేఖర్ వెంటనే కిందికి దిగుతూ నీ భర్తను చంపేశానని కాశీరావు భార్య సుమలతకు చెప్పి.. అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నందిహిల్స్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని నందిహిల్స్ కాలనీలో స్థానికుల ఆహ్వానం మేరకు జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి మంగళవారం కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియజకవర్గంలోని మన్సురాబాద్ డివిజన్‌లో ప్రతి ఇంటికి లక్షల రూపాయలు టాక్స్‌లు తీసుకుంటూ, కొత్తగా కట్టుకున్న ఇళ్లకు పర్మిషన్ల కోసం ప్రతి ఇంటికి లక్ష రూపాయలు పైన కడుతున్న వారికి కనీసం మౌలిక సదుపాయాలు లేవని ఆరోపించారు. శివారు ప్రాంతాలు కావడంతో చిన్న వర్షానికే రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. కాలనీలో 80% శాతంగా ఉన్న ఇళ్లకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నామని, ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మరో రెండు నెలల్లో సీసీ రోడ్డు పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

కాలనీలో ఏర్పాటు చేసుకున్న పార్క్ స్థలంలో కూడా అతి తొందర్లోనే కమిటీ హాల్ నిర్మిస్తానని, అదేవిధంగా పవర్ బోర్‌ను కూడా ఏర్పాటు చేయిస్తానని భరోసా ఇచ్చారు. కాలనీలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు రాజేశ్వరి, జంగయ్య, విజయ్ కుమార్, సురేందర్ రెడ్డి, కుమార్ యాదవ్, వై.జనార్ధన్ రెడ్డి ,బిక్షపతి గౌడ్, సువర్ణ, విష్ణు వర్ధన్, కృష్ణ రెడ్డి, రవి, లక్ష్మీ రెడ్డి, ఈశ్వరయ్య, బీజేపీ నాయకులు గంట్ల ఎల్లారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కడారి యాదగిరి యాదవ్, పాతూరి శ్రీధర్‌గౌడ్, పొట్లపల్లి సాయి రామ్ గౌడ్, జయతేజ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యం



నవతెలంగాణ-నాగోల్

ఆలయానికి వెళ్లి వస్తానని వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. సీఐ ఏ.సూర్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ రోడ్ నెంబర్ 7లో నివసిస్తున్న శంకరమంచి రామచంద్రయ్య(85) మంగళవారం మధ్యాహ్నం పక్క వీధిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరాడు. ఆ వృద్ధుడు తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలలో, బంధుమిత్రుల వద్ద ఆచూకీ కోసం విచారించిన ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్టు పోలీసులు తెలపారు.

షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో షాదీ ముబారక్ - 201, కల్యాణ లక్ష్మి - 30 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సయ్యద్ అబ్దుల్లా బిన్ సాధి, వైస్ చైర్మన్ యూసఫ్ పటేల్, బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరా దేవి, జల్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రం, కౌన్సిలర్లు పల్లపు శంకర్,షేక్ పమీద అఫ్జల్, కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనలో భాగంగా హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-కాప్రా

ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా కాప్రా సర్కిల్ శానిటేషన్ సిబ్బందికి సర్కిల్ ఆఫీస్‌లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో దాదాపు 300 మంది శానిటేషన్ సిబ్బంది హెల్త్ చెకప్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జగన్, హెల్త్ అండ్ శానిటేషన్ డి.ఈ ప్రశాంత్, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, డాక్టర్ విజయరాణి నీలి, డాక్టర్ కె. ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టే భూపతి సతీమణి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తల్లి గొట్టే శాంత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కరీంనగర్‌లో ఉన్న నివాసం వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేలు ఇవ్వాలి

- సర్వే బకాయిలు వెంటనే చెల్లించాలి
- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలివ్వాలనీ, సర్వే బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి డిమాండ్ చేశారు. మంగళవారం కుషాయిగూడ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రేవతి కల్యాణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని గతేడాది అక్టోబర్‌లో నిరసన తెలిపినప్పుడు హెల్త్ కమిషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఎన్నికల కాంగ్రెస్ ఆశా వర్కర్లకు న్యాయం చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికీ తమను పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రభుత్వమైనా ఇచ్చిన మాట నిలుపుకోవాలనీ, హామీలను అమలు చేయాలనీ, ఆశాలకు కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాడ్యూటీ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ అన్ని పీహెచ్‌సీల ఎదుట ధర్నాలు నిర్వహించినట్టు తెలిపారు. నేడు డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయాల ఎదుట చేపట్టనున్నట్టు తెలిపారు. ఆశాల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా ఇంకా నిర్లక్ష్యం వహిస్తే విధులు బంద్ చేసి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. నాలుగేండ్లుగా లెప్రసీ సర్వే బడ్జెట్‌ను ప్రభుత్వం రిలీజ్ చేయలేదనీ, ఈ ఏడాది ఎల్సీడీసీ సర్వే చేయమని తేల్చి చెప్పారు. మెటీరియల్ కూడా ఇవ్వకుండా సర్వే చేయమంటే ఎలా చేయాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ, విజయ, స్వర్ణలత, కవిత శ్వేత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

భారమైనా గ్యారంటీలు అమలు చేస్తాం

- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి
- మేడ్చల్, ఘట్‌కేసర్‌లలో అభివృద్ధి పనులకు శ్రీకారం



నవతెలంగాణ-ఘట్కేసర్

భారమైనా రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీలను అమలు చేస్తుందనీ, ఇప్పటికే ఉచిత బస్సు, వంట గ్యాస్, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ లాంటివి పూర్తయ్యాయని తెలిపారు. మేడ్చల్ మున్సిపాల్టీలో రూ.2 కోట్ల 43 లక్షల నిధులతో అభివద్ధి కార్యక్రమాలకు మహేందర్‌రెడ్డి శ్రీకారం చుట్టి మాట్లాడారు. రాష్ట్ర అభివద్ధి మరింత వేగవంతమయ్యేలా అన్ని ప్రాంతాల అభివద్ధికి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో సీఎం సహకారంతో అన్ని రంగాలను అభివద్ధి చేస్తామని హామీనిచ్చారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు భోజనాలు వడ్డించారు.

చెక్కులు, పీపీఈ కిట్లు పంపిణీ...

ఘట్కేసర్ మున్సిపాల్టీలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున 196 మంది మహిళలకు రూ.కోటీ 96 లక్షల మహిళా సంఘాల రుణాలను, ఉచిత వైద్య శిబిరంలో పీపీఈ కిట్లను మహేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ నరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకరవ్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడోవ మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న నిజాంపేట్ ప్రగతి నగర్‌లో నిర్వహించనున్న ప్రారంభ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చింతల యాదయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ సబిత పిలుపునిచ్చారు. మంగళవారం ఘట్కేసర్ పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈనెల 7,8 తేదీల్లో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో జరుగు ప్రతినిధుల సభలో గత మూడు ఏండ్లుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా వైద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య డీజీ నర్సింగరావు, పాలడుగు భాస్కర్ జిల్లా నాయకులు ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకురాలు బి.సునీత, చెరుకు శ్రీకాంత్ గౌడ్, బూడిద స్వామి, మధుగాని దశరథ, మంచాల మల్లేష్, చిక్కుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలు

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్, పీర్జాదిగూడ జంట మున్సిపల్ కార్పొరేషన్ల పరిదిలో ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలు మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ఏడాది అయిన సందర్భంగా మంగళవారం కార్పొరేషన్ల పరిదిలో భారీగా ర్యాలీలు నిర్వహించారు. అనంతరం మేయర్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రజల వద్దకే పాలన అనేవిదంగా ప్రజాపాలన చేపట్టి ప్రజల సమస్యలను తీరుస్తుందని ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనమని అన్నారు. గతంలో ఏదైన సమస్య ఉంటె ఎవరికి చెప్పాలో అర్థం అయ్యేది కాదని ప్రస్తుతం నేరుగా సంబంధిత అదికారులకు తమ గోడు వినిపించుకునే మేలు కుదిరిందని కొనియాడారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తేవడం జరిగిందని మరింత అభివృద్ధి పరిచి బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజల కష్టాలు తీర్చడానికి పాలక వర్గం అహర్నిశలు కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గా ప్రసాద్

నవతెలంగాణ-జవహర్ నగర్

వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ ఎన్టీఆర్ కాలనీలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుర్గా ప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి, ఘనంగా సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేస్తామని చెప్పి మాట మార్చారని తెలిపారు. వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థంగా అమలు చేయడంతో పాటు, మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వికలాంగుల సంక్షేమ శాఖను వేరు చేసి ప్రత్యేకంగా కొనసాగించాలని చెప్పినప్పటికీ ఇంతవరకు చేయడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీల్లో ఒకటి నెరవేర్చలేక పోవడం వికలాంగుల పట్ల వివక్ష చూపుతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెరిక సునీత, డప్పు శీను, ధనరాజ్, మహేష్, రమేష్, అంకిత, సిద్ధమ్మ, వెంకటేష్, జకరయ్య, సమ్మయ్య, వితంతు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతా చారి

- ఆయన త్యాగ ఫలమే నేడు ప్రత్యేక రాష్ట్రం
- విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ జిల్లా అధ్యక్షులు అన్నోజు కృష్ణచారి

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన దేహాన్ని అగ్నికి ఆహుతి చేసి రాష్ట్ర సాదనలో తొలి అమరుడుగా నిలిచిన మహానుభావుడు శ్రీకాంత చారి అని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అన్నోజు కృష్ణచారి అన్నారు. శ్రీకాంత చారి జయంతి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో మంగళవారం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణచారి మాట్లాడుతూ.. ఆంధ్రపాలకుల చేతులో తెలంగాణ ప్రజలకు విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రత్యేక రాష్ట్రం కోసం కొన్ని ఏండ్ల నుంచి ఉద్యమాలు చేస్తున్న ఎలాంటి చలనం లేకపోవడంతో, తన చావుతోనైన ప్రత్యేక తెలంగాణ సాదించ వచ్చని ఆత్మబలిదానం చేసుకున్న మహానుభావుడు శ్రీకాంత చారి అని కొనియాడారు. రాష్ట్రం కోసం బలిదానం చేసుకున్న తొలి అమరుడుగా నిలిచి నేడు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడన్నారు. ఇలాంటి విద్యార్థుల త్యాగ ఫలమే నేడు మనం ఆనందంగా జీవించగలుగుతున్నామని, ఆంధ్రపాలకుల పెత్తనం పోయి మనమే పాలకులుగా తయారయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద పార్టీల నాయకులు, శ్రీకాంత చారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



తూంకుంట మున్సిపల్‌లో ప్రజాపాలన

- కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మెన్, కమిషనర్

నవతెలంగాణ-శామిర్‌పేట

ఆదివారం తుంకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, కమిషనర్ వెంకట గోపాల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో



దేవరయాంజల్ వార్డు కార్యాలయంలో బిట్స్ ఫిలాని పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన నిర్మాన్ స్వచ్ఛంద సంస్థ అలాగే ఫాస్ట్ సోర్స్ స్వచ్ఛంద సంస్థ వారు సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ , కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు డిసెంబర్1 నుంచి 9వరకు 9 రోజుల పాటు ప్రజా పాలన-ప్రజా విజయోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా రోజు వారి కార్యాచరణ రూపొందించామని చెప్పారు. మొదటి రోజు ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. రైజింగ్ తెలంగాణ పేరుతో బ్యానర్లను మున్సిపల్ ఆఫీసుతోపాటు అన్ని వార్డు కార్యాలయాల్లో, ఔటర్ రింగ్ రోడ్డు ప్రధాన కూడళ్లలో బ్యానర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్, కౌన్సిలర్లు కోమటిపల్లి సురేష్, కోనేరు నర్సింగ్ రావు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక, నాయకులు కోడిమేల ఆంజనేయులు, మన్నె బిక్షపతి, గట్టు ప్రదీప్

నాగారంలో ఘనంగా అర్బన్ డే



నవతెలంగాణ-కీసర

ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా అర్బన్ డే ను నాగారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అర్బన్ డే కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అర్బన్ డే లో భాగంగా పారిశుధ్య కార్మికులకు భద్రతా పరికరాలు పీపీఈ కిట్ల పంపిణీ, పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. అనంతరం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. అదేవిధంగా నాగారం పురపాలక సంఘ పరిధిలో అర్బన్ డే లో భాగంగా ప్రజాప్రతినిధులతో, మహిళా సంఘాల సభ్యులు, ఉద్యోగులతో కలసి ప్రభుత్వ పాఠశాల నుంచి ఫంక్షన్ హాల్ వరకు అర్బన్ డే ర్యాలీ నిర్వహించారు. మహిళా సంఘ సభ్యులకు రూ, 2 కోట్ల 36 లక్షలు చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, కీసర సీఐ వెంకటయ్య కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ విగ్రహాన్ని అందించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయానికి డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ఎల్లమ్మ విగ్రహాన్ని ఇచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయానికి విగ్రహాన్ని ఇవ్వడం అందరికీ దొరికే మహాభాగ్యం కాదని ఈ అవకాశాన్ని ఆ అమ్మవారు నాకు కల్పించినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆలయ నిర్మాణంలో భాగంగా ఎటువంటి సాయ సహకారాలకైనా ముందుంటానని ఆలయ కమిటీ సభ్యులకు చేప్పారు. ఈనెల 5 ,6 ,7 ,8 తేదీల్లో విగ్రహ ప్రతిష్ట మహొత్సవానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని ఆహ్వానించి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరుపుతామని తెలిపారు. కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు చిలుకానగర్ డివిజన్ ప్రజలందరి సమక్షంలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే జవహర్ నగర్ అభివృద్ధి



- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్
- ప్రజా పాలనా విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జవహర్ నగర్ అభివృద్ధి జరుగుతందని మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రజాపాలన విజయోత్సవాలలో భాగముగా మూడో రోజు మంగళవారం జవహర్ నగర్‌లో బారి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మహిళ సంఘాల గ్రూప్ సభ్యులకు రెండు కోట్ల ఒక లక్ష రూపాయలు చెక్‌ను అందజేశారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి సోప్స్, ఆయిల్, పీపీఈ కిట్స్ పంపిణీ చేసి వారి సేవలను సన్మానించారు. శానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు, జవహర్ నగర్ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరానికి నాలుగు దిక్కుల వంద పిట్ల రోడ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులతో పాటు పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు బింగి లావణ్య సతీష్ గౌడ్, చింతల ప్రేమల శ్రీనివాస్, మేకల లలిత యాదవ్, శారద మనోహర్ రెడ్డి, గొడుగు వేణు, కుతాడి సాయి, పానుగంటి బాబు, పల్లపు రవి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారుక్, కూతాడి శ్వేతా ముఖేష్, నాయకులు సుబ్రహ్మణ్యం, కృష్ణ గౌడ్, వెంకటేష్ గౌడ్, మున్సిపల్ అధికారులు, ఆర్ పి లు, మహిళ సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సభలో రసాభాస...

బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ మేకల లలిత యాదవ్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ స్కూల్ అధికారికంగా వచ్చిందా ? అనధికారికంగా వచ్చిందా? మేయర్, కమిషనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే చాలా అభివృద్ధి చేశామని, మల్లారెడ్డి దోచుకున్నాడని వజ్రేష్ యాదవ్ అంటున్నాడని, ఇప్పుడు ఎవరు దోచుకోవడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని ప్రశ్నించడంతో కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. దింతో సమావేశం రసాభాసగా మారింది. వెంటనే కమిషనర్ జోక్యం చేసుకొని ఇది రాజకీయ సభ కాదని, రాజకీయాలు వద్దని అభివృద్ధిపై మాట్లాడాలని సూచించడంతో సమస్య సద్దుమణిగింది.

ప్రజాపాలన విజయోత్సవాలు



నవతెలంగాణ - పోచారం

ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా అర్బన్ డే కార్యక్రమాలు నిర్వహించారు. ఆ కార్యక్రమంలో భాగంగా జోడిమెట్ల క్రాస్ రోడ్ నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు ఎస్ఎస్జీ మహిళలు కౌన్సిలర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి 2కే రన్ నిర్వహించి మున్సిపల్ ఆఫీస్ వద్ద మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు అదేవిధంగా పార్టిసిపెంట్స్ అందరికీ కూడా పార్టిసిపెంట్ బహుమతి ఇవ్వడం జరిగింది బహుమతిగా తడి పొడి చెత్త బుట్టలను మరియు మున్సిపల్ తడి చెత్త ద్వారా తయారుచేసిన ఎరువును అదేవిధంగా స్టీల్ టిఫిన్ బాక్స్ లను బహుమతిగా ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పారిశుద్ధ్య కార్మికులకు కూడా సన్మానం చేసి ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలు మరియు కార్మికులకు బహుమతులు అందజేయడం జరిగింది దాని తర్వాత పారిశుద్ధ్య కార్మికులకు పి హెచ్సి డాక్టర్స్ అయినా డాక్టర్ అనిల్ గారు మరియు డాక్టర్ అనిత గారు సారథ్యంలో వారి టీం తో పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి మరియు వైస్ చైర్మన్ రెడ్డి మరియు కౌన్సిలర్ సాయి రెడ్డి గారు కౌన్సిలర్ సుర్వి రవీందర్ గారు మరియు శ్రీలత బుచ్చిరెడ్డి గారు కౌన్సిలర్ సరిత మరియు కో ఆప్షన్ అక్రమ్ మరియు మున్సిపల్ మేనేజర్ అంజన్ రెడ్డి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వాణికుమారి, మున్సిపల్ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు మొదలగువారు పాల్గొనడం జరిగింది



నవతెలంగాణ-కాప్రా

స్పెషల్ స్కూల్ ఆధ్వర్యంలో కాప్రా డివిజన్లో నిర్వహించిన 'స్పెషల్ ఫ్రెండ్స్' ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డు కాదని ఎంతో గొప్ప గొప్ప విజయాలు సాధించి ప్రపంచ స్థాయిలో పేరు సంపాదించుకుని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో దివ్యాంగులది విశిష్టమైన స్థానం అని అన్నారు. మనిషి అనుకోవాలే గాని ఏదైనా సాధించగలను అనే పట్టుదల మనస్థైర్యం ఆత్మవిశ్వాసం వికలాంగులకు ఉంటుందని ఆ యొక్క ఆత్మవిశ్వాసం సాధారణ మనుషులమైన మనకు ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వికలాంగులకు ప్రత్యేక స్థానాన్ని ఇస్తూ గతంలో 500 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు చేసి వారి యొక్క ఆత్మస్థైర్యాన్ని పెంచి వారి కాళ్ళ పైన వారు నిలబడి జీవన విధానాన్ని మెరుగుపరుచుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బైరి నవీన్ గౌడ్ మహిపాల్ రెడ్డి, స్పెషల్ ఫ్రెండ్స్ డైరెక్టర్ కె.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి



నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ, స్వరాష్ట్ర కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్ చారిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని విత్తి దారులు సంఘము ప్రధాన కార్యదర్శి రాళ్ళ బండి కుమార్ అన్నారు. మంగళవారం రామంతాపూర్‌లో బ్లూ బర్డ్ ట్రావెల్స్ ఆఫీసు నందు తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఆయన శ్రీకాంత్ చారి, చిత్ర పటానికి, భీష్మచారితో కలసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేస్ చారి, రవీందర్ చారి, అశోక్ చారి, మల్లేశం చారి, ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ఎర్రం శ్రీనివాస్, ఆటో సంఘం నాయకులు బి.రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

● బాలానగర్ ఏసీపీ హనుమంతరావు



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని బాలానగర్ ఏసీపీ హనుమంతరావు అన్నారు. మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలోని శ్రీ కనకదుర్గ దేవి టెంపుల్ వారు ఏర్పాటు చేసిన 15 సీసీ కెమెరాలను బాలానగర్ సీఐ నరసింహ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత రావు మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. యువత అసాంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి, డ్రగ్స్ వంటి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు.ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుభాష్, కానిస్టేబుళ్లు రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు మునిరాజు, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, హనుమంత్, గోపాల్ కృష్ణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలను తనిఖీ చేసిన కార్పొరేటర్



నవతెలంగాణ, కేపీహెచ్‌బీ

బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని వివేక్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, ఖైత్లపూర్, బాలాజీనగర్ బస్తీ దవాఖానలలో స్థానిక కార్పొరేటర్ శిరీష బాబురావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కూకట్ పల్లిలో స్థానికంగా ఉన్న పేద మధ్యతరగతి ప్రజలు మందుల కొరతతో ఇబ్బంది పడుతున్నారన్నారు. స్వయంగా అక్కడి పరిస్థితులను చూసిన కార్పొరేటర్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మందులను తగు సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి, యెట్టయ్య, రమణ, రవీందర్ రెడ్డి, జేశ్వంత్, ఆరోగ్య రెడ్డి, సురేష్ గౌడ్, పృథ్వీ రాజ్, ముత్యపాగ శ్రీనివాస్, అనిల్, భాస్కర్ రావు, సంతోష్, సావిత్రి, లలిత, భాగ్యమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కుత్బుల్లాపూర్, గాజులరామారం మున్సిపల్ సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విభిన్న ప్రతిభావంతులకు జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పట్టుపడితే పని పూర్తయ్యేంతవరకు పట్టు వీడని విక్రమార్కుల్లాగా పని చేసేవాళ్లే విభిన్న ప్రతిభావంతులు అని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో తమ సాంస్కృతిక నాట్యంతో అందరినీ అలరించిన సాంస్కృతిక కళా బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే పలువురు విభిన్న ప్రతిభావంతులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించడంతో పాటు, ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల స్వయం ఉపాధి కోసం 5 విభిన్న ప్రతిభావంతుల గ్రూపులకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున రుణాలను అందిస్తూ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జంట మున్సిపల్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు వి .నరసింహ, మల్లారెడ్డి, డీపీఓలు హిమబిందు, హరిప్రియ కమ్యూనిటీ ఆర్గనైజర్లు , మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కూకట్ పల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లిలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠశాలను పూర్తిగా నిర్వహించారు. ఇందులో ప్రధానోపాధ్యాయులుగా కుమారి బిందుశ్రీ, విద్యా శాఖ మంత్రిగా కుమారి అమృతవల్లి, ప్రిన్సిపాల్ సెక్రటరీగా కుమార్. సువర్ణ,విద్యాశాఖ కార్యదర్శిగా కుమారి జీవిత, జిల్లా కలెక్టర్‌గా కుమారి అంజలి, జిల్లా విద్యాధికారిగా అన్సూక్‌రావు, మండల విద్యాధికారిగా కుమారి మహాలక్ష్మి తమ విధులను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తాము పాఠశాల నిర్వహణలో, పొందిన అనుభవాన్ని ఉత్సాహన్ని ఎదుర్కొన్న సమస్యలు వాటి పరిష్కారం వివరించటం జరిగింది. పాఠశాల నిర్వహణ బాధ్యత చాలా ఇబ్బందులను అనుభవరూపంలో అవగతం అయ్యే విధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి , ఏఎమ్ ఓ రవీందర్ రాజు, ఎమ్ఈఓ కిషన్, కార్యక్రమ నిర్వాహకులు గణిత బృందం శంకరప్ప, దమయంతి, కుసుమ మల్లారెడ్డి, రామ్మోహన్ రావు, తుల్జా రాం, దామోదర్ రెడ్డి, గోపాలకృష్ణ, సత్యనారాయణ రెడ్డి, ప్రవీణ్ కుమార్, గాయత్రి శ్వేత రెడ్డి, శ్రీనివాస్ శర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారధులు

నవతెలంగాణ జగద్గిరిగుట్ట



సంక్షేమ సంఘాలు ఆ ప్రాంత అభివృద్ధికి వారధులు గా పనిచేయాలని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి అంజయ్య నగర్(బి బ్లాక్)నూతన కమిటీ సభ్యులు మంగళవారం కార్పొరేటర్ కార్యాలయం వద్ద ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రాంత అభివృద్ధికి తనవంతు సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తారని తెలిపారు. అనంతరం తనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాతో అభినందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సిహెచ్. సురేందర్, ఉపాధ్యక్షులు సోమేశ్వర్, ప్రధాన కార్య దర్శి బుచ్చిబాబు, సభ్యులు. యుగంధర్ సింగ్,లక్ష్మారెడ్డి, కిరణ్, బాలేశ్వర్, వీరేశం, రాజు ,సంజీవరెడ్డిలున్నారు.

కాలుష్య నివారణలో అందరి భాగస్వామ్యం ముఖ్యం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. టి. రఘునాథస్వామి.. వినాయక్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాలుష్య నివారణలో అందరి భాగస్వామ్యం ముఖ్యమని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి అన్నారు. మంగళవారం జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని వినాయక్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించే విధంగా కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ శుభ్రమైన శక్తి వనరుల ప్రోత్సాహం, మరింత చెట్లు నాటడం, వాహన కాలుష్యాన్ని తగ్గించడం వంటి కీలక చర్యలను అమలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రజలందరూ స్థిరమైన జీవనశైలిని అవలంభించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మలేశ్వరి మాట్లాడుతూ ఈ ర్యాలీ ప్రజల్లో కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, పర్యావరణంపై దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలతో మమేకమై స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవం ప్రజల ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో సమష్టి కృషిని ప్రోత్సహించే చాటుగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి, కీసర డివిజన్ల డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓలు డాక్టర్ శోభారాణి, డాక్టర్ సత్యవతి, ఎన్‌వీబీడీసీపీ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి, ఈసీపీ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ గీతా ప్రసాద్, జిల్లా టీకా అధికారి డాక్టర్ సరస్వతి, టీడీ మినీ హబ్‌లు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ పద్మావతి, ఎన్‌సీడీ అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కౌశిక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ నిర్మల, ఎన్‌వీబీడీసీపీ అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకటేశ్ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి చేస్తా



● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ జగద్గిరిగుట్ట

గత పందేళ్లలో జరిగిన అభివృద్ధిని కొనసాగిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శివానగర్‌లో రూ.65 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సమర్థవంతంగా నెరవేర్చినందుకే మూడోసారి హ్యాట్రిక్ అవకాశం ఇవ్వడంతో పాటు రాష్ట్రంలోనే భారీ మెజార్టీ అందించిన నియోజక వర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ప్రజల చేత తిరస్కరించబడిన నాయకులు కొందరు తమ వ్యక్తిగత స్వార్థం కోసం, సొంత వ్యాపారాల అభివృద్ధి కోసం, కుటుంబ వ్యాపార అభివృద్ధి కోసం, పార్టీలు మారుతూ నేడు ప్రజల ముందు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రేలాపనలు చేస్తున్నారన్నారని ఘాటుగా విమర్శించారు. కార్పొరేటర్ కే. జగన్ మాట్లాడుతూ డివిజన్‌లో రాజకీయాలకతీతంగా ప్రతి ప్రాంతాన్ని ప్రజల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు నల్ల గోపుల బాబుగౌడ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, శివానగర్ వాసులు వెంకటేశ్వర్ రెడ్డి ,రాజేశంగౌడ్, మహిళా నాయకురాళ్ళు సరస్వతి, శాంత, లక్ష్మి, ఫరానా బేగం తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిది

● మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని, ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన ఎస్.నర్సింహారెడ్డి, డి. కృష్ణలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60,000/-, రూ.52,500/- చెక్కులను ఇద్దరికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం...

నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అంద జేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి డిపార్మెంట్ స్టేట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, సంజీవ్ కుమార్, లక్ష్మణ్, యువ రాజ్, వెంకటస్వామి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో పోరాడి హక్కులను సాధించుకోవాలి

● వేద పండితులు బ్రహ్మశ్రీ మోహనా చార్యులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

అన్ని రంగాల్లోనూ అసమానతలు ఎదుర్కుంటున్న విశ్వకర్మలు జాతీయ స్థాయిలో ఐక్యమత్యంగా పోరాడి మనకు దక్కాల్సిన మన హక్కులను సాధించుకోవాలని, వేద పండితులు బ్రహ్మర్షి మోహనా చార్యులు అన్నారు. కూకట్‌పల్లి విశ్వకర్మ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో కవి గాయకుడు దరువు అంజన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోహనా చార్యులు పాల్గొని మాట్లాడుతూ విశ్వకర్మ లేనిదే విశ్వంబు లేదు విశ్వానికి మూలం విశ్వకర్మ అని తెలుపుతూ విశ్వకర్మ నాటి ద్వారకా నిర్మాణం నుండి ప్రతి నిర్మాణంలోను విశ్వకర్మ నే మూలకర్త అని అలాంటి విశ్వకర్మలకు, సామాజికంగా, రాజకీయంగా ప్రతి అంశంలోనూ అన్యాయం జరుగుతూ వస్తుందన్నారు. అన్ని రంగాల్లోనూ అసమానతలు ఎదుర్కుంటున్న మనం జాతీయ స్థాయిలో ఏకమై మనకు దక్కాల్సిన మన హక్కులను సాధించుకోవాలని, అందుకు మనమంతా ఏకమవ్వాలని అందుకు నేను ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ హనుమంత చారి, అధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి మనోహర్ చారి,తిరుపతి చారి,భిక్షపతి చారి, శ్రీశైలం చారి, విశ్వకర్మ విజ్ఞాన సమితి అధ్యక్షుడు వెంకటాచారి, ప్రముఖ చారి, కనకా చారి, శివాజీ, వెంకటరమణ, గోవిందా చారి, రమణా చారి,బాగవంతా చారి, నర్సయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు పెన్షన్ పెంచిన ఘనత కేసీఆర్ దే

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ, కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ వికలాంగులను గుర్తించి రెండు వందల పెన్షను నాలుగు వేలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని కే.పి.హెచ్.బీ కాలనీ డివిజన్‌లో వికలాంగుల దినోత్సవం సందర్భంగా మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్‌లో జీహెచ్ఎంసీ వారి ఆధ్వర్యంలో వికలాంగులకు సైకిళ్లను , చేయూత పరికరాలను, వికలాంగుల గ్రూపులకు వడ్డీలేని రూ.10 లక్షల చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ వికలాంగులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడ లేని విధంగా రెండు వందల పెన్షన్‌ను నాలుగు వేల రూపాయలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. వికలాంగులను దృష్టిలో పెట్టుకొని లక్ష రూపాయల విలువ గల మోటారు వాహనాలను అందించామని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ వారు అందించే త్రీ వీలర్ సైకిల్ వికలాంగులకు ఇబ్బందికరంగానే ఉంటాయని అధికారులు వీలైతే మోటార్ వాహనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే సంవత్సరం మరికొంతమంది వికలాంగులకు మోటార్ సైకిల్‌ను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, మహేందర్, అధికారులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలో అందుబాటులో లేని మందులు



● ఎర్రబెల్లి సతీష్ రావు

నవతెలంగాణ-కూకట్ పల్లి

ప్రస్తుత ప్రభుత్వంలో బస్తీ దవాఖానలకే సుస్తీ చేసింది. రోగులకు మందులు అందుబాటులో లేవు.. వైద్యులు అందుబాటులో లేరని ఎర్రబెల్లి సతీష్ రావు తెలిపారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండలోని బస్తీ దవాఖానలో ఆకస్మిక డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, ఎల్లమ్మ బండ లోని బస్తీ దవాఖానను సందర్శించడం జరిగిందని, ఫార్మసిస్ట్ ప్రియాంక అక్టోబర్ 2న రిజైన్ చేసి వెళ్తే ఇప్పటివరకు ఎవరిని అపాయింట్ కూడా చేయని పరిస్థితి అక్కడ ఏర్పడింది. జన్మభూమి కాలనీలో నివసించే తరుణ్ అనే వ్యక్తి, కుక్క కరవడంతో అక్కడికి వచ్చాడు. దానికి సంబంధించిన ఇంజక్షన్లు లేవు చలి వాతావరణంలో జ్వరాలు, జలుబు, తదితర జబ్బులకు సంబంధించిన టాబ్లెట్స్ అందుబాటులో లేవని, అసలు ఆస్పత్రిలో ఇండెంట్ రాసి మెడిసిన్స్ తెప్పించేందుకు, సంబంధిత సిస్టర్స్ లేకపోవడం దురదృష్టకరమన్నారు. దవాఖానలో బీపీ, షుగర్ టాబ్లెట్స్ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రజలను ఇబ్బందులకు గురయ్యేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలియజేసిన ఎర్రబెల్లి సతీష్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

● సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

● ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆశా వర్కర్స్ యూనియన్ అనిత, సబియాలు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారని, సమ్మె సందర్భంగా (09-10-2023న) హైదరాబాద్, కోఠి కమీషనర్ కార్యాలయం ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించామని, ధర్నా సందర్భంగా అప్పటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మ్యాని ఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చింది. అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు, ఉన్నతాధికారు లకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేశారని, నిరంతరం ఆందో ళనా- పోరాటాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం స్పందించక పోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశాలు గురవుతు న్నారు. లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని జిల్లా అధికారులు ఆశాలతో స్పూటమ్ డబ్బాలను మోపించకూడదని పైనుండి నిర్దిష్టమైన సర్క్యులర్ జారీ చేయాలని ఇప్పటివరకు లేని ఆస్పత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్టు రూం ఏర్పాటు చేయాలని కోరారు. డిమాండ్ లను పరిష్కరించాని యెడల ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వాతి, పుష్ప, మౌనిక, స్రవంతి, వినోద, సిద్ధిక, మంజుల, అఫ్రీన్, కల్పన, కవిత, స్వరూప, జ్యోతి, సోని, రాజకుమారి, నవనత తదితరులు పాల్గొన్నారు.

స్టాామ్ వాటర్ పనుల పరిశీలన



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్‌లో స్ట్రాం వాటర్ డ్రైన్ పనులను కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ, సాయినగర్, వినాయక్ నగర్ లో వర్షపు నీరు పంచవటి అపార్టుమెంట్ వద్ద ఆగడం వల్ల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోందన్నారు. దీంతో చేపట్టిన పనులతో సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఏఈ సునీల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, కాంట్రాక్టర్ శివారెడ్డి, నాయకులు ఎస్వీ రత్నం, ఎర్రం చంద్రశేఖర్ గుప్తా, నర్ర విజయేందర్ రెడ్డి, దిట్టకవి గౌతమ్, ఆవుల గ్రీష్మంత్ రెడ్డి, మహ్మద్ సోఫీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు పీపీఈ కిట్ల అందజేత

● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నవతెలంగాణ-దుండిగల్

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ కార్మికులకు పీపీఈ కిట్లను అందజేసి పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కార్మికులను సన్మానించారు. అనంతరం స్వయం సహాయక బృందానికి రుణంగా మంజూరు చేసిన రూ.2 కోట్ల 37 లక్షల 70 వేల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వమేదైనా ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నప్పుడే ప్రజా పాలన సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎండి. సాబీర్ అలీ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సగర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-కూకట్ పల్లి

జగద్గిరిగుట్ట సగర సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నికైయింది. అధ్యక్షుడిగా నగరాల రామకృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శిగా వేముల సుదర్శన్ సాగర్, కోశాధికారిగా భీమయ్య స్టీరింగ్ కమిటీ చైర్మన్గా రాము సాగర్ ఎన్నికయ్యారు. మాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ సాగర సంగం అభ్యున్నతికి కృషిచేసి, ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ఎం.రాములు సాగర్, స్టీరింగ్ కమిటీ సభ్యులు, గౌరవ సలహాదారులు, ఉపాధ్యక్షులుగా, కే.వెంకటేష్ సాగర్, ఎస్.చంద్రశేఖర్ సాగర్, కే.రాజేష్ సాగర్, ఎం.కృష్ణసాగర్, జి ఆంజనే యులు సాగర్, కెపి శివసాగర్, ఎం.సుభాష్ సాగర్, సంయుక్త కార్యదర్శులు గా ఆర్ చంద్రమోహన్ సాగర్, ఎం బాలరాజు సాగర్, తదితరులున్నారు.

మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్ చారికి ఘన నివాళి

● కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కార్యాలయం వద్ద శ్రీకాంత చారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. ఆనాడు ఆయన దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, దేవుల పల్లి కృష్ణమూర్తి, వెంకటేష్ గౌడ్, నర్రా దేవేందర్ రెడ్డి, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, బాజని నాగేందర్ గౌడ్, రామచంద్ర చారి, కందుల రమేష్, ప్రేమ్ కుమార్, ముత్యాల మురళీధర్, సీహెచ్. సాగర్ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. బాలానగర్ వినాయక్ నగర్‌లో విశ్వకర్మ సునీల్ వుడ్ వర్క్స్ ఆధ్వర్యంలో శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా విశ్వకర్మ సంఘం నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి. కృష్ణమాచారి, ఎర్రవల్లి అశోక్ చారి, సనీల్ పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు.

వికలాంగులకు సహాయ పరికరాల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవంను పురస్కరించుకుని కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ హైదర్‌నగర్, వివేకానంద నగర్, కూకట్‌పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని వికలాంగుల సాధికారితలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, మాధవరం రోజాదేవి రంగ రావుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని విభిన్న ప్రతిభావంతులకు (వికలాంగులకు) ఉచిత ఉపకరణాలను, సహాయ పరికరాలను అందచేసిన పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా, ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోష కరమైన విషయమన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్స వంను పురస్కరించుకుని హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) సంస్థ అలిమ్కో ఇండియా సంస్థ సమన్వయంతో విభిన్న ప్రతిభావంతులకు(వికలాంగులకు) ఉచిత ఉపకరణాలను, సహాయ పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో, వికలాంగుల కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని, కోట్ల రూపాయలు వెచ్చించి ఆసరా ఫించన్, ఉచిత సహాయ పరికరాలు పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు (వికలాంగులకు) వీల్ ఛైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, బ్లైండ్ స్టిక్స్, ఊత కర్రలు వంటి మొదలగు వివిధ పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన వార్షికోత్సవం పూర్తి చేసుకున్న నేపథ్యంలో హస్తినాపురం డివిజన్ పరిధి లోని వార్డ్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సంవత్సర కాలంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారన్నారు. రైతుల కోసం అనేక పథకాలను ప్రారంభించడం తోపాటు అవి అమలు చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హస్తినాపురం



మంత్రికి కార్పొరేటర్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మంత్రి జూపల్లి కష్ణారావును మంగళవారం మంత్రి చాంబర్‌లో కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నందుకు జూపల్లికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు న్యాయం చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి

నవతెలంగాణ-ఓయూ

ఓయూ పరిధిలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఓయూ పరిపాలన భవనం ఎదుట విద్యార్థులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ. విద్యార్థులు సుమారుగా 1500 మంది వరకు వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో డిటెండ్ అయ్యారని తెలిపారు. దాంతో గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని డిటెన్షన్ విధానాన్ని మార్పు చేయాలని కోరారు. విద్యార్థులు స్కాలర్ షిప్ అప్లై చేసుకోవడానికి అవకాశం కోల్పోతారు కాబట్టి వెంటనే నిర్ణయిం తీసుకోవాలని యునివర్సిటీ అధికారులను కోరారు. అనంతరం ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.నరేష్ రెడ్డి, ప్రొ.జితేందర్ నాయక్‌లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి, సయ్యద్, వెంకట్, ఖాజా, అఖిల్,నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



బాలల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

- పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి
- వసతి గృహాల పరిశీలనకు ప్రత్యేక అధికారులు
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే శ్రీగణేష్
- మహేంద్ర హిల్స్ గురుకుల పాఠశాల పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో/కంటోన్మెంట్

నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందనే ధ్యేయంతో ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యేతో కలసి వెస్ట్ మారేడుపల్లి మహేంద్రహిల్స్‌లోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులంలో చదువుతున్న పిల్లలను తమ పిల్లలనే భావనతో చూడాలని మంచి విద్యతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. గురుకులాలు వసతి గృహాల్లో చదువుతున్న పిల్లల ఆరోగ్యం బాగుండాలనే ధ్యేయంతో 40శాతం డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని ఆయన గుర్తుచేశారు. కలెక్టర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి పాఠశాల ప్రాంగణం మొత్తం కలియతిరిగి పాఠశాలలో పరిశుభ్రత ఎలా ఉందో గమనించారు. అలాగే వంటగది పరిశుభ్రతను పరిశీలించారు. వంట చేసేప్పుడు వంటవాళ్లు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు, కూరగాయల నాణ్యత ఎలా ఉంది, కూరగాయలను ఎలా నిల్వచేస్తున్నారో ఆరాతీశారు. అలాగే స్టోర్ రూమ్ కూడా పరిశీలించి స్టాక్ రిజిస్టర్ చెక్ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో మాట్లాడి భోజనం నాణ్యత , పాఠశాలలో స్థితిగతులు వారి సమస్యలు గురించి ఆరా తీశారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. వస్తువుల నాణ్యత ప్రమాణాలు చెక్ చేస్తున్నారా.. స్టూడెంట్స్ కమిటీ పరిశీలిస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని సూచించారు. తదుపరి వారు విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు.



పాఠశాల నిర్వహణ పట్ల ఎమ్మెల్యే శ్రీగణేష్ సంతప్తి వ్యక్తం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా మెయింటెయిన్ చేయడం పట్ల కూడా సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల సమయంలో పిల్లలకు సరైన పోషకాహారం పిల్లలకు అందేది కాదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పిల్లలకు సరైన భోజనం అందించడం కోసం కట్టుబడి ఉందన్నారు. మధ్యాహ్న భోజనంలో సరైన పోషణ విలువలు అందించేందుకు గుడ్డు, చికెన్ తప్పకుండా అందిస్తున్నామన్నారు. ఎక్కడో ఒకదగ్గర ఒకరిద్దరి నిర్లక్ష్యం వల్ల జరిగిన ఘటనలను ప్రతిపక్షాలు వివాదం చేస్తున్నాయని, ఆఘటనల పట్ల కూడా ప్రభుత్వం విచారణ చేస్తుందన్నారు. అలాగే పాఠశాలలోని కొన్ని సమస్యలు కూడా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు అవసరమైతే ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి నిధులు, సీఎస్ఆర్ నిధుల సహాయంతో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్ఎస్ డబ్ల్యూఎస్ రాష్ట్ర అధికారి ఎం.బీరయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శీలం సునీత, ఎస్‌డబ్ల్యూఓ మోహన్, వార్డెన్ జానకమ్మ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ స్వయం ప్రతిపత్తికి సమిష్టిగా ముందుకెళ్లాలి



- ఓయూ వీసీ ప్రొ. కుమార్

నవతెలంగాణ-ఓయూ

ఓయూ స్వయం ప్రతిపత్తి కోసం సమిష్టిగా ముందుకు పోవాలని ఓయూ వీసీ ప్రొ. కుమార్ అన్నారు. యూజీసీ మార్గదర్శకాలు, 2023 ప్రకారం స్వయం ప్రతిపత్త సంస్థల విధులు, బాధ్యతలపై చర్చించడానికి ఓయూ పరిధిలోని స్వయంప్రతిపత్త కళాశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కళాశాలల్లో అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయుల ఎంపికను నియంత్రించే నియమాలపై కూడా చర్చ దష్టి సారించింది. ఈ సమావేశానికి ఓయూ వీసీ అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. ఎస్. జితేందర్ కుమార్ నాయక్, డైరెక్టరేట్ ఆఫ్ అకాడెమిక్ ఆడిట్ డైరెక్టర్ ప్రొ. శ్రీనాగేష్, సిడిసి డీన్ ప్రొ. ఆర్. రాజేంద్ర, పరీక్షల కంట్రోలర్ ప్రొ. కె.శశికాంత్ , సీడీసీ సమన్వయ అధికారి డాక్టర్ సిఎస్ స్వాతి ,యూజీసీ వ్యవహారాల అభివద్ధి డీన్ ప్రొ. బి. లావణ్యతో సహ కీలక ప్రముఖులు హాజరయ్యారు. ఓయూకి అనుబంధంగా ఉన్న 38 స్వయంప్రతిపత్తి కళాశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, పరీక్షల కంట్రోలర్లు, కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రొ. ఆర్. రాజేంద్ర స్వాగతం పలుకుతూ సమావేశాన్ని ప్రారంభించి, విశ్వవిద్యాలయం, దాని స్వయం ప్రతిపత్తి గల కళాశాలల మధ్య సహకారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రొ. ఎస్. జితేందర్ కుమార్ నాయక్ విశ్వవిద్యాలయ పర్యావరణ వ్యవస్థలో స్వయంప్రతిపత్త కళాశాలల కీలక పాత్రను ఎత్తిచూపారు, వ్యవస్థ యొక్క సమగ్రతను సమర్థించడానికి పరస్పర విశ్వాసం, సహకారం అవసరమన్నారు.స్వయంప్రతిపత్తి గల కళాశాలల కార్యకలాపాలలో పారదర్శకత అవసరమని ప్రొ. జి. నరేష్ రెడ్డి అన్నారు. ప్రొ. శ్రీనాగేష్ స్వయంప్రతిపత్తి భావనను వివరిస్తూ, దానిని సంపూర్ణ స్వేచ్ఛగా తప్పుగా అర్థం చేసుకోకూడదని కళాశాలలను హెచ్చరించారు. స్వయం ప్రతిపత్తి గల కళాశాలల్లో ధవీకరించబడిన అధ్యాపకుల నియామకం కోసం ప్రొ. బి. లావణ్య చెప్పారు.

వీసీ మాట్లాడుతూ కళాశాలలు నిజమైన స్వయం ప్రతిపత్తి స్ఫూర్తిని స్వీకరించాలని కోరారు. మాన్యువల్ జోక్యాన్ని తగ్గించడానికి పరీక్షా వ్యవస్థలను ఆటోమేట్ చేయాలని సిఫార్సు చేశారు. పాలనా సమావేశాలు, అకాడెమిక్ ఆడిట్లు , బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడం ప్రాముఖ్యతను వివరించారు. విశ్వవిద్యాలయ పరిపాలనకు ప్రీ-మరియు పోస్ట్-అటానమీ ఫలితాల డేటాబేస్‌లను సమర్పించడం. విద్యార్థులు, తల్లిదండ్రులు, రిక్రూటర్లతో సహా వాటాదారుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం.. అని అన్నారు. అదనంగా, ఏర్పాటు చేసిన నిబంధనల నుండి వైదొలిగిన లేదా సూచించిన మార్గదర్శకాలను పాటించడంలో విఫలమైన కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటరాక్షన్ సెషన్లో, స్వయంప్రతిపత్త కళాశాలల సభ్యులు పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని, ఎన్ఈపీ మార్గదర్శకాల ప్రకారం విదేశీ విశ్వవిద్యాలయాలతో సహకారాన్ని పెంపొందించుకోవాలని, శాశ్వత అనుబంధం కోసం మార్గాలను అన్వేషించాల్సిన అవసరాన్ని వ్యక్తం చేశారు. స్వయంప్రతిపత్తి గల కళాశాలలు నాణ్యమైన విద్యను ప్రోత్సహించాలనే వారి లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా విద్యాపరమైన దఢత్వం, కార్యాచరణ పారదర్శకత మరియు సంస్థాగత జవాబుదారీతనాన్ని పెంపొందించడంపై ఏకాభిప్రాయంతో సమావేశం ముగిసింది.

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు



- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి వెంకటేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ గోల్కొండ క్రాస్ రోడ్డులోని నగర పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్ రావు, ఎం.మహేందర్, కమిటీ సభ్యులు ఆర్.వెంకటేష్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ 23వ మహాసభలు నవంబర్ 30, ఈనెల ఒకటో తేదీల్లో శ్రీనివాసనగర్, వెస్ట్ కమ్యూనిటీ హాల్, జూబ్లీహిల్స్ జోన్‌లో జరిగాయనీ, ఈ మహాసభల్లో గడిచిన మూడేండ్లలో చేసిన కార్యక్రమాలను, వచ్చిన అనుభవాలను సమీక్ష చేసి.. వచ్చే మూడేండ్లకు కర్తవ్యాలను నిర్దేశించుకున్నట్టు తెలిపారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న మతోన్మాదం, మూసీ నది సమస్య, తాగునీరు, డ్రయినేజీ, కార్మికుల సమస్యలు, ప్రజా పంపిణీ వ్యవస్థ, ఇల్లు, ఇండ్ల స్థలాలు, మహిళలపై హింస, ప్రజా రవాణా వ్యవస్థ, ప్రజా ఆరోగ్యం, పర్యావరణం, పారిశుధ్యం, విద్యారంగం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని, నిరుద్యోగం, మాదకద్రవ్యాలు, వృత్తిదారుల తదితర సమస్యలను చర్చించి 17 తీర్మానాలను మహాసభలో ఆమోదించామన్నారు. ఈ సమస్యలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. 19 మందితో నూతన కమిటీని, ఏడుగురితో కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. ఇందులో నూతన కార్యదర్శిగా ఎం. వెంకటేష్, కార్యదర్శివర్గ సభ్యులుగా ఎం. శ్రీనివాస్, ఎం.శ్రీనివాసరావు, ఎం.దశరథ్, ఎం.మహేందర్, కేఎస్. రాజన్న, కె. నాగలక్ష్మిలు ఎన్నికయ్యారనీ, కమిటీ సభ్యులుగా ఆర్.వెంకటేష్, జె.కుమారస్వామి, ఎన్. మారన్న, ఎ.పద్మ, కె. అజయ్ బాబు, జి. కిరణ్, ఆర్. అశోక్, సి. మల్లేష్, ఎం. అజయ్ బాబు, జి. నరేష్, వరలక్ష్మి, అశోక్ రెడ్డిలు ఎన్నికయ్యారని ఆయన తెలిపారు.



పవర్ బోర్‌వెల్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 8వ వార్డు బొల్లారం రిసాల బజార్(సాధ్నా మందిర్) వాసుల నీటి సమస్య తీర్చడం కోసం మంగళవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ రాష్ట్ర ప్రభుత్వం నిధులతో వేస్తున్న పవర్ బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. నీటి సమస్య ఉందని గతంలో ఎమ్మెల్యేకు స్థానికులు విన్నవించారు. సమస్యను తీరుస్తామని హామీ మేరకు ఎమ్మెల్యే ఈ బోర్‌వెల్ ను ప్రారంభించారు. బోర్‌వెల్ విషయంలో మాట నిలబెట్టుకుని, తమ నీటి సమస్యకు పరిష్కారం చూపిస్తున్నందుకు ఎమ్మెల్యేకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



వికలాంగులకు ఎమ్మెల్యే మూడు చక్రాల కుర్చీలు పంపిణీ..

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మంగళవారం వెంగళరావునగర్ డివిజన్ సిద్ధార్థ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన దివ్యంగుల సాధికారత కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికలాంగులకు వీల్ చైర్స్, చేతి కర్రలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగులు మనోధైర్యంగా ఉండాలని, వికలాంగులకు ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని రాయితీలు, పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చారు . స్టేట్ హెూమ్‌లో ఉన్న వీణ- వాణి(రెండు తలలు అంటుకొని జన్మించిన)లకు ఏ లోటూ రాకుండా చూసుకోవాలని స్టేట్ హెూమ్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జకీయ సుల్తానా, జీహెచ్ఎంసీ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్ కిషన్ రావు, వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్యా రావు, యూసఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, విజయ్ ముదిరాజ్, వేణు, అంబటి రామకష్ణ, శ్యామ్ రావు, ఆంజనేయులు యాదవ్, పవన్, సత్య, సంతోష్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కంటోన్మెంట్



ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని బస్తీ దవాఖానలను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత 4 నెలలుగా మందుల కొరత ఉందని స్థానికులు కార్పొరేటర్ దష్టికి తేవడంతో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ అస్మత్‌పేట్‌లోని యూపీహెచ్ఎస్ ను, అంజయ్య నగర్ బస్తీ హాస్పిటల్, శాంతినికేతన్ కాలనీ దవాఖానాలను తనిఖీలు చేశారు ప్రజలకు అవసరమైన మందులు ఇవ్వటం లేదని పిర్యాదులు వస్తున్నాయని వెంటనే పంపిణీ చేయాలని డాక్టర్లను ఆదేశించారు. దవాఖానాలకు వచ్చి పేషంట్ల రిజిస్టర్‌ను, ఇంకా సిబ్బంది హాజరు పట్టికను కూడా కార్పొరేటర్ పరిశీలించారు అనంతరం రోజుకి ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, ఇతర వివరాలను వైద్యులను ఆరా తీశారు ఈ కార్యక్రమంలో నాయకులు కర్రె జంగయ్య, మక్కల నర్సింగరావు, సయ్యద్ ఎజాజ్ భాయ్, ఇర్ఫాన్ భాయ్, హరినాథ్, యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ సెంటర్‌ను ప్రారంభించిన డీసీ

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ సర్కిల్ 29కి సంబంధించిన ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే పత్రాల డేటా ఎంట్రీ సెంటర్ ను సికింద్రాబాద్ సర్కిల్ 29 డిప్యూటీ కమిషనర్ డి.సుభాష్ రావు మంగళవారం ప్రారంభించారు. తార్నాక డివిజన్ పరిధిలో లాలాపేట్ ప్రొ. జయ శంకర్ ఇండోర్ స్టేడియంలో అయిన ఈ డేటా ఎంట్రీ కార్యక్రమంలో పాల్గొన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్స్‌కు డీసీ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎంట్రీ వేళా సమాచారాన్ని పొందుపరిచే సమయంలో అప్రమత్తంగా వ్యహరించాలని సూచించారు. ఎలాంటి అక్షర దోషాలు, తప్పులు దొర్లకుండ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని 5 వార్డ్స్‌కు సంబంధించిన సర్వే పత్రాలు ఇక్కడే ఆన్‌లైన్ చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వార్డ్ అడ్మినిస్ట్రేటర్స్ , డిఈ, ఆపరేటర్స్ , పాల్గొన్నారు.

డిజిటల్ ఉపాధి అవకాశాలను సద్వినియోగించుకోవాలి

- ఐటీ అండ్ ఈసీ, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణలో డిజిటల్ ఉపాధి ఉద్యోగస్తులకు ఉద్యోగదాతల కోసం రూపాంతరాత్మక వేదికగా డెట్(డీఈటీ)ని ఏర్పాటు చేసుకుని డిజిటల్ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీ అండ్ ఈసీ, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ తెలిపారు. ఆశ్రయ అకృతి ఆధ్వర్యంలో మంగళవారం బంజారా హిల్స్ శ్రీనగర్ కాలనీలోని సత్యసాయినిగమాగమంలో ఇంటర్నేషనల్ డే ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రసిద్ధ అవార్డును పొందిన ఆశ్రయ అకృతి సంస్థ స్వచ్ఛంద సంస్థ బధిరుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేయడం మంచి పరిణామమన్నారు. అనంతరం నిరుద్యోగ యువకులకు డిజిటల్ ఎప్లాయ్మెంట్ ఆఫ్ తెలంగాణా ప్లాట్‌ఫాంను విడుదల చేశారు. బధిరులతో అపారమైన తెలివితేటలు ఉంటాయని, వారి ఈ ప్లాట్‌ఫాం ఉపయోగపడుతుందన్నారు.వారిలో లోపం ఉన్నా వాటిని అధిగమించి అన్ని విషయాల్లో చురుకుగా ఉండటం అభినందనీయమన్నారు. వేడుకల్లో భాగంగా బధిర విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించి అభినందిం చారు. ఆశ్రయ్ ఆకృతి స్వచ్ఛంద సంస్థ బధిరులకు చదువుతో పాటు వారి ఆలనాపాలన అందిస్తూ వారికి ఉపాధిని కూడా కల్పించడం ప్రశంసనీయమని, సంస్థ డీపీకే బాబు చేస్తున్న కృషి మార్గదర్శకమని కొనియాడారు. ఆశ్రయ్ ఆకృతి స్వచ్ఛంద సంస్థ బధిరులకు చేసిన సేవలకు బెస్ట్ ఇన్స్టిట్యూషన్ స్టేట్ అవార్డు లభించడం వారిలో ఉన్న కృషికి నిదర్శనమన్నారు.బధిర విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అమితంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో క్వాల్కలమ్ ఇంజనీర్ ప్రిన్సిపాల్ సుధీర్ సుంకర, స్టేట్ స్ట్రీట్ డెవలెప్మెంట్ మేనేజర్ శరతాబాబు చిటిరాల, నీతూ చడ్డ, సూపర్ గ్యాస్ జనరల్ కౌన్సిల్ శ్రీమన్నారాయణ కడలి, డెల్ డిజిటల్ గ్లోబల్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ జంపుల తదితరులు పాల్గొన్నారు.



ఈసీ మెంబర్‌గా ప్రొ. ఎస్.కవిత

నవతెలంగాణ-ఓయూ

సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కేరళ ఈసీ మెంబర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగానికి చెందిన ప్రొ. ఎస్.కవిత నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.



మాలల మీద విషం చిమ్మడం మానుకో మందకృష్ణ



- అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి

నవతెలంగాణ-ఓయూ

మాలల మీద మంద కృష్ణ విషం చిమ్మడం మానుకోవాలని అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి, భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మాందాల భాస్కర్, అన్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్, తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మందకృష్ణ ఉపయోగించే భాష మాలలను రెచ్చగొట్టే విధంగా ఉంది. గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ ఉద్యమాన్ని నడిపిస్తున్న అని చెప్పుకుంటున్నా నీ సంఘ స్థాపకులు ఎవరూ నీ వెంట లేరంటే, నీ నిజాయితి ఎంటో తెలుస్తుంది. 30 సంవత్సరాలుగా ఉద్యమం పేరుతో టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలతో, దళిత వ్యతిరేక నాయకులతో అంటకాగి సాటి మాలల మీద విషం చిమ్మి దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్నవు. అదానితో అంటకాగుతున్న మోడీతో ఉన్నావు కదా పార్లమెంట్‌లో పూర్తి మెజార్టీ ఉండి, దాదాపు 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగ బద్ధంగా వర్గీకరణ చెయ్యొచ్చు కదా. రాజ్యాంగ బద్ధంగా చేస్తే మాలలు వ్యతిరేకించరు. అలా చేయించకుండా, నిత్యం మాలల మీద విషం కక్కడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమే. 58 దళిత కులాలు నీ వెంట ఉన్నాయి అని చెప్పుకుంటున్న నువు గత ఎన్నికల్లో మాదిగ ఉపకులమైన బైండ్లకు చెందిన కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు టికెట్ ఇస్తే ఆమె మాదిగ కాదని బహిరంగంగా వ్యతిరేకంగా పని చేసావు. ఇది నీ ద్వంద్వ నీతి. మాల జాతి మీద, మాల రాజకీయ నాయకుల మీద, ప్రత్యేకించి డా. గడ్డం వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ నాయకులు వీరస్వామి, మాదాసు రాహుల్, పండుగ భానుతేజ, గడ్డం శ్రీనివాస్, పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి



- ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి పి. సుధాకర్

నవతెలంగాణ-ఓయూ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి పి.సుధాకర్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగలు అన్నారు. ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో ఓయూ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడారు. 30 ఏండ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకష్ణ మాదిగ, వర్గీకరణను వ్యతిరేకించే స్వార్థపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే స్వలాభం కోసం పరేడ్ గ్రౌండ్‌లో మాలల సభను నిర్వహించారని అన్నారు. ఇలాగే అవాకులు చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ, సీనియర్ నాయకులు దుప్పెల్లి అనిల్ మాదిగ,సామ్రాట్ అజయ్ మాదిగ,విజయ్ మాదిగ,కొల హరీష్ మాదిగ, కూర్పటి ఆంజనేయులు మాదిగ, కనకపూడి మహేందర్ మాదిగ,రమేష్ మాదిగ,ప్రణయ్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ,శాల్మీయ పాల్గొన్నారు.



సెమిస్టర్ పరీక్షలను అడ్డుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

ఎంపీడీ కళాశాలలో ఒక సెక్యూరిటీ, కుక్కలు తప్పా రెగ్యులర్ స్టూడెంట్స్ ఎవ్వరూ ఉండడం లేదని స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ విద్యార్థులు మండిపడ్డారు. ఓయూ ఎంపీడి కళాశాలలో జరిగే సెమిస్టర్ పరీక్షలను స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ విద్యార్థులు మంగళవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్య కుంటుపడుతూ వస్తున్నదన్నారు. కళాశాలలో సరిగా ప్రొఫెసర్లు లేకపోవడం వల్ల ఈ విద్యా వ్యవస్థ నీరుగారి పోతుందని అన్నారు. మాజీ వీసీ, రిజిస్ట్రార్లకు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందించినా కూడా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్య మారేవరకు ఎస్ఎస్ఎఫ్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాంకుల దాహం కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం

- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీలు,

నవతెలంగాణ-సిటీబ్యూరో

మార్కులు, ర్యాంకుల దాహం కోసం విద్యార్థుల జీవితాలతో కార్పొరేట్ కళాశాలలు చెలగాటం ఆడుతున్నాయని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లెనిన్ గువేరా , అశోక్ రెడ్డి , డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ వేర్వేరు ప్రకటనల్లో అన్నారు. కార్పోరేట్, శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలలో వరుసగా విద్యార్థులు ఆత్మహత్యలు పాల్పడడంపై ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కాలంలోనే బాచుపల్లి, అన్నోజి గూడ, హయత్ నగర్, మధాపూర్,నిజాంపేట , శ్రీ చైతన్య, నారయణ విద్యాసంస్థలలో విద్యార్థులు వరుస ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఇంటర్ సిలబస్ పూర్తి చేసి రివిజన్ పేరుతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకుని వస్తున్నారని, లెక్చరర్స్, టీచర్లు తీవ్రంగా వేధింపులు గురిచేస్తున్నారని ఈ అంశాలపై విజిలెన్స్ దాడులు చేసి కార్పోరేట్ విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివారం హాలిడేస్ రోజు కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నా అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారని చెప్పారు. కార్పోరేట్ కళాశాలలకు ఇంటర్ బోర్డు తొత్తులుగా మారి అవినీతితో కూరుకుపోయిందని రాష్ట్రంలో ఇంటర్ బోర్డును ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థలలో సిబ్బంది విద్యార్థులను స్నాప్ చాట్ లో వేధింపులు చేయడం లాంటి ఘటనలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పక్క రాష్ట్రంలో మంత్రిగా ఉన్న మంత్రి నారయణ ను భర్తరఫ్ చేయాలని,దీనికి నారయణ సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం అనుమతులు ఇచ్చేటప్పుడు.. ఒత్తిడి లేకుండా చదువులు అందిస్తామని చెప్పి చదువులు గంటలు తగ్గించి,కౌన్సిలర్లు పెట్టిన తర్వాత మాత్రమే అనుమతులు ఇవ్వాలని కోరారు. కార్పోరేట్ కళాశాలలకు అనుమతులు లేకుండా 400పైగా భవనాలలో కార్పోరేట్ కళాశాలలు తమ క్యాంపస్ లను నడుపుతున్నారని, వాటిపై. చర్యలు తీసుకోవాలని కోరారు.

లంచం అడిగితే..ఏసీబీని సంప్రదించండి



- ఈనెల 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అవినీతి నిరోధక వారోత్సవాల కరపత్రతం, పోస్టర్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏసీబీ డీఎస్పీలతో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవినీతిని తరిమేసి దేశాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. హైదరాబాద్ జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు ఏసీబీ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఈనెల 3 నుంచి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. లంచం ఇవ్వొద్దని, ఎవరైనా అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా హైదరాబాద్ సిటీ ఏసీబీ ఫోన్ నెంబర్ 9154388929, 9154388939కు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఏసీబీ డీఎస్పీలు కె.శ్రీనివాస్ రెడ్డి, జి. శ్రీధర్, ఇన్‌స్పెక్టర్లు పి. రఘునందన్, ఆర్.శివ కుమార్, వి.జానకి రామ్ రెడ్డి, డి.మధు సూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎండీ ఆదేశాలతో సమస్యకు పరిష్కారం

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఖైరతాబాద్‌లోని చింతల్ బస్తీలో గత 20 రోజులుగా ఉన్న సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యను ఎండీ అశోక్ రెడ్డి ఆదేశాలతో అధికారులు పరిష్కరించారు. చింతల్ బస్తీలో మెయిన్ రోడ్డులో మురుగు పొంగుతుందని ఎండీ దృష్టికి రావడంతో, ఆయన సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలను పట్టించుకోని సీవరేజ్ ఇన్‌స్పెక్టర్, మేనేజర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఎండీ ఆదేశాలతో ఆ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు.. చింతల్ బస్తీ మెయిన్ రోడ్డు నుంచి సదన్ కాలేజీ వరకు ఉన్న మ్యాన్‌హోళ్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించారు.

90 రోజుల కార్యచరణ ప్రణాళిక:

రోడ్లపై మురుగునీరు పొంగిపొర్లకుండా నివారించేందుకు అక్టోబర్ 2 నుంచి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ 90 రోజుల కార్యచరణ ప్రణాళిక చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మురుగునీటి లైన్లలో పేరుకుపోయిన పూడికను తొలగిస్తోంది.

పూడిక తీసిన పైప్‌లైన్ పొడవు	1395కి.మీ.లు
ప్రాంతాల సంఖ్య	11,101
పూడిక తీసిన మ్యాన్‌హోళ్ల సంఖ్య	1,07,000
కొత్త లైన్ల నిర్మాణానికి ప్రతిపాదన	11 కి.మీ.లు
వినియోగించిన వాహనాలు	144
తొలగించిన పూడిక	10105 సీయూఎం



విద్యార్థులకు రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు

- పాల్గొన్న టెక్నికల్ హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఇతర ప్రముఖులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా 33 జిల్లాలకు చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులకు రెన్యువల్ ఎనర్జీ రిసోర్సెస్ అనే అంశంపై రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలు గవర్నమెంట్ మోడల్ స్కూల్ నాంపల్లిలో నిర్వహించారు. మొత్తం 33 జిల్లాల నుంచి 91 మంది విద్యార్థులు హాజరై ఇంగ్లీష్ తెలుగు ఉర్దూ భాషల్లో వ్యాసరచన చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఒకటి రెండు మూడు, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లింగయ్య, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వెంకట నరసమ్మ, డీఈవో ఆర్.రోహిణి, నాంపల్లి డిప్యూటీ ఈవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఐవోఎస్ విశ్వనాథం గుప్తా పాల్గొన్నారు. విద్యార్థులకు అన్ని వసతులతో చక్కగా కార్యక్రమం నిర్వహించి వారికి పార్టిసిపేషన్ అప్రిసియేషన్ సర్టిఫికెట్స్, షీల్డ్‌లను అందజేశారు.

విజేతల వివరాలు ఇలా..

మొదటి బహుమతి సీహెచ్ వైష్ణవి మోడల్ స్కూల్ కందుకూరు, రంగారెడ్డి

రెండో బహుమతి ఈ.నరేందర్ జెడ్‌పీహెచ్ఎస్ కిష్టాపూర్ మంచిర్యాల

మూడో బహుమతి ఉషా అశ్విని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నారాయణపేట

కన్సోలేషన్ బహుమతులు పొందిన వారు : ఏ.జశ్విత పెద్దపల్లి జిల్లా, ఆర్.దీప్తి మేడ్చల్

మెట్రో రైల్ భవన్‌లో వైద్య శిబిరం

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైల్ మంగళవారం బేగంపేట్ లోని మెట్రో రైల్ భవన్ లో వైద్య శిబిరం నిర్వహించింది. హెచ్ఎంఆర్ఎల్ అండ్ హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. కిమ్స్- సన్ షైన్ హాస్పిటల్ బేగంపేట్ వైద్య బృందం సహకారంతో దీనిని నిర్వహించారు. మెట్రో రైల్ సంస్థ అధికారులు, సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దంత పరీక్షలు, కంటి పరీ క్షలు, సాధారణ వైద్య పరీక్షలను కిమ్స్- సన్ షైన్ హాస్పిటల్స్ వైద్యులు నిర్వహిం చారు. హెచ్ఎంఆర్ఎల్ సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE. RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO. 667 OF 2022

Between:
Kavali Jangaiah and others ...Plaintiffs
AND
A.Susheelamma & others ...Defendants

To,
R7.Thutur Sathaiah, S/o. Late Lingaiah. Aged about; 65 years, Occ; Agriculture, R/o. H. No. 2-49, Kothapally Village, Shankerpally Mandal, R.R District. T.S.
R14.Thuturu Venkataiah, S/o. Thuturu. Muthaiah, Aged about; 50 years, Occ; Agriculture,
R15.Thuturu Ananthamma, W/o. T.Venkataiah, Aged about; 51 yrs, Occ; Houshold,
R16.Thuturu Raju S/o. T.Venkataiah, Aged about; 29 yrs, Occ; Student,
R17.Thuturu Jyothi D/o. T.Venkataiah, Aged about; 30 yrs, Occ; Household, All the No. 14 to 17 are R/o.H.No.2-75, Kothapally Village, Shankerpally Mandal, Ranga Reddy District, T.S.
R19.M/s.IDBI Bank Limited, Off; Serilingampally Branch. At Serilingampally, R.R District.

NOTICE

Please take notice that the above named Plaintiffs have filed above said suit for Declaration of Title and Recovery of Possession and you were arrayed as Defendants No.7,14,15,16,17 & 19 in the above said Suit and that the said Suit is posted on 09-12-2024. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 09-12-2024 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar, Advocate,
Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Road, Hyderabad.
Cell:9246525650, 9345817952

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 69 OF 2018

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, Godavarikhani 2, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar. ...Disputant
VERSUS
GANDALA VENKATA RAMANA MURTHY & Others
1.GANDALA VENKATA RAMANA MURTHY, S/o: Venkata Subbaiah, Age: 49 yrs, Occ : S.B.H Branch Manager, R/o:H .No:Plot No: 405, MNK, Vittal Central Court Opportment, New Boyaguda, Secunderabad, Hyderabad.
2.TUSHAR KUMAR, S/o : Ashok Kumar Raj, Age : 27 yrs, Occ : SWO-A Area Hospital Branch,R/o :Q.No : T-9, Sharada Nagar, Godavarikhani,Mdl: Ramagundam Dist: Peddapalli.
3.TYAGI JITENDRA KUMAR, S/o : Bhola Paswan, Age :27 yrs, Occ : DECO SBH GDK, Head Cashier,R/o :Q. No : A-4/99, NTPC, PTS, Godavarikhani, Mdl: Ramagundam, Dist: Peddapalli.
4.ABDUL SHAFI, S/o: Sami, Age: 52 yrs, Occ : Safaikarmachari LRA-WB/PECON, SBH, GDK, R/o:H .No.12-4-59, Elkalapalligate FCI, Godavarikhani, Mdl: Ramagundam, Dist: Peddapalli.
5.VAJJA APPA RAO, S/o : Bala Gangadhar, Age:44yrs, Occ : Asst Manager SBH Ramagundam, R/o:H.No.5-6-82/A, Krishna Nagar, NTPC, Godavrikhani, Mdl: Ramagundam, Dist: Peddapalli. ....Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 09-12-2024 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE. RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
IA.No. 274 of 2022
in
O.S.NO. 667 OF 2022

Between:
Kavali Jangaiah and others ...Petitioners/Plaintiffs
AND
A.Susheelamma & others ...Respondents/Defendants

To,
R7.Thutur Sathaiah, S/o. Late Lingaiah. Aged about; 65 years, Occ; Agriculture, R/o. H. No. 2-49, Kothapally Village, Shankerpally Mandal, R.R District. T.S.
R14.Thuturu Venkataiah, S/o. Thuturu. Muthaiah, Aged about; 50 years, Occ; Agriculture,
R15.Thuturu Ananthamma, W/o. T.Venkataiah, Aged about; 51 yrs, Occ; Houshold,
R16.Thuturu Raju S/o. T.Venkataiah, Aged about; 29 yrs, Occ; Student,
R17.Thuturu Jyothi D/o. T.Venkataiah, Aged about; 30 yrs, Occ; Household, All the No. 14 to 17 are R/o.H.No.2-75, Kothapally Village, Shankerpally Mandal, Ranga Reddy District, T.S.
R19.M/s.IDBI Bank Limited, Off; Serilingampally Branch. At Serilingampally, R.R District.

NOTICE

Please take notice that the above named Petitioners/Plaintiffs have filed above said Interlocutory Application i.e. I.A. and you were arrayed as Respondents/Defendants No.7,14,15,16,17 & 19 in the above said I.A. and that the said I.A. is posted on 09-12-2024. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 09-12-2024 at 10.30 A.M either in person or through your Advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s.Suresh Shiv Sagar, Advocate,
Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Road, Hyderabad.
Cell:9246525650, 9345817952

IN THE COURT OF THE HON'BLE II ADDITONAL DISTRCIT AND SESSION JUDGE – CUM –II ADDITONAL MSJ – CUM – ADDITIONAL FAMILY COURT JUDGE MECHAL MALKAJIGI AT :: MEDCHAL
I.N. No. 823 of 2023
IN
O.S No. 728 of 2022

BETWEEN:-
Smt.Yella Gouramma, (Died) as per Lr's b ...Petitioner /Plaintiff
And
Smt.S.Bhagyamma, (Died as per Lr's Defendant No. 2 & 3) ...Respondents/Defendants

NOTICE

To
1.Sri.K.Satya Narayan Reddy, S/o. Late. Hari Mohan Reddy, Aged about: 69 years, Occ: Business, R/o. Flat No. 201, Saikirti Apartments, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
2. Sri Hashmukh Bhai M. Masrani, S/o. Late. Masukhlal, Aged about: 59 years, Occ: Business, R/o. C/o. Flat No. 201, SaiKirti Apartments, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.

Please take notice that, the above said Plaintiffs has filed a suit for Suit For Partition And Separate Possession And Injunction with regard to the suit schedule property and that in the said suit Petitioner/ Plaintiff have filed legal heir petition along with set Aside Abatement along with Section 5 of limitation act Petition vide I.A NO. 823 OF 2023 and that No 1 and 2 of you arrayed as respondent no 4 and 5 In The Said Petition, you are hereby directed to appear either in person or through your counsel to defend your case on 13-12-2024 at 10.30 a.m. in the court along with your material papers to defend your case. In failure, to appear before the Court in time either in person or through an Advocate matter shall be decided material available on record against you by the Hon'ble Court.

// BY ORDER OF THE HON'BLE COURT //
P. PRASHANT
B.SANTOSH SINGH, ADVOCATES
OFF AT: 4 TH FLOOR R -5 SIGNATRUE MALL IN PREMISES NO. 10-3-7/3, ASIF NAGAR ROAD MEHDIPATNAM HYDERABAD, 28, TELANGANA, INDIA, Cell: 9133090999

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE, AT L.B. NAGAR, R.R. DISTRICT
O.S.No.22 Of 2024

Between:
Smt Patibandla Vaidehi, S/o P.Naga Malleswara Rao, Aged about 47 yrs, occ House Wife, R/o H.No.1-12-9/5,JJ Nagar,Alwal,Secunderabad Presently residing at H.No.9, Manjunathat Layout, Devanahalli,Banglore. ...Plaintiff
And
Sri Mohammed qurram S/o Mohammed Mouzzam, Aged about 45 yrs, Occ Business, R/o H.No.10-3-67/1/2,Near Masjid E Azizia, Asif Nagar, Hyderabad,TS. ...Defendant

Please take notice that the above suit is filed for Declaration. The suit is posted on 17.12.2024 for the appearance of the above mentioned defendant either in person or through any advocate at about 10.30Am in the above mentioned court on the above said date or otherwise the matter will be decided on merits.

//By order of Court//
CH.Ravinder Rao
Advocate
H.No.283-1,Prashanthnagar, Vanasthalipuram Telangana-500070.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT AND SESSIONS JUDGE-CUM- FAMILY COURT, RANAGA REDDY DISTRICT AT: KUKATPALLY
O.S.NO.173 OF 2024

Between:
Smt.Akella Venkata Subba Lakshmi, W/o Late Akella Subbarao & Others ...Petitioners/Plaintiffs
AND
The Tahsildar and Others ...Respondents/Defendants

To
1.The Tahsildar, Ameenpur Mandal Office, Sanga Reddy District. Telangana State.
2. All concerned ...Defendants

NOTICE

Please take notice that the Plaintiffs has filed the above suit O.S number 173 by 2024 for declaration of legal heir of the deceased Akella Subbarao son of Late Akella Pedda Satyanarayana Murthy against the Defendants before the Hon'ble VI Addl District Court at Kukatpally. The Hon'ble Court was pleased to order for substituted service through this Nava Telangana news paper for the appearance of the above 2nd Defendant on 06/01/2025 at 10:30 A.M. If the set Defendants fails to appear before The Hon'ble Court on the above-said date and time, the matter will be decided in their absence as per law.

//By order of the Hon'ble Court //
J Naga Malleswari, G Venu Gopala Rao, Advocates
Flat No.401, Meenakshi Homes, Matrusri Nagar, Miyapur, Hyderabad-500 049.
Telangana State. Ph:9346473254

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-XII ADDL. JUDICIAL MEGISTRATE OF FIRST CLAS, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR
O.S.NO.478 OF 2024

Between:
1.Bontha Maria Rani, W/o: Gummadi Raja, R/o: 6-3-957 to 964, Kapadia Lane Somajiguda Hyderabad . Telangana .
2.Gummadi Merlin (Rep.by Mother) D/o: Gummadi Raja, Both R/o: 6-3-957 to 964, Kapadia Lane Somajiguda Hyderabad . Telangana . ... Plaintiffs 1&2
AND
1.The Tahsildhar, Bandla Guda Jagir , Gandipet Mandal Ranga Reddy District
2.Sub Register, SRO, Gandipet, Mandal, Ranga Reddy District
3.All Concerned ...Defendants

Whereas the Plaintiff namely Bontha Maria Rani,&Another, have filed the above OS case against, The Tahsildar, Bandla Guda Jagir , Gandipet Mandal,Ranga Reddy District& 2Others, The Hon'ble Court was pleased to order for publication vide order dated 28.11.2024, for Defendant No.3All concerned. Therefore, you are hereby directed to appear before the Hon'ble I Additional Junior Civil Judge-cum-XII Addl. Judicial Magistrate of First Class, Ranga Reddy Districtat Rajendranagar, Telangana. In person or by a pleader on 03.01.2025 at 10.30 A.M, otherwise the above case will be heard and determined on merits and in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s K R R Associates
K.Rajeshwar Rao
N.Pandarinath Yadav
K.Muralidhar
Advocates
Office # 8-3-222/12/A/9, Beside Madhuranagar, Metro Station, Yousufguda Road, Hyderabad-38.T.S

తేది : 03-12-2024
మహారాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, జడ్చర్ల
ఒ.ఎస్.నెం.26 / 2021
కుమారి సుమిత్ర మరియు ఇతరులు ... వాదులు
మరియు
కె.హనుమంతు @ హన్మియా మరియు ఇతరులు ... ప్రతివాదులు

నోటీసు

పై కేసులో వాదులు అయిన కుమారి సుమిత్ర మరియు ఇతరులు ప్రతివాదులైన కెతావత్ హనుమంతు @ హన్మియా మరియు ఇతరులపై పై కనబరచిన దావాను వేసి యున్నారు.ఇట్టి దావాలో ప్రతివాది నెం.6- కె.ఎల్.నారాయణ తండ్రి నారాయణ ధర్మన్నవయస్సు సుమారు 69 సం॥లు,వృత్తి వ్యవసాయము నివాసము ఉడిత్యాల గ్రామము,బాలానగర్ మండలము,మహబూబ్‌నగర్ జిల్లా మరియు ప్రతివాది నెం. 8-కె.సురేష్ తండ్రి నారాయణ ధర్మన్నవయస్సు సుమారు 52 సం॥లు,వృత్తి వ్యాపారము,నివాసము ఉడిత్యాల గ్రామము, బాలానగర్ మండలము.మహబూబ్‌నగర్ జిల్లా.ప్రస్తుతము ఇరువురి నివాసము హైదరాబాద్ గార్లకు కోర్టు ద్వారా సమన్లు మరియు నోటీసులు అందకపోవడము వలన కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా పై కనబరిచిన ప్రతివాదులు నెం.6 మరియు 8లకు తెలియజేయునది ఏమనగా పై కేసునందు తమరు ప్రత్యక్షముగా గాని, తమరు నియమించుకున్న న్యాయవాదుల ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ముందు తేది:19-12-2024 నాడు ఉదయము 10.30 గంటలకు హాజరు కావలసిందిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయనైనది.హాజరు కాని యెడల తదుపరి చర్యలు కోర్టు వారు తీసుకోగలరని ఇట్టి నోటీసు ద్వారా తెలియజేయనైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
B.PURUSHOTHAM RAO B.A.,LL.B.
5-2,Old Bazar,Stn.JADCHERLA Dist.Mahabubnagar-509 301
Cell : 9440981076

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT, RANAGA REDDY DISTRICT AT: KUKATPALLY
O.S. NO. 150 OF 2024

Between:
Smt.Tammineni Chandi Rani, W/o Late Sri Tammineni Anni Raju & Others ...Petitioners/Plaintiffs
AND
The Tahsildar and Others ...Respondents/Defendants

To,
1.The Tahsildar, Ameenpur Mandal Office, Sanga Reddy District. Telangana State.
2.All concerned .... Defendants

NOTICE

Please take notice that the Plaintiffs has filed the above suit O.S number 150 by 2024 for declaration of legal heir of the deceased Tammineni Anni Raju son of Late Tammineni Appa Rao against the Defendants before the Hon'ble VI Addl District Court at Kukatpally. The Hon'ble Court was pleased to order for substituted service through this Nava Telangana newspaper for the appearance of the above 2nd Defendant on 06/12/2024 at 10:30 A.M. If the set Defendants fails to appear before The Hon'ble Court on the above-said date and time, the matter will be decided in their absence as per law.

//By order of the Hon'ble Court//
J Naga Malleswari, G Venu Gopala Rao, Advocates
Flat No.401, Meenakshi Homes, Matrusri Nagar, Miyapur, Hyderabad-500 049.
Telangana State. Ph:9346473254

IN THE COURT OF THE HON'BLE ADDL.SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: IBRAHIMPATNAM
I.A.No.10 OF 2024
IN
O.S.No.1104 OF 2015

Between:
B.Ram Reddy ...Petitioner/Defendant No.4
AND
B.Shashi Shekar Reddy ...Respondent/Plaintiff
B.Chinna Pulla Reddy (Died) & others ...Respondents/ Defendants No.2, 3, 5 6 & 7

To
B.Shashi Sekhar Reddy S/o. B.Narasimha Reddy, Aged about 30 years, Occ: Business, R/o. H.No.17-1-391/v/7, Saraswathi Nagar, Saidabad, Hyderabad-59. ...Respondent/Plaintiff

Please take Notice that, the petitioner/defendant No.4 have filed the above I.A.seeking set-aside the forfeiture order Dated:19-04-2016 and permit the petitioner to file Written Statement in the Suit filed by you for declaration to declare the registered documents as null and void in respect of suit schedule property the said case is posted on 10-12-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 10-12-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //
D. VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9,Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075

IN THE COURT OF THE HON'BLE VI ADDI DISTRICT JUDGE, AT: KUKATPALLY, RANGA REDDY DIST
O.S.No.387 OF 2022

Between:
Smt.Sardar Begum ...Plaintiff
AND
Sri.B.Raghu & others ...Defendants

To
1.Sri.B.Raghu, S.Mallesh Aged about: 35 years, Occ: Business R/o.HMT Colony, Maktha Mahaboobpet. Miyapur. Hyderabad
2.Sri.Bheemaiah, S/o. Hanumaiah Aged about: 55 yrs, Occ: Business, R/o.HMT Colony, Maktha Mahaboobpet. Miyapur. Hyderabad

Take notice that the above said O.S.No.387 of 2022 for Declaration & Recovery of Possession against the defendants and the same was posted on 04-12-2024 for your appearance at 10:30 AM before the Hon'ble VI ADDI. DISTRICT JUDGE, at Kukatpally, Ranga Reddy District. If you fail to appear accordingly, the case will be heard and decided ex-party.

(BY ORDER OF THE COURT)
P.CHENGHURAMAIAH
HIGH COURT ADVOCATE
Office:G-1, Behind Sri Krishna Grand Hotel Balaji Nagar, Road.2, Near Miyapur'X Road, Hyd-500049, Cell:9391359017, 7095663481

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
E.P.NO.1101 OF 2022
IN
ABR/CE. NO. 268 OF 2021

Between:
M/s.SHRIRAM CHITS PVT LTD. (Himayath Nagar) Branch ...DECREE HOLDER
AND
Ch.Vinay Kumar & OTHERS ...JUDGMENT DEBTORS

TO
2.T.Anil Kumar, S/o T.Sathyanarayana, Aged 55 yrs, Occ: Assistant Engineer, EMP ID No: 2602479,O/o.Executive Engineer, 1 & CADD, Palamuru Ranga Reddy Lift IrrigationProject Jedcharla, Nagarkarnool Dist.
3.Mr.T.Sanjay Kumar, S/o T.Sathyanarayana, Aged 48years, Occ: Police Constable, P.C.No: 4327, EMP ID No: 2583555, O/o Sulthan Bazar Police station, Hyderabad. ...JDR.NO. 2 & 3

Please take notice that the above E.P. is filed for you for recovery of Rs. 6,62,839 /- (Rupees Six Lakhs Sixty Two Thousand Eight Hundred Thirty Nine Only) and the same posted to 23-12-2024 for your appearance in the Court at 10.30 A.M. if you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
Sri. M.Chandra Shekar
Sri.M.ShivaShekar, Advocates
H.No:11-3-664/191,Parsigutta, Secundrabad-500061.
Cell No. 9030676122

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: KUSHAIGUDA
I.A.No.502 OF 2024
IN
A.S.No.23 OF 2024

Between:
1.SRI NANAGIRI UDAY RAJ
2.SRI NANAGIRI VINAY RAJ ...Petitioners/Appellants/Plaintiffs
And
Sri E.Bala Krishna Goud (Died per LRs.R.No.1 to 3) and others ...Respondents/Respondents /Defendants

To,
E.BALA KRISHNA GOUD, S/o Late Narsimha Goud, (The D.No. 1 died per L.Rs., R.Nos. 1 to 3)
Respondent No.1.
SMT.E.KALAVATHI, W/o Late E.Bala Krishna Goud, aged about 60 years, Occ: Business.
Respondent No.2.
E.VAMSHIDHAR GOUD, S/o Late E.Balakrishna Goud, aged about 45 years, Occ: Business.
Respondent No.3. E.NAGARAJU GOUD, S/o Late E.Balakrishna Goud, aged about 42 years, Occ: Business. All R/o Flat No.302, in H.No.16-11-15/2, Wallnut Apartments, Saleem Nagar Colony, Malakpet, Hyderabad-36.

Take notice that aggrieved by the judgement and decree dated 23-01-2024 in O.S.No.1354 of 2024 passed by the Learned II Additional Senior Civil Judge, Medchal-Malkjajgiri District at Kushaiguda, the appellants have preferred the above AS No.23 of 2024 along with an Injunction petition vide I.A. No.502 of 2024. The notices sent to you in the above I.A. were returned unserved as you are evading to receive the same. The above I.A. No.502 of 2024 along with Appeal are posted to 24-12-2024 for your appearance at 10:30 a.m. in the said court. In default, the matter will be taken up, heard and decided exparte in your absence.

(By Order of the Court) Hold
N.AMARNATH,
Advocate
H.No.1-8-307, Baghlingampally, Chikkadpally, Hyderabad-500020 Ph. No.9849020247 Counsel for Petitioners/Appellants

IN THE COURT OF THE HON'BL VIIth JR. CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
OS No.326 OF 2024

Between :
State Bank of India Small & Medium Enterprises Centre (SMEC) Rep. by its Manager ...Plaintiff
And
P.Vinay Sing Valmiki. ...Defendant

To
P.Vinay Sing Valmiki S/o Narayan Singh H.No.23-4-45, 46,46/1, sultan shahi, Gowlipura Road, Hyderabad-500065.

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against you for Rs.3,16,463/- (Rupees Three Lakhs Sixteen Thousand Four Hundred and Sixty Three only) before the Hon'ble VIIth Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad. The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 10-12-2024 for your appearance. You have to appear before Hon'ble VIIth Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad. at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set exparte.

//By order of the Hon'ble Hon'ble VIIth Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad.//
M.P. SANJAY
Advocate for the Plaintiff
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad – 500 009 Ph : 040-29558473,
Cell : 8885625424

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DIST. JUDGE CUMFAMILY COURT AT SANGAREDDY
I.A. NO.388 OF 2024
IN
O.S.NO. 127 OF 2016

Between:
Dr.M.Vishnu Vardhan Reddy .... Petitioner/Plaintiff
AND
P.Kishore Kumar & others. .... Respondents/Defendants

To,
R1.P.Kishore Kumar S/o. Sanjeev, Aged 50 years, Occ: Business, R/o. H.No.3-6-518, Plot No.402, Sai Pragathi Towers,Himayath Nagar, Hyderabad.

NOTICE

Take notice that our client Dr.M.Vishnu Vardhan Reddy filed O.S. No. 127 of 2016 for Specific Performance of agreement of sale in respect of suit schedule properties situated at Potpally Village, Jharasangam Mandal, Sangareddy District before the Hon'ble IV Additional District Judge at Sangareddy. The said suit was dismissed for default, subsequently we filed above IA No.388 of 2024in OS No.127 of 2016 for restoration of the said suit. In the said IA the Hon'ble was pleased to pass an order for your appearance through paper publication. The said IA No.388 of 2024 in OS No.127 of 2016 is posted to 12.12.2014 for your appearance. On that day you may appear before Hon'bleIV Additional District Judge at Sangareddy by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
P.VEERA REDDY,
P.VISHNU VARDHAN REDDY
Advocates,
Sangareddy Town & Dist.
Cell : 8500863475/9704965889.

IN THE HON'BLE COURT OF SENIOR CIVIL JUDGE: RR DISTRICT:AT KUKATPALLY
I.A.No.825 OF 2024
IN
O.S.NO. 1199 OF 2021

BETWEEN:
Smt.Mettu Radhika, W/o.Sri M.Sreenivasa Reddy, A/a.41 yrs, Occ: Housewife, R/o.Flat no. 304, Siri Residency, Somajiguda, Hyderabad and others ...Plaintiffs
And
Sri N.Krishna Prakash and others
1.Sri N. Krishna Prakash,S/o. N.Basvalingam, A/a. 33 years, Occ: Business, R/o. H.No.3-78, Beside Employees Colony, Puppalguda, Rajendra nagar Mandal, R.R. District
6.Smt.K.P.Lalitha W/o. late K.K. David A/a 65yrs, Occ: Household, R/o.Flat No.G4, Block-A, Janapriya Apartments, Ramnagar Gundu, Vidyanagar, Hyderabad.
7.K.N.Janardhan Rao S/o.Subba Rao A/a 54 years,
8.Ms. D.Krishna Kumari, W/o. late Bapineedu, A/a 72 years, (Sl.No. 788 are R/o. Flat No.G2, Block No. A Perfect Towers, Miyapur, Hyderabad-500049) ...Respondent no.1, 6 to 8/ Defendants no.1, 6 to 8

Please take notice that my clients Mettu Radhika and seven others have filed IA No.825 of 2023 in O.S.No.1199 of 2024 on the file of Hon'ble Senior Civil Judge, R R District, At Kukutpally against Respondents/Defendants Take notice that the matter stands posted for appearance of you Respondent no.1,6 to 8/Defendant no. 1,6 to 8 on dated 20-12-2024 at 10.30 a.m. before the above referred court.

(BY ORDER OF THE COURT)
Sd/-
A.L.RAJU
M.B.LEELA MADHURI
#889, Level-III, Sanali Mall, Abids, Hyderabad-500001.
Cell No.9849004690

'ముగిసిన భూటాన్ ఇంటర్నేషనల్ స్టడీ టూర్'

● తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.నర్సింగరావు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నవంబర్ 28 నుండి డిసెంబర్ 3 వరకు ఇంటర్నేషనల్ స్టడీ టూర్ మొదటి సారి భూటాన్ లో నిర్వహించినట్లు తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నర్సింగరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టూర్‌లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. జ్ఞానం పెంపొందించుకునేందుకు ఇలాంటి టూర్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ టూర్ ముగించుకుని మంగళవారం హైదరాబాద్ నగరానికి చేరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి కె.హుస్సేన్ వల్లి, ఉపాధ్యక్షులు కె.వి.రమణమూర్తి, బి.దుర్గాప్రసాద్, సంయుక్త కార్యదర్శి జి.నాగరాజు, సీనియర్ సభ్యులు తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

ముస్లిం జనాభా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ అజీజ్ అన్నారు. ఎంపీజే రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ ఖాసింతో బీసీ కమిషన్ చైర్మెన్ జి.నిరంజన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సమాజం అత్యంత వెనుక బాటుతనంలో ఉన్నాయని జస్టిస్ సచార్ కమిటీ, సుధీర్ కమిషన్లు కూడా వెల్లడించాయన్నారు. వచ్చే సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానిక ఎన్నికల్లో ముస్లింలకు వారి జనాభా దామాషా ప్రకా రం రిజర్వేషన్లు వర్తింపజేసి అణగారిన ముస్లిం సమాజానికి న్యాయం చేయాలని కోరారు. సాను కూలంగా స్పందించిన చైర్మెన్ జి.నిరంజన్ ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని హామి ఇచ్చారని తెలిపారు.

సంక్షేమ పథకాలలో అమలులో తెలంగాణ మొదటి స్థానం



నవతెలంగాణ-అంబర్‌పేట

సంవత్సర కాలంలో సంక్షేమ పథకాలలో అమలులో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. మంగళవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని రుణమాఫీలో తెలంగాణ రికార్డ్ సాధించిందన్నారు. ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, ఉచిత సిలిండర్ రైతులకు రూ.500ల బోనస్ అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్నాయని బీసీల సంక్షేమ కోసం కుల గణన కూడా నిర్వ హిస్తుందని పది నెలల వ్యవధిలో 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు వివరించారు. విపక్ష పార్టీలు దుష్ప్రచారం ప్రభుత్వం పైన చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీమంత్ గిరి, తోలుపునూరి నరేష్ కుమార్ గౌడ్, జితేందర్ కురుమ, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారిది వీరమరణం

● గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ మెంబర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంత ఉద్యమించినా.. ఎన్ని పోరాటాలు చేసినా.. ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన రావట్లేదని తలచి.. తెలంగాణ తల్లికి తన అత్మార్పణంతోనైనా పాలకుల మనసుల్లో చలనం వస్తుందని భావించాడు. శ్రీకాంతాచారిది వీరమరణమని ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నామని గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ మెంబర్ పూరి గారి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

'వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తాం'

● దళిత జన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ యాదగిరి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు జరిగేంత వరకు తాము పోరాటం కొనసాగిస్తామని దళిత జన సమితి (డీజేఎస్) ప్రకటించింది. వర్గీకరణ కోసం గత మూడు దశాబ్దాలుగా మాదిగలు పోరాటాలు చేస్తున్నారని, సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు రాజ్యాంగ బద్దమైన తీర్పు ఇచ్చిందని సమితి నాయకులు తెలిపారు.మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ యాదగిరి, ప్రధాన కార్యదర్శి పి.చంద్రమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్ తదితరులు మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి ఎలాంటి జాప్యం చేయకుండా ఆమోదం తెలపాలని కోరారు. వర్గీకరణ అమలు జరిగితే మాదిగలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందుతారని చెప్పారు. వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు సభలు, సమావేశాలు, ధర్నాలు చేపట్టిన వర్గీకరణ అమలును అడ్డుకోలేరని, వర్గీకరణ జరిగితే మాల, మాదిగలు అన్నదమ్ములుగా కలిసి అభివృద్ధి ఫలాలను సాధించుకోవచ్చునని సూచించారు. మేధావులని చెప్పుకుంటున్న మాలలు, ఎమ్మెల్యే జి.వివేక్ వెంకటస్వామి తదితరులు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకించడం దుర్మార్గమన్నారు. ప్రయివేటు రంగంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి చొప్పరి బాలన్న, సహాయ కార్యదర్శి గంగాధర్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రాకేష్, నాయకులు అశోక్, సంపత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైజింగ్‌లో హైదరాబాద్..

మరింత అద్భుతంగా మారనున్న నగరం



నవతెలంగాణ-సిటీబ్యూరో

400 సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన హైదరాబాద్ బ్రాండ్ ఈమేజ్ మరింత పెరగనుంది. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం పరిధిలో రూ.5827 కోట్లతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులతో వాటర్‌బోర్డు, జీహెచ్‌ఎంసీ అభివృద్ధి కీలకంగా నిలువనున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలో హైసిటీ ఫేజ్-1లో రూ.3446 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయడంతో నగరం శరవేగంగా అభివృద్ధి చెందనుంది. రెయిన్ వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్లు, సుందరీకరణ పనులు, ప్రతి సర్కిల్‌లో శానిటేషన్ కార్మికులకు స్క్రీనింగ్‌తోపాటు రహదారులు, జంక్షన్ల సుందరీకరణకు చేస్తే నగరం మరింత అందంగా తయారుకానుంది. ఇప్పటికే రాష్ట్ర ఆదాయంలో 60 శాతం హైదరాబాద్, రంగారెడ్డి నుంచి వస్తుడడంతో తాజాగా చేపట్టిన అభివృద్ధితో మరిన్ని ఉపాధి అవకాశాలు, ఆదాయ వనరులు పెరగనున్నాయి. ప్రస్తుతం హైరైజ్ బిల్డింగ్స్ వచ్చాయి. దాదారు రూ.7వేల కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రరాజధాని హైదరాబాద్‌లో వివిధ అభివృద్ధి పనులు చేయడం, ఐటీ కారిడార్లు నిర్మించడంతో బడా కంపెనీలను మరింత ఆకర్షించనుంది. న్యూయార్క్, టోక్యో తరహాలో సమానంగా నగరాన్ని అభివృద్ధి చేస్తుండడంతో హైదరాబాద్ రైజింగ్‌లా దూసుకెళ్లనుంది. నగరంలో ఎస్‌టీపీలు, ఫ్లైఓవర్లు, నానాల అభివృద్ధి ఇలా అనేక చర్యలు తీసుకుంటుండడంతో హైదరాబాద్ మరింత అద్భుతంగా మారనుంది.

తీరనున్న కష్టాలు...

ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, కోల్‌కత్తా నగరాల ప్రజలు నీటికష్టాలు, ట్రాఫిక్ ఇబ్బదులతో పాటు కాలుష్యం, వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలో ఇలాంటి కష్టాల నుంచి బయటపడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం శుభపరిణామం. సిటీలో వరదనీరు నిలవకుండా వర్షపు నీటి సంరక్షణ, వరద నీటిని నియంత్రించే పనులకు రూ. 17 కోట్ల అంచనాలతో పనులు చేపట్టడంతో నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తీరనున్నాయి. రోడ్లపై వర్షం నీరు నిలువడంతో ట్రాఫిక్ జామ్‌లు, రోడ్డు ప్రమాదాలే కాకుండా గంటల తరబడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి కష్టాలకు ఇక చెక్‌పెట్టినట్లే. ఇక హైదరాబాద్ జల మండలి (హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) ఆధ్వర్యంలో నిర్మించిన మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్లు (సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు)తో సీవరేజ్ సమస్య తీరనుంది. ప్రపంచంతో పోటీ పడుతున్న హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ లాంటి మౌలిక వసతుల్ని మెరుగుపర్చడంతో ప్రపంచలోనే ఒక మంచి బ్రాండ్ సంపాదించుకోవచ్చు.

నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక జీవోను చేసి చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి

● తెలంగాణ నాయి బ్రహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ నాయి



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక జీవోను ఏర్పాటు చేసి చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ నాయి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మన వృత్తి- మన హక్కు' నాయి బ్రాహ్మణుల మహా సభను నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షులు రమేష్ నాయి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ పెట్టుబడి దారి వ్యవస్థ ద్వారా కటింగ్ షాపులను ఏర్పాటు చేసి నాయి బ్రాహ్మణుల ధరలను తగ్గించి పోటీకి రావడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇలాంటి షాపులు పెట్టడం వల్ల నాయి బ్రాహ్మణుల గిరాకీ తగ్గి వృత్తిని వదిలి కూలి నాలి చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జీవోను విడుదల చేసి నాయి బ్రాహ్మణులకు చేయూతనిచ్చి ఆదుకోవాలని కోరారు. కార్పొరేట్ సెలూన్లను నిర్మూలించాలన్నారు. సాంప్రదాయ కార్యక్రమాలు కార్పొరేట్ సంస్థలు చేస్తున్నాయని అని ప్రశ్నించారు. కార్పొరేట్ సెలూన్లను వెంటనే నిర్మూలించి నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారం యాదగిరి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరసింహ నాయి, కార్యదర్శి వెంకటేష్, యాదయ్య నాయి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు జెసి శేఖర్, దత్తు నాయి, రాకేష్ చేర్యాల తదితర నాయకులు పాల్గొన్నారు.

త్వరలో ఆటో సంఘాలతో చర్చలకు మంత్రి హామీ.. ఆటో బంద్ లేదు

● రవాణా శాఖ మంత్రి పొన్నంను కలసిన ఆటో ఐకాస బృందం



నవతెలంగాణ-ముషీరాబాద్

త్వరలో ఆటో సంఘాలతో చర్చలు జరుపుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీతో ఆటో సంఘాల బంద్ ను విరమిస్తున్నామని జాతీయ ప్రవేట్ ట్రాన్స్‌ఫోర్టు మజ్దూర్ మహాసంగ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో, ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ ఐకాస ప్రతినిధులు యం.డి హబీబ్, ఎన్‌టీపీడీయు నాయకులు ఏ.రవి, టీ.ఆర్.టీ.ఏ.కే.టీ.యు నాయకులు పల్లెల రవిలు మాట్లాడుతూ గత 9 నెలల క్రితం ఆటో సంఘాలతో చర్చలు జరిపి డ్రైవర్లకు ఇచ్చిన హామీలను మరిచారని ఇప్పటి వరకు మళ్ళీ ఆ ఊసు లేదని తెలంగాణ లో డ్రైవర్లు ఉపాధిలేక కొట్టుమిట్టాడుతున్నారన్నారు. దీనికి మంత్రి స్పందిస్తూ చర్చలు జరపటం ఆలస్యం అయిందని దానికి ఆటో బంద్ సరికాదని త్వరలోనే ఆటో, ప్రయివేట్ రవాణా సంఘాలతో చర్చలు జరుపుతామని అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో అండ్ టాక్సీ డ్రైవర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నందకిషోర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

'ఆటో బంద్ యధాతథం'

● రవాణా శాఖ మంత్రితో చర్చల అనంతరం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం

● తెలంగాణ ఆటో, క్యాబ్స్ డ్రైవర్స్ సంఘాల జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తమ జేఏసీ ప్రకటించినట్లుగానే ఈ నెల 7న ఆటో బంద్ నిర్వహిస్తామని, ఈ నెల 6న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలకు ఆహ్వానించారని, చర్చల అనంతరం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలంగాణ ఆటో, క్యాబ్స్ డ్రైవర్స్ సంఘాల జేఏసీ కన్వీనర్ (ఏఐటీయూసీ) బి.వెంకటేశం తెలిపారు.మంగళవారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ నేతలు పి.శ్రీకాంత్ (సీఐటీయూ), వి.మారయ్య (బీఆర్ టీయు), వి.ప్రవీణ్ (టీయుసీఐ), ఎ.సత్తిరెడ్డి (టీఏడీఎస్), ఎం.ఏ.సలీమ్ (యుటీఏడీడబ్ల్యూఏ), ఎండి.ఒమర్ ఖాన్, ఎం.కృష్ణ (ఏఐటీయూసీ)లతో కలిసి బి.వెంకటేశం మాట్లాడుతూ దీర్ఘ కాలికంగా పెండింగ్ లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. 7న రాష్ట్ర వ్యాప్త బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని, మంగళవారం ఆందోళనలో భాగంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలవడం జరిగిందని, ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిస్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర వ్యాప్త ఆటో బంద్ నేపథ్యంలో ఆటో సంఘాల జేఏసీతో 6న సచివాలయంలో చర్చలు జరపడానికి మంత్రి ఆహ్వానించి, ఆటో బంద్‌ను వాయిదా వేసుకోవాలని కోరడం జరిగిందని ఆయన చెప్పారు. మంత్రితో చర్చల అనంతరం సచివాలయం వద్ద తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని బి.వెంకటేశం తెలిపారు.

వివేకానంద నగర్ బస్తీ వాసులకు న్యాయం చేస్తాం



● జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మెన్ కిషోర్ మక్వాన

నవతెలంగాణ-ముషీరాబాద్

శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసులకు న్యాయం చేస్తామని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మెన్ కిషోర్ మక్వాన బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీకి చెందిన 19 దళిత కుటుంబాల ఇండ్లను కూల్చివేయడంతో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపి డా.కె.లక్ష్మణ్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ బాధితులతో కలిసి జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మెన్ కిషోర్ మక్వాన, మెంబర్ వడ్డేపల్లి రామ్ చెందర్‌తో చర్చించి సమస్య తీవ్రతను తెలియజేశారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు ఎం బి కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్ రావులు మాట్లాడుతూ మా ఇండ్లను కూల్చివేసి దాదాపు సంవత్సరం కావొస్తున్నాయి. ఇంతవరకు మాకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పునరావాసం కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మెన్, 19 మంది దళిత కుటుంబాలకు అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.



శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ బీఆర్‌టీయు ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ పూలే వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షులు నల్గొండ నరేందర్ స్వచ్ఛ ఆటో కార్మిక సంఘం నాయకులు నిమ్మల యాదగిరి, గోపాల్ చారి శంకర్ గౌడ్, వినోద్ చారి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

'ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డిని గెలిపించండి'

జలమండలి కార్మికులకు ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి పిలుపు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికుల హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడే ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డిని గెలిపించాలని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. జలమండలి గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల సందర్భంగా మంగళవారం నారాయణగూడలోని ఐఎన్‌టీయూసీ నగర కార్యాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ కరపత్రం (యూనియన్ గత చరిత్ర, కార్యక్రమాలు, సాధించిన విజయాలు) విడుదల చేశారు. ఈ సందర్భంగా జి.సంజీవరెడ్డి మాట్లాడుతూ హక్కులతో పాటు అన్ని రకాల శ్రామిక వర్గాలు ఉద్ధరించడం కోసమే ఐఎన్‌టీయూసీ పని చేస్తుందని, దశాబ్దాలుగా జలమండలిలో కార్మిక హక్కులను సాధించడంలో వారి సమస్యలను పరిష్కరించడంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ అగ్రస్థానంలో ఉందని, జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అనేక కార్మిక సంఘాలు విఫలమయ్యాయని, వేతనాలు పెంచడంలో గాని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఐఎన్‌టీయూసీ కంగారు యూనియన్ విజయమని తెలిపారు. త్వరలో జరగబోయే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో జలమండలి కార్మికులు తమ ఓటును కార్మిక పక్షపాతి మొగుళ్ళ రాజిరెడ్డికి వేసి ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ జండాలు ఎగురవేయాలని జి.సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్ర శేఖర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.సురేష్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.భూమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీకాంతాచారి ఆశయాలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది'

● రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

● అమరవీరుల త్యాగాలను కేసీఆర్ గౌరవించకపోవడం అన్యాయం

● రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

● యువత త్యాగాలతోనే రాష్ట్రం సాధ్యమైంది

● తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంతా చారి ఆశయాలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చు తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలం గాణ జన సమితి పార్టీ అనుబంధ యువజన విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో యువత పోషించిన పాత్రను గుర్తు చేస్తూ 'తెలంగాణ యూత్ డే' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పదేళ్లలో భర్తీ చేయని ఉద్యోగా లను ఏడాదిలో భర్తీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన వ్యక్తి శ్రీకాంతాచారి అని కొనియాడారు. తెలంగాణ నాతోనే వచ్చిందన్న కేసీఆర్ అభిప్రాయాలు పటాపంచలు కావాలన్నారు. తెలంగాణ డీఎన్‌ఏ ఉంటే కిషన్ రెడ్డి, ప్రధాని వ్యాఖ్యలను ఉప సంహరించుకోవాలని అడగాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను గౌరవించకపోవడం అన్యాయమన్నారు. తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ.ఎం.కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం యువత త్యాగాలతోనే సాధ్యమైంద న్నారు. వారి ఆశయా లు, ఆకాంక్షలు నెరవేర్చడం మన బాధ్యత అని, తెలంగాణ వస్తే ఉద్యో గాలు వస్తాయనే నమ్మకంతో యువత త్యాగాలు చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపించింద న్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ పితా మహుడిగా ప్రొ.కోదండరాం పేరొందారని కొనియాడారు. తెలంగాణ కోసం మంత్రి, ఎమ్మెల్యే పదవికి జూపల్లి రాజీనామా చేశారని గుర్తు చేశారు. యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సలీమ్ పాషా మాట్లాడుతూ మలిదశ ఉద్యమం లో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని గత నాలుగు ఏండ్లుగా 'తెలంగాణ యూత్ డే'గా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షులు మాసం పల్లి అరుణ్ కుమార్ ప్రవేశపెట్టిన తీర్మానాలు, అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి అయిన డిసెంబర్ 3వ తేదీని తెలంగాణ యూత్ డేగా ప్రకటించడం, స్కిల్ యూనివర్శిటీకి శ్రీకాంతా చారి పేరు పెట్టడం, ప్రైవేటు యూనివర్శిటీల లో రిజర్వేషన్లు అమలు చేయడం, జిల్లా కేంద్రాలలో స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేయడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడం, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్లు కల్పించడం వంటి తదితర తీర్మానాలను ఆమోదించారు.ఈ తీర్మానాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోయి వాటి అమలుకు కృషి చేస్తామని మంత్ర ులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువ జన, విద్యార్థి జన సమితి నాయకులు కొత్త రవి, ఏర్ర వీరన్న రవి నాయక్, పేరాల ప్రశాంత్, శేఖర్ యాదవ్, నరేందర్, మహమ్మద్ వసీమ్, డప్పు గోపి తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి'

● మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రొఫెసర్ కాశీం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని మాదిగ మేధావుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ ఆగస్టు 1న భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్లు జనాభా దమాషా ప్రకారం వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పును ఇచ్చిందన్నారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోరం గౌరవాధ్యక్షులు, ప్రొఫెసర్ కాశీం, అధ్యక్షులు డా.ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం సమకూరాలంటే వర్గీకరణ జరగవాల్సిందేనని న్యాయమూర్తులు అభిప్రాయ పడ్డారని, తీర్పుకు అనుకూలంగా రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మద్దతు ప్రకటించారని, అమలుకు కావాల్సిన చర్యలను వెంటనే ప్రారంభిస్తామని తెలిపారని గుర్తు చేశారు. దాని కోసం క్యాబినెట్ సబ్ కమిటీతో పాటు ఆ తర్వాత హైకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిషన్ వేశారన్నారు. వెంటనే నివేదికను తీసుకుని, వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో 2, 000 సంవత్సరాల నుంచి 2004 వరకు ఉమ్మడి రాష్ట్రంలో వర్గీకరణ అమలైందని, ఎందరో మాదిగ, మాదిగ ఉపకులాలు విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రయోజనం పొందారన్నారు. సామాజిక న్యాయం ఆ కాలంలోనే నెరవేరిందని, రాజ్యాంగంలో 341ఏ ఆర్టికల్ వర్గీకరణకు వ్యతిరేకం కాదని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. కనుక మాల మిత్రులు దీన్ని వ్యతిరేకిస్తూ సభలు పెట్టకుండా కలిసి రావాలని పిలుపునిచ్చారు.దళితుల మధ్య ఐక్యత రావాలంటే వర్గీకరణ జరగాలన్నారు. ఈ సమావేశంలో ఫోరం ముఖ్య సలహాదారులు పల్లెల వీరాస్వామి, ఉపాధ్యక్షులు ఎ.సాయిబాబా, కార్యదర్శి వశపాక నరసింహ, రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి

● పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు



నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థుల చావులకు కారణమవుతున్న నారాయణ, శ్రీ చైతన్య తదితర కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మంద నవీన్ అధ్యక్షతన రామ్ నగర్ చౌరస్తా విద్యార్థి తనుష్ మృతికి కారణమైన నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో అన్నోజిగూడ గ్రామంలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న తనీష్ అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. తనుష్ మృతి పైన అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల చావులకు నిలయాలుగా ఉన్న నారాయణ విద్యాసంస్థల్లో అనేక మంది విద్యార్థులు చనిపోతున్నారు ర్యాంకుల వేటలో నారాయణ యాజమాన్యం విద్యార్థులను అనేక రకాల మానసిక ఇబ్బందులకు గురిచేస్తూ ప్రత్యక్షంగా విద్యార్థుల చావులకు కారణమవుతున్నాయన్నారు. విద్యార్థులకు సరైన వసతులు కల్పించడంలో విఫలమయ్యారని తెలిపారు. మరణించిన తనిష్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కార్పోరేట్ విద్యాసంస్థల మరణాల పైన హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా సంస్థలు నారాయణ, చైతన్య తదితర విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో ఈ కార్పొరేట్ విద్య సంస్థలను రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా నాయకులు యశ్వంత్, ఝూన్సీ, రమేష్, శ్రీను, సందీప్, రామకృష్ణ గౌతం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చలి కాలం ఇలా ఉండాలి!

చలికాలం ఆహారపు అలవాట్లను మార్చుకుంటే ఈ కాలంలో ఎదురయ్యే సమస్యల నుంచి కాస్త ఉపశమనం లభిస్తుంది. అయితే చాలామంది చలి నుంచి తక్షణ ఉపశమనం కోసం టీ, కాఫీలు ఎక్కువగా తాగుతుంటారు. దీనివల్ల పొట్టలో అల్సర్ సమస్య తలెత్తుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇంకా ఏమేం తినాలి.. తినకూడదో చూద్దాం..

నీళ్లు తాగాలి

దాహం ఉన్నా, లేకపోయినా రోజులో కనీసం నాలుగు లీటర్ల నీటిని కొంచెం కొంచెంగా తీసుకోవాలి. అప్పుడే చర్మం తేమగా, ఎండిపోయినట్లు ఉండకుండా మెరుస్తూ ఉంటుంది.

మసాలా ఫుడ్ తగ్గించాలి

చలికాలం వచ్చిందంటే చాలా మంది కారం కారంగా, వేడిగా ఉన్న మసాలా ఫుడ్‌ను తింటూ ఉంటారు. అయితే ఇలా చేయడం వల్ల జీర్ణకోశానికి సంబంధించిన సమస్యలకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు.

జలుబు, దగ్గు నుంచి ఉపశమనం ఇలా..

తులసి ఆకుల్లో యాంటిబయాటిక్స్ ఎక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ నాలుగు ఆకులు నోట్లో పెట్టుకుని, నిదానంగా నమలడం వల్ల జలుబు, ఫ్లూ రావు. కడిగిన తులసి ఆకులను మరిగించిన నీళ్లలో వేసి తాగితే గొంతులో కఫం నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లంలోని గుణాలు రోగనిరోధక శక్తిని బల పరచేలా చేస్తాయి. జలుబు బారిన పడిన వారికి త్వరగా కోలుకోవడానికి అల్లం బాగా సహాయ పడుతుంది. గొంతు నొప్పితో బాధపడే వారు వేడి పాలలో గానీ, కషాయంలోగానీ అల్లం వేసుకుని తాగాలి.

పాయల్ కపాడియా... మహిళా ప్రధాన్యం గల చిత్ర నిర్మాతగా మంచి పేరు తెచ్చుకున్నారు. 2017లో ఆమె నిర్మించిన ఆఫ్టర్ నూన్ క్లౌడ్స్ 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన ఏకైక భారతీయ చిత్రంగా నిలిచింది. ఎ నైట్ ఆఫ్ నోయింగ్ నథింగ్ చిత్రానికి గాను 2021లో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రంగా గోల్డెన్ ఐ అవార్డు గెలుచుకుని మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాదు ఈ ఏడాది విడుదలైన ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్ అనే చిత్రం ద్వారా భారతీయ ప్రస్తుత రాజకీయాలు, ముంబయిలో మహిళా నర్సుల జీవితాలను చూపించి మరో సారి కేన్స్‌లో పోటీ పడుతున్న ఆమె ఓ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు మానవి పాఠకుల కోసం...



స్త్రీల అనుభవాలు అన్వేషించాను

ఓటీటీ వల్ల భారతీయ సినీ పరిశ్రమ ఎలాంటి మార్పులకు దారితీసింది?

నేను చెప్పబోయేది వివాదాస్పదంగా అనిపించవచ్చు. భారతీయ సినిమా అభివృద్ధి చెందుతోంది. అయితే అంతర్జాతీయ స్థాయిలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఒకటీ అర అవార్డులు గెలుచుకున్నంత మాత్రానా మనం గొప్పగా ఉన్నామని చెప్పలేను. కొన్నిసార్లు అంతర్జాతీయ ఉత్సవాలు మన చిత్రాలను అర్థం చేసుకోలేవు. కేన్స్‌లో ఉండగలిగేందుకు నాకు సంతోషమే. కానీ మన సొంత దేశంలోనే మనకు బలమైన వ్యవస్థ ఉంది. మన ప్రేక్షకుల గురించి ఆలోచించాలి. మన భారతీయ సినిమాల్లో వైవిధ్యం గురించి సంతోషించాలి. ఉదాహరణకు కేరళలో ప్రతి జిల్లాలో ఫిల్మ్ ఫెస్టివల్స్ జరుగుతాయి. మా మహారాష్ట్రలో కూడా జరుపుతారు. భారతదేశంలో మనం చేసే సినిమాలన్నింటికీ ప్రేక్షకులు ఉన్నారు. ఫిల్మ్ మేకింగ్ మరింత అందుబాటులోకి వస్తోంది. మహిళా చిత్రనిర్మాతలను కూడా మనం ఎక్కువ మందిని చూస్తున్నాం. అస్సాంకి చెందిన రీమా దాస్ లాంటి వారికి సినిమాకు సంబంధించిన అన్ని విషయాపై అవగాహన ఉంది. ఆమె షూట్‌తో పాటు ఎడిట్ కూడా చేస్తుంది. మన చిత్రనిర్మాతల్లో ఎంత వైవిధ్యం ఉంటే, మన సినిమా ఆటోమేటిక్‌గా మరింత ఆసక్తికరంగా మారుతుంది.

నర్సుల గురించి సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చింది?

ఎఫ్‌టీఐఐ విద్యార్థిగా నేను షార్ట్ ఫిల్మ్ తీయాల్సి వచ్చింది. ఆ సమయంలో ముంబైలో పని చేయడానికి వచ్చే మహిళగా ఎలా ఉంటుందో నాకు ఆసక్తి కలిగింది. నేను కొంతమంది నర్సులతో మాట్లాడాను. ఎందుకంటే నా వ్యక్తిగత జీవితంలో కేరళ నుండి వచ్చిన నర్సులు నన్ను చుట్టుముట్టారు. మా నాన్న ఆసుపత్రిలో ఉన్నారు. నేను లోతుగా పరిశీలించినపుడు ఇది నా స్టూడెంట్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు, సుదీర్ఘమైన చిత్రం కావాలని నాకు అనిపించింది. అందుకే పక్కన పెట్టాను. అయితే అప్పట్లో అను పాత్ర కోసం సంప్రదించాను. సమయం గడిచేకొద్దీ ముంబై, దాని వైరుధ్యాలు ప్రాజెక్ట్‌లోకి ప్రవేశించాయి. మహమ్మారి సమయంలో ప్రజలు తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లేందుకు ముంబై విడిచిపెట్టి పోతున్నారు. ఇది కూడా ప్రభావితమైంది. డబ్బు సమకూర్చుకునేందుకు చాలా సమయం పట్టింది. నాకు మలయాళం రాదు. దాంతో ప్రీ-ప్రొడక్షన్‌కి ఏడాది పట్టింది. నా స్నేహితుడు, సహోద్యోగి రాబిన్ జాయ్ డైలాగ్స్ రాయడంలో నాతో కలిసి పని చేశాడు. ఆ తర్వాత దివ్యతో కలిసి పని చేశాం. ఇది నా మొదటి సినిమా కాబట్టి ప్రిపరేషన్ నాకు చాలా ముఖ్యం.



నగరంలో వలసదారుల అనుభవాలను పరిశీలిస్తున్నప్పుడు మలయాళీ నర్సులపై ఎందుకు దృష్టి పెట్టారు?

హాస్పిటల్‌లో కొంతమంది ఆడవాళ్లతో నాకు మంచి స్నేహం ఏర్పడింది. మా వ్యక్తిగత జీవితం గురించి చర్చించుకున్నాం. కుటుంబాలకు దూరంగా ఉంటున్నారు. ఇంటి నుండి దూరంగా ఉంటున్న ఈ స్త్రీలకు అనేక మానసిక కల్లోలాలు ఉన్నాయి. సినిమాలోని పాత్రల ద్వారా అనేక సంక్లిష్టతలను, వివిధ స్త్రీల అనుభవాలను అన్వేషించగలనని భావించాను.

రాబిన్, దివ్య, కనీ మీకు ఎలా సహాయపడ్డారు?

వాళ్లు చాలా, చాలా, చాలా సహాయం చేసారు. కేరళలో కూడా అనేక విభిన్న కమ్యూనిటీలు, వివిధ యాసలు, మాండలికాలు, స్వరాలు, ఆహారాలు ఉన్నాయని తెలుసుకున్నాను. నేను ఆంధ్ర ప్రదేశ్‌లో పెరిగాను. చాలా మంది మలయాళీ, తమిళ్ క్లాస్‌మేట్స్ ఉన్నారు. ఎఫ్‌టిఐఐలో కూడా మూడింట ఒక వంతు మంది విద్యార్థులు మలయాళీలు, మూడో వంతు మంది బెంగాలీలు. కాబట్టి అనివార్యంగా ఓనం జరుపుకునేవాళ్లం. మాకు మల్లు క్యాంటీన్ కూడా ఉంది. జాన్ అబ్రహం, ఇతర దర్శకుల చిత్రాలను చూశాము. చాలా మంది టెక్నీషియన్లు మలయాళీలు. ఇలా మంది సహకరించారు.

తన పాత్రలో దివ్య ఎలా నటించింది?

నేను దివ్యను అరియిప్పు (2022)లో చూశాను. ఇందులో ఆమె మరింత పరిణతి చెందిన పాత్రను పోషిస్తోంది. కాబట్టి నేను ఆమెను పెద్ద నర్సు ప్రభగా నటింపజేయాలనుకున్నాను. ఆడిషన్ కోసం ముంబైకి పిలిచాను. ఆమె ఎంతో చురుగ్గా కనిపించింది. ఆమె కంటే అను చిన్నది. కాబట్టి దివ్య ఈ పాత్రకు కచ్చితంగా సరిపోతుందనే నమ్మకం వచ్చింది. వాస్తవానికి ప్రభ, అను ఇద్దరూ కేరళకు చెందినవారు. ప్రభ సంప్రదాయవాదానికి భిన్నంగా అను స్వేచ్ఛగా ఉంటుంది. మలయాళ సినిమాలో సెక్స్, ముద్దులు మనకు చూపించవు. దివ్య ఆ ఇండస్ట్రీకి చెందినది కాబట్టి ప్రేమ సీన్‌తో ఆమెను కంఫర్టబుల్‌గా మార్చాల్సి వచ్చింది.

దేశంలో మతపరమైన చర్చలు జరుగుతున్నపుడు మీరు సినిమాలో గణేష్ వేడుకలను చూపించారు. ఎందుకలా..?

ముంబయి ఒకప్పుడు యూనియన్ల, నిరసనల నగరంగా ఉండేది. అదంతా ఇప్పుడు మారిపోయింది. ప్రజలు గుంపులుగా బయటకు వచ్చే ఏకైక సందర్భం మతపరమైన ఊరేగింపు మాత్రమే. చివరకు కాలేజీల్లో కూడా ఇకపై యూనియన్లు ఉండకపోవచ్చు. 80ల తర్వాత ఈ విధమైన మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో ముంబయి ఎప్పుడూ ఇలా ఉండేది కాదు. డబ్బు ఇలా మారడానికి కారణమైంది.
నన్ను ఇది నిరాశపరిచింది. సినిమాలో నేను బయటకు తీసుకురావాలనుకున్న విషయాలలో ఇది కూడా ఒకటి.
చాలా మంది ప్రజలు బయటకు వచ్చి ఆనందించే ప్రదేశమైన గణపతి పండుగతో నేను దీన్ని చేయగలనని భావించాను. నా గత చిత్రంలో కూడా దసరా పండుగను చూపించాను.

కేన్స్ తర్వాత మీరు చర్చనీయాంశంగా ఉండటం, ఇంటర్వ్యూలు ఇవ్వడం ఎలా అనిపిస్తుంది?

నేను చర్చనీయాంశం అవ్వడం ఇష్టం లేదు. కానీ సినిమా జర్నలిస్టులు చాలా సినిమాలను చూస్తారు. కాబట్టి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జర్నలిస్టులు ఈ చిత్రానికి ఎలా స్పందిస్తారో చూడటం నాకు చాలా ఇష్టం.

స్త్రీల ప్రాధాన్యం కలిగిన చిత్రాలు మాత్రమే మీరెందుకు తీస్తారు?

మగ జర్నలిస్టులు నన్ను 'మహిళలు, స్త్రీల స్నేహం గురించి మాత్రమే మీరు ఎందుకు సినిమా తీశారు?' అని అడిగారు. దానికి నేను గై రిచీని మీరు వజ్రాల కోసం పోరాడే పురుషులతోనే ఎందుకు సినిమా తీశారు అని అడగరు, అలాంటప్పుడు నన్నెందుకు అడుగుతున్నారు? అని సమాధానం చెప్పాను. మహిళలతో సినిమా తీయడం చాలా ప్రత్యేకం అని జనాలు అనుకుంటున్నారు. కానీ నేను బాధ్యత అనుకుంటున్నాను.



దమ్ముకు జీఎస్టీ పొగ!

న్యూఢిల్లీ : దేశంలో సిగరేట్లు, పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని మరింత తగ్గించడానికి వాటిపై భారీగా పన్నులు మోపాలని జీఎస్టీ కౌన్సిల్ భావిస్తోంది. పన్నురేట్ల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రస్తుతం వీటిపై విధిస్తున్న జీఎస్టీని 28 శాతం నుంచి 35 శాతానికి పెంచాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరీ అధ్యక్షతన సమావేశమైన మంత్రుల బృందం నిర్ణయం తీసుకుంది. దీనిపై డిసెంబర్ 21న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అదే విధంగా దుస్తులపై పన్ను రేట్లను సవరించాలని మంత్రుల బృందం ప్రతిపాదించింది. రూ.1500 వరకు రెడీమేడ్ దుస్తులపై 5 శాతం, రూ.1500- 10,000 మధ్య 18 శాతం, రూ.10,000 పైబడిన దుస్తులపై 28 శాతం జీఎస్టీ విధించాలని భావించారు. కొత్తగా 148 ఉత్పత్తులపై పన్ను విధించాలని ప్రతిపాదించగా.. వీటిపై జీఎస్టీ కౌన్సిల్‌లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం జీఎస్టీ పన్నుల్లో నాలుగు శ్లాబులు ఉండగా.. కొత్తగా 35 శాతం రేటును కూడా చేర్చాలని జీఓఎం సూచించింది.

కొత్త శ్లాబులో పొగాకు, సంబంధిత ఉత్పత్తులతోపాటు శీతలపానియాలు చేర్చాలని పేర్కొంది. ప్రస్తుతం 5, 12, 18,28 శాతం రేట్లలో పన్నులు అమల్లో ఉన్నాయి. లగ్జరీ ఉత్పత్తులైన కార్లు, వాషింగ్ మెషిన్లు, పొగాకు ఉత్పత్తులు 28 శాతం శ్లాబులో ఉన్నాయి. సిగరెట్‌లు, పొగాకు, సంబంధిత ఉత్పత్తులు, శీతల పానీయాలపై జీఎస్టీ పెంచనున్నారనే సంకేతాలు మంగళవారం ఆయా రంగాలకు చెందిన పలు షేర్లు మిశ్రమంగా నమోదయ్యాయి. ఐటీసీ షేర్లు ఓ దశలో మూడు శాతం నష్టపోగా.. తుదకు 0.97 శాతం తగ్గుదలతో రూ.472.55 వద్ద ముగిసింది. వీఎస్‌టీ ఇండస్ట్రీస్ షేర్ ఉదయం 2.27 శాతం నష్టపోగా.. తుదకు పుంజుకుని 0.71 శాతం లాభంతో రూ.327.85 వద్ద ముగిసింది. వరుణ్ బేవరేజెస్ కంపెనీ షేరు ఇంట్రాడేలో 5.18 శాతం నష్టపోగా.. తుదకు 1.67 శాతం నష్టంతో రూ.621.70 వద్ద ముగిసింది. మరోవైపు వరుసగా మూడో రోజూ దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 598 పాయింట్లు లాభపడి 80,846కు చేరింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 181 పాయింట్లు పెరిగి 24,457 వద్ద ముగిసింది.

బందీలను తక్షణమే విడుదల చేయాలి

న్యూయార్క్ : గాజాలో హమాస్ చెరలో వున్న ఇజ్రాయిల్ బందీలను తక్షణమే విడుదల చేయాలని అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్ డిమాండ్ చేశారు. తాను ప్రమాణ స్వీకారం చేసేలోగా వారిని విడుదల చేయకపోతే నరకం చూపిస్తానని హెచ్చరించారు. తాను అధ్యక్షుడిగా ప్రమాణం చేసే జనవరి 20వ తేదీ లోగా బందీలను విడుదల చేయని పక్షంలో ఇక అక్కడ (మధ్య ప్రాచ్యంలో) నరకమేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ఇజ్రాయిలీలను బందీలుగా చేయడానికి ఎవరైతే బాధ్యులో వారు కచ్చితంగా మిగిలిన వారికన్నా దెబ్బ తింటారన్నారు. ఈ హెచ్చరికలు చూస్తుంటే గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో ఇకపై అమెరికా మిలటరీ ప్రత్యక్ష ప్రమేయం వుంటుందా అన్న అనుమానం తలెత్తుతోంది. కానీ దీనిపై వెంటనే స్పష్టత రాలేదు. ఆయన అధికారం చేపట్టే సమయానికి గాజాలోకాల్పుల విరమణ జరగగలదని మిత్రపక్షాలు ఆశిస్తున్నాయి. దీనిపై వ్యాఖ్యానించడానికి ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయం తిరస్కరించింది. కానీ ట్రంప్ వ్యాఖ్యలను ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఇజాక్ హెర్జోగ్ స్వాగతించారు. బందీలందరూ తిరిగి వారి ఇళ్లకు చేరే క్షణం కోసం తామంతా ఆతృతగా ఎదురుచూస్తున్నామన్నారు. అమెరికా, ఇజ్రాయిల్‌ల్లో ద్వంద్వ పౌరసత్వం కలిగిన ఒమర్ న్యూట్రా మృతి చెందాడని ఇజ్రాయిల్ ప్రభుత్వం ధృవీకరించిన గంటల వ్యవధిలోనే ట్రంప్ హెచ్చరిక వెలువడింది. ఒమర్ న్యూట్రా మృతదేహం ఇంకా హమాస్ అదుపులోనే వుందని భావిస్తున్నారు. తమ విడుదల కోసం ట్రంప్ కృషి చేయాలని అంతకు కొన్ని రోజుల ముందే హమాస్ చెరలో వున్న మరో బందీ ఎడాన్ అలెగ్జాండర్ విజ్ఞప్తి చేశారు.

రైతులపై ఖాకీ జులుం

(మొదటిపేజీ తరువాయి)

పూనుకున్నారు. మహిళలతో సహా దాదాపు 200 మందిని నిర్దాక్షిణ్యంగా కొట్టి జైల్లో పెట్టారు. వీరిలో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని అఖిల భారత కిసాన్ సభ నేత పుష్పేందర్ త్యాగి అన్నారు. సోమవారం రాత్రి ప్రదర్శన చేసిన గ్రేటర్ నోయిడాతో సహా పలు ప్రాంతాల రైతులు తాత్కాలికంగా తమ ఇండ్లకు తిరిగి వెళ్లడంతో పెద్ద సంఖ్యలో పోలీసులు నిరసన కేంద్రాన్ని మోహరించి ప్రతాపం చూపారు. గాయపడిన మహిళలకు తగిన చికిత్స అందించకుండా జైలులో పెట్టారు. దీంతో పాటు ఆలిండియా కిసాన్ సభ గ్రేటర్ నోయిడా జిల్లా ఉపాధ్యక్షుడు గాబ్రి ముఖ్యను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. పోలీసులు ఎలాంటి విధివిధానాలు పాటించకుండా దాడికి యత్నించారు. గౌతంబుద్ధానగర్ గ్రామాల్లో నేతలను గృహనిర్బంధం చేశారు. గ్రామాల్లో రైతులను బెదిరిస్తున్న పోలీసులు, ఆందోళన కేంద్రానికి రైతులు రాకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆందోళన కేంద్రం వద్దకు చేరుకోవాలని రైతులు నిర్ణయించారు.

విజయం సాధించే వరకు పోరాటం

పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తూ విజయం సాధించే వరకు పోరాడతామని, ఆదిత్యనాథ్ బెదిరింపులకు తలొగ్గబోమని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ప్రకటించింది. శాంతియుతంగా నిరసన తెలిపే రాజ్యాంగ హక్కును ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిరాకరించిందని, ఇందులో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలని ఎస్కేఎం కోరింది. పోలీసులను ఉపయోగించి ఆందోళనను అణచివేసేందుకు యోగి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.

సోమవారం సాయంత్రం రెవెన్యూ, పోలీసు అధికారులతో చేసుకున్న ఒప్పందాన్ని బాహాటంగా ఉల్లంఘించిందని ధ్వజమెత్తింది. ఏడు రోజుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా వచ్చి చర్చలు జరుపుతారని హామీ ఇచ్చారని, అంబేద్కర్ పార్కుకు తరలివెళ్లిన రైతులపై పోలీసులు దాడులు చేస్తున్నారని విమర్శించింది. అంతిమ విజయం వరకు రైతులు ఐక్యంగా నిలబడతారని ఎస్కేఎం ఒక ప్రకటనలో తెలిపింది.

వెంటనే విడుదల చేయాలి

ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) కూడా బీజేపీ ప్రభుత్వాన్ని రైతులు కదిలించారని ఈ పోలీసుల చర్య ద్వారా స్పష్టమైందని పేర్కొంది. ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజ్జూకృష్ణన్ ప్రకటన విడుదల చేశారు. అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా వెంటనే విడుదల చేయాలని, రైతులతో చర్చల తేదీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పోలీసుల చర్య, అరెస్టులను ఖండించారు. ఇలాంటి బెదిరింపు వ్యూహాలు రైతులను పోరాడకుండా అడ్డుకోబోవని హెచ్చరించారు. ఏఐకేఎస్‌తో పాటు ఇతర సంఘాలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని, నిజమైన డిమాండ్‌లన్నీ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

ఫోన్ ట్యాపింగ్‌లో ఎమ్మెల్యే హరీశ్‌రావుపై కేసు

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుపై, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మంగళవారం సిద్దిపేటకు చెందిన గడగోని చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్ రావుతో పాటు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై ఆయన ఫిర్యాదు చేశారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హరీశ్ రావు, రాధా కిషన్ రావు ఆదేశాలతో తన ఫోన్ ట్యాప్ చేశారని చక్రధర్ గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాక, తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, తన కుటుంబ సభ్యులను బెదిరించారని వివరించారు. కాగా, పోలీసులు హరీశ్‌రావు, రాధాకిషన్ రావుపై 120 (బీ), 386, 409, ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. గడగోని చక్రధర్ గౌడ్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ తరుపున పోటీ చేశారు. ప్రస్తుతం ఆయన బీజేపీ పార్టీలో ఉన్నారు. గతంలో చక్రధర్‌గౌడ్‌పై అనేక ఆరోపణలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ నేతలు అంటున్నారు.

హరీశ్‌రావును అరెస్టు చేయాలి : చక్రధర్ గౌడ్

తన ఫోన్ ట్యాపింగ్ చేశారని ఎమ్మెల్యే హరీశ్‌రావుపై ఫిర్యాదు చేసిన చక్రధర్ గౌడ్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతేడాది మార్చిలో రైతు కుటుంబాలకు తాను లక్ష రూపాయల చొప్పున నగదును పంపిణీ చేశానని, ఆ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర రాజకీయ నేతలను ఆహ్వానించలేదని తెలిపారు. అయితే తనకు మంచి పేరు వస్తుందనే అక్కసుతో స్థానిక ఎమ్మెల్యే, అప్పటి మంత్రి హరీశ్ రావు తనపై కక్ష పెంచుకున్నారని ఆరోపించారు. అలాగే, ఓ అగ్గిపెట్టెల పరిశ్రమను ప్రారంభిస్తే దానికి అనుమతులు లేవని అరెస్టు చేయించి జైలుకు పంపారని అన్నారు. జైలు నుంచి పది రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాయని, అప్పటి నుంచి గుర్తు తెలియని ఫోన్ నెంబర్ల నుంచి తనను చంపేస్తామని మెసేజ్‌లు వచ్చాయని తెలిపారు. ఈ ఏడాది మార్చిలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ సమక్షంలో తాను బీజేపీలో చేరానని, అయితే పంజాగుట్టలోని తన కార్యాలయంలో మఫ్టీలో వచ్చిన పోలీసులు సోదాలు నిర్వహించారని, తనను కస్టడీలోకి తీసుకుని టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు ఎదుట హాజరుపర్చారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు తనపై ఆగ్రహంగా ఉన్నారని, వెంటనే బీఆర్ఎస్ పార్టీలో చేరాలని రాధాకిషన్ రావు తనను ఒత్తిడి చేసినట్టు చెప్పారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మధ్యాహ్న భోజన కార్మికులను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు చొప్పున 12 నెలల పాటు ఇవ్వాలని, సామాజిక భద్రత, పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని హస్తినలో కదం తొక్కారు. మిడ్ డే మీల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా-ఎండీఎండబ్ల్యూఎఫ్ఐ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం వేలాది మంది మధ్యాహ్న భోజన కార్మికులు పార్లమెంట్ మార్చ్ నిర్వహించారు. ప్లకార్డులు చేబూని నినాదాలతో గొంతెత్తారు. సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా కార్మిక-కర్షక ఉమ్మడి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్రాల్లో పోరాటాన్ని ఉధృతం చేయాలని ర్యాలీ పిలుపునిచ్చింది. ఫెడరేషన్ అధ్యక్షురాలు కృష్ణరాయ్ ఛటర్జీ, కోశాధికారి హిమీ ఠాకూర్ అధ్యక్షతన జరిగిన ఈ మార్చ్‌ను సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ప్రారంభించారు. పార్లమెంట్ మార్చ్‌లో 14 రాష్ట్రాలకు చెందిన వేలాది మంది మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తపన్ సేన్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులను క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏండ్ల తరబడి పని చేస్తున్నప్పటికీ వేతనాలు పెంచటం లేదని, ఉద్యోగులుగా గుర్తించటం లేదని విమర్శించారు. కనీసం పెన్షన్ సదుపాయం కూడా లేదని, ఎటువంటి సామాజిక భద్రత లేకుండా మధ్యాహ్న భోజన కార్మికులు పని చేస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తోందని ధ్వజమెత్తారు. కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలను మార్చేందుకు ఉమ్మడి పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ కార్యదర్శి ఎఆర్ సింధూ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాటాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపు ఇచ్చారు. రాష్ట్రస్థాయిలో అద్భుతమైన పోరాటాలు చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మాలిని మేస్త్రా మాట్లాడుతూ ఇప్పటి వరకు సమాఖ్య చేసిన పోరాటాలు, సాధించిన డిమాండ్ల సమస్యలు, చార్టర్‌ను వివరించారు. దేశవ్యాప్తంగా స్కీమ్ వర్కర్ల ఉద్యమాన్ని ఐక్యతను క్షేత్ర స్థాయి వరకు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు జై భగవాన్, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ఆశాశర్మ (ఐద్వా), సురేఖ (ఎడబ్ల్యుఎఫ్ఎఫ్ఐ) తదితర ప్రజా సంఘాల నేతలు సంఘీభావం, మద్దతు తెలిపారు. ఈ మార్చ్‌లో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు జై భగవాన్, వివిధ రాష్ట్రాలకు చెందిన నాయకులు డి. రమాదేవి (ఏపీ), స్వప్న (తెలంగాణ), బయాస్ ప్రసాద్ యాదవ్ (బీహార్), కేవీ దేవి (కేరళ), సునీల్ నాటి (బెంగాల్), సర్బతి (హర్యానా), ఎబి పాటిల్ (మహారాష్ట్ర), జగత్ రామ్ (హిమాచల్‌ప్రదేశ్), సిద్ధమ్మ (కర్నాటక), ఖీరామణి మొహంత (ఒడిశా), సంజయ్ సింగ్ (యూపీ), అనిత (జార్ఖండ్), సరోజ్ (పంజాబ్), అమృతలాల్ (రాజస్థాన్) పాల్గొన్నారు.

పార్కులో అక్రమ నిర్మాణంపై బుల్డోజర్

(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించినా నేరుగా తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఇదిలా ఉండగా, ఫిర్యాదు చేసిన రెండు రోజుల్లోనే అధికారులు చర్యలు తీసుకొని, పార్కు స్థలాన్ని కాపాడినందుకు వెంకటేశ్వర కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ లబ్ది

(మొదటిపేజీ తరువాయి)

రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. 53,250 ఉద్యోగాలు భర్తీ చేశాం. విద్యార్థుల మెస్ చార్జీలు 150-200శాతం పెంచాం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిరంతరం శ్రమిస్తోంది.

తరుగు లేదు.. రూ.500 బోనస్

గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నది. నాడు ధాన్యం కొనుగోళ్లలో క్వింటాకు 8,9 కేజీల తరుగు తీస్తే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 8వేల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎలాంటి తరుగు లేకుండా కొనుగోళ్లు జరుపుతున్నాం. క్వింటాకు రూ.500 బోనస్ కూడా ఇస్తున్నాం. రాష్ట్రంలో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తే 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చాం. సంక్రాంతి తర్వాత రైతుభరోసా కూడా విడుదల చేస్తాం.

యాప్ ద్వారా ఇందిరమ్మ ఇండ్లు

గత ప్రభుత్వం పదేండ్లలో ఒక్క ఇల్లూ ఇవ్వలేదు. తమ ప్రభుత్వం కుల, మత, వర్గ రహితంగా పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా యాప్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతాం. 5వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఈ యాప్‌ను ఓపెన్ చేస్తున్నాం. పది, పదిహేను రోజుల్లోనే అర్హులైన పేదవాళ్లను ఎంపిక చేసి రూ.5 లక్షల లబ్ది చేకూరుస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందికి రాబోయే నాలుగేండ్లలో ఇండ్ల నిర్మాణానికి సహాయం చేస్తాం. రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా ప్రతి మాటను తూచా తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు టీపీటీఎఫ్ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల ఆరు, ఏడు తేదీల్లో నిర్వహిస్తున్న రిలే నిరసన దీక్షలకు, తొమ్మిది నుంచి చేపట్టబోయే నిరవధిక సమ్మెకు టీపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్ తిరుపతి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి మినిమం టైం స్కేల్‌ను వర్తింపచేయాలని కోరారు.

నవచిత్రం

గోదారి గట్టు మీద రామ సిలకావే..



ఐశ్వర్య రాజేష్, వెంకటేష్

వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'. ఇది వారి సక్సెస్ ఫుల్ కలయికలో వస్తున్న మూడవ చిత్రమిది. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్ర మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'గోదారి గట్టు మీద రామ సిలకావే' సాంగ్‌ని విడుదల చేశారు.

వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ జంటగా ఈ రొమాంటిక్ సాంగ్‌లో అలరించారు. భాస్కరభట్ల రచించిన ఈ పాట భార్యాభర్తల మధ్య చిలిపి సరదాలని అందంగా ప్రజెంట్ చేసింది. వారు షేర్ చేసుకునే ఆప్యాయత, ప్రేమను ప్రదర్శిస్తూనే, ఒక బాండింగ్‌లో హ్యూమరస్ ఆర్గ్యుమెంట్స్‌ని హైలైట్ చేస్తుంది. ఈ పాట జానపదం టచ్‌ని కలిగి ఉంది.

భీమ్స్ సిసిరోలియో అద్భుతంగా కంపోజ్ చేశారు. రమణ గోగుల యూనిక్ స్టయిల్ మెలోడీకి అదనపు ఆకర్షణ తీసుకొచ్చింది. మధు ప్రియ మెస్మరైజ్ చేసే వాయిస్ పాట ఆకర్షణను మరింత పెంచింది. ఈ పాట మ్యూజికల్ ప్రమోషన్‌లకు బ్లాక్‌బస్టర్ బిగినింగ్ అందిస్తూ ఆల్బమ్‌లోని తర్వాతి పాటలపై అంచనాలు పెంచింది.

షూటింగ్ పూర్తి కావస్తున్న ఈ ట్రైయాంగిల్ క్రైమ్ కథలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. సకుటుంబ సపరివార సమేతంగా చూడదగ్గ చిత్రమిది అని చిత్ర యూనిట్ తెలిపింది.



అల్లు అర్జున్

ఘనంగా పుష్ప వైల్డ్ ఫైర్ జాతర

అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కలయికలో రాబోతున్న చిత్రం 'పుష్ప 2 ది రూల్'. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల5వ తేదీన భారీ అంచనాలతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో ఘనంగా పుష్ప వైల్డ్ ఫైర్ జాతర పేరుతో ఓ ఈవెంట్‌ని నిర్వహించారు.

ఈ సందర్భంగా దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి మాట్లాడుతూ, 'ఇటీవల పుష్ప షూటింగ్‌కి వెళ్ళినప్పుడు సుకుమార్ నాకు సినిమాలోని ఒక సీన్ చూపించారు. ఆ సీన్ పుష్పరాజ్ ఇంట్రడక్షన్ సీన్. అది చూస్తేనే నాకు అర్థం అయిపోయింది సినిమా ఎలా ఉండబోతుంది అనేది. వెంటనే దేవి శ్రీ ప్రసాద్ నుండి ఎంత మ్యూజిక్ చేయించుకోగలరో అంత చేయించుకోండి అని అన్నాను. ఇక ఈనెల 4 సాయంత్రం నుండి ఈ సినిమా ఎలా ఉండిపోతుందనేది ప్రపంచం అందరికీ తెలిసిపోతుంది' అని తెలిపారు.

'ఈ సినిమాతో దర్శకుడు సుకుమార్ రాష్ట్ర, దేశ సరిహద్దులు దాటి అంతర్జాతీయ స్థాయిలో నిలిచిపోవాలని కోరుకుంటున్నాను. అల్లు అర్జున్‌తో కలిసి నటించడం అదృష్టంగా భావిస్తున్నాను' అని రష్మిక మందన్న చెప్పారు.

దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ, 'ఈ సినిమాని కేవలం బన్నీ మీద ఉన్న ప్రేమతోనే తీశాను. బన్నీతో ఈ సినిమా గురించి మాట్లాడినప్పుడు నా దగ్గర పూర్తి కథ లేదు. నన్ను నమ్మి నాతో ప్రయాణం చేసినందుకు బన్నీకి థ్యాంక్స్' అని తెలిపారు. అల్లు అర్జున్ మాట్లాడుతూ, 'సుకుమార్ గురించి చెప్పాలి అంటే పుష్ప అనేది సుకుమార్ సినిమా. ఈయనను చూసి ఇంత గొప్ప డైరెక్టర్ తెలుగులో ఉన్నాడా అనుకునేలా పనిచేస్తారు. ఈ సినిమా కోసం అందరూ కష్టపడ్డారు అనడం కంటే తమ జీవితాలను పెట్టేసారు అనడం కరెక్ట్. నేను ఇప్పుడు ఈ సినిమా గురించి ఎంత చెప్పినా తక్కువ అనిపిస్తుంది. ఈనెల 5వ తేదీన సినిమా చూశాక మీకు ఆ విషయం అర్థమవుతుంది' అని అన్నారు.

'వికటకవి'కి విశేష ప్రేక్షకాదరణ

నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించిన వెబ్ సిరీస్ 'వికటకవి'. ప్రదీప్ మద్దాలి దర్శకుడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందిన మొట్ట మొదటి డిటెక్టివ్ వెబ్ సిరీస్ ఇదే. జీ5లో విడుదలైన కొన్ని గంటల్లోనే 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ ఈ సిరీస్ సాధించటం విశేషం.

ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో దర్శకుడు ప్రదీప్ మద్దాలి మాట్లాడుతూ, 'ఆదరిస్తోన్న ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సిరీస్ అప్పుడే 100 మిలియన్స్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను రీచ్ కావటం చాలా సంతోషాన్నిచ్చింది' అని తెలిపారు.

'తేజ రాసిన కథ నచ్చడంతో జీ5 వంటి పెద్ద సంస్థ ముందుకొచ్చింది. సపోర్ట్ చేసిన యాజమాన్యానికి ఈ సందర్భంగా స్పెషల్ థాంక్స్. ప్రదీప్ మద్దాలి చాలా ప్లానింగ్‌తో, కాన్ఫిడెంట్‌గా పూర్తి చేశారు. ఈ సిరీస్‌కి మంచి ఆదరణ లభించడం ఆనందంగా ఉంది' అని నిర్మాత రజనీ తాళ్లూరి చెప్పారు.



ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాగర్ మాట్లాడుతూ, సిరీస్‌ను డిఫరెంట్‌గా రాసిన మా రైటర్ తేజ దీనికి తొలి హీరో. తను రాసిన దాన్ని సిల్వర్ స్క్రీన్‌పై అలాగే తీసుకొచ్చి ప్రాణం పోసిన వ్యక్తి దర్శకుడు ప్రదీప్. ప్రొడక్షన్ వేల్యూస్ అంటే ఎస్.ఆర్.టి అని మరోసారి ఈ సిరీస్ ప్రూవ్ చేసింది. మేమేంటో ప్రూవ్ చేసుకునే అవకాశం ఇచ్చిన జీ5 యాజమాన్యానికి థ్యాంక్స్' అని అన్నారు.

అచ్రేకర్ స్మారకాన్ని ఆవిష్కరించిన సచిన్



ముంబయి: సచిన్ టెండూల్కర్ చిన్ననాటి కోచ్ రమాకాంత్ అచ్రేకర్ స్మారకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. శివాజీ పార్క్‌లో ఆయన జయంతి సందర్భంగా ఈ స్మారకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్ థాకరే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచిన్ టెండూల్కర్ మాట్లాడుతూ.. క్రికెట్‌కు, తన జీవితానికి ఎంతో మేలు చేసిన ఆ మహనీయుని స్మారకాన్ని ఆవిష్కరించి, నివాళి అర్పించే అవకాశం రావడం తన అదృష్టమని అన్నారు. అచ్రేకర్ అందించిన సేవలకు గుర్తింపుగా 1990లో ఆయనకు ప్రతిష్టాత్మక ద్రోణాచార్య, 2010లో పద్మశ్రీ పురస్కాలు దక్కాయి. 2019 జనవరి లో అచ్రేకర్ మరణించారు. అచ్రేకర్ సచిన్‌తో పాటు వినోద్ కాంబ్లీ, సంజయ్ బంగర్, రమేశ్ పవార్, అజిత్ అగార్కర్ లాంటి ఎంతో మందిని క్రికెటర్లను తీర్చిదిద్దారు.

న్యూజిలాండ్‌కు ఐసిసి ఝులక్

మూడు డబ్ల్యుటిసి పాయింట్లు కోత



దుబాయ్ : అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు ఓ ఝులక్ ఇచ్చింది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్‌కు గాను ఇరుజట్లకు మ్యాచ్ ఫీజ్‌లో 15 శాతం కోతతోపాటు మూడు డబ్ల్యూటిసి పాయింట్ల కోత విధించింది. దీంతో న్యూజిలాండ్ డబ్ల్యూటిసి ఫైనల్‌కు చేరే అవకాశాలు దెబ్బతిన్నాయి. తాజా పెనాల్టీ అనంతరం డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ ఐదో స్థానానికి పడిపోగా.. శ్రీలంక నాలుగో స్థానంలో ఉంది. ఇంగ్లండ్‌తో జరిగే తదుపరి రెండు మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ గెలిచినా డబ్ల్యూటిసి ఫైనల్‌కు కష్టమే. ప్రస్తుతం ఆ జట్టు పాయింట్ల పర్సెంటేజీ 47.92గా ఉంది. ఇంగ్లండ్‌తో తదుపరి ఆడబోయే రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా న్యూజిలాండ్ పాయింట్ల పర్సెంటేజీ 55.36 శాతం వరకు మాత్రమే చేరుకుంటుంది. ఇక క్రైస్ట్‌చర్చ్ వేదికగా ముగిసిన తొలిటెస్ట్‌లో న్యూజిలాండ్‌పై ఇంగ్లండ్ 8వికెట్ల తేడాతో గెలుపొందింది. డిసెంబర్ 6 నుంచి రెండో టెస్ట్ మొదలుకానుంది.

గుకేశ్ అద్భుత పోరాటం

● ఏడోరౌండ్‌తో 72ఎత్తుల తర్వాత డ్రాకు అంగీకారం ● ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్



సింగపూర్ : ప్రపంచ ఛెస్ కిరీటం కోసం జరుగుతున్న పోరులో భారత గ్రాండ్‌మాస్టర్ డి. గుకేశ్ చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్ లెరెన్‌కు చెమటలు పట్టిస్తున్నాడు. మంగళవారం జరిగిన ఏడోరౌండ్‌లో గుకేశ్ చివర్లో గెలుపుకు చేరువై 72 ఎత్తుల నిర్ణీత సమయం ముగియడంతో డ్రాతో సంతృప్తి పడ్డాడు. తొలుత ఫలితం కోసం నిర్ణీత 40ఎత్తుల ఆడగా.. తర్వాత అదనపు సమయం కేటాయించారు. 41 నుంచి 46 ఎత్తుల గుకేశ్ కొంత ఒత్తిడికి గురైనా.. ఆ తర్వాత గుకేశ్ అద్భుతంగా పుంజుకున్నాడు. చివర్లో గుకేశ్ చేతిలో రాజు, గుర్రం ఉండగా.. డింగ్ రాజు మినహా మిగిలిన సైన్యాన్ని అంతటినీ కోల్పోయాడు. ఆ దశలో 70ఎత్తుల సమయం ముగిసింది. తెల్లపావులతో బరిలోకి దిగిన గుకేశ్ ఎన్ఎఫ్-3తో గేమ్‌ను ప్రారంభించగా.. నల్లపావులతో ఆడిన డింగ్ లెరెన్ డి-5తో గేమ్‌ను మొదలుపెట్టాడు.

ముస్కీమ్ కెరీర్ బెస్ట్ బౌలింగ్

రెండో టి20లో జింబాబ్వేపై 10వికెట్ల తేడాతో పాక్ గెలుపు



బులవాయో : జింబాబ్వేతో జరిగిన రెండో టి20లో పాకిస్తాన్ స్పిన్నర్ ముస్కీమ్ సంచలన బౌలింగ్‌తో మెరిసాడు. ముస్కీమ్(2.4-0-3-5) అద్భుత స్పెల్‌కు జింబాబ్వే జట్టు విలవిల్లాడి. దీంతో తొలిగా బౌలింగ్‌కు దిగిన జింబాబ్వే జట్టు 12.4ఓవర్లలో 57పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు బెన్నెట్(21), మరుమణి(16) తొలివికెట్‌కు 37పరుగులు జతచేశారు. ఆ తర్వాత జింబాబ్వే బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. అబ్బాస్ అఫ్రిది(2/2), రవూఫ్, అహ్మద్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఆ లక్ష్యాన్ని పాకిస్తాన్ ఓపెనర్లు 5.3ఓవర్లలోనే ఛేదించారు. యూసుఫ్(22), ఆయుబ్(36) మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సఫియాన్ ముఖీమ్‌కు లభించగా.. మూడు టి20ల సిరీస్‌ను పాక్ జట్టు మరో మ్యాచ్ మగిలి ఉండగానే 2-0తో చేజిక్కించుకుంది. మూడో, చివరి టి20 గురువారం జరగనుంది.

చరిత్రపుటల్లోకెక్కిన పాక్ బౌలర్ : పాకిస్తాన్ రిస్ట్ స్పిన్నర్ సుఫియాన్ ముఖీమ్ చరిత్రపుటల్లోకెక్కాడు. జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో ముఖీమ్ 2.4 ఓవర్లలో కేవలం 3 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీశాడు. పాకిస్తాన్ తరఫున టి20ల్లో ఇవే అత్యుత్తమ గణాంకాలు. గతంలో ఉమర్ గుల్ రెండు సార్లు 5/6 గణాంకాలు నమోదు చేశాడు. పాక్ తరఫున టి20ల్లో 5వికెట్ల ఘనత సాధించిన మూడో బౌలర్‌గానూ ముఖీమ్ రికార్డుల్లోకెక్కాడు. ముఖీమ్, గుల్, ఇమాద్ వసీం (5/14) పాక్ తరఫున టి20ల్లో 5 వికెట్ల ఘనత సాధించారు. ముఖీమ్ తన ఏడో టి20లోనే ఈ ఘనత సాధించడం విశేషం.

అంధుల టి20 ప్రపంచ ఛాంపియన్ పాకిస్తాన్

ముల్తాన్: అంధుల క్రికెట్ జట్టు టి20 ప్రపంచకప్ టైటిల్‌ను పాకిస్తాన్‌జట్టు కైవసం చేసుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్లో పాక్ 10వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. ముల్తాన్ వేదికగా జరిగిన ఫైనల్లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 139పరుగులు చేసింది. ఆరిఫ్ హుస్సేన్(54) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పాక్ బౌలర్లలో బాబర్ అలీ రెండు, మొహమ్మద్ సల్మాన్, మతివుల్లా తలో వికెట్ దక్కించుకున్నారు. ఆ లక్ష్యాన్ని పాకిస్తాన్ కేవలం 11 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ నిసార్ అలీ అజేయమై అర్ధ సెంచరీతో(72)కి తోడు మరో ఓపెనర్ మొహమ్మద్ సఫ్దార్(47నాటౌట్) గెలుపులో కీలకపాత్ర పోషించారు. 12ఏళ్ల ఈ టోర్నీ చరిత్రలో పాక్ టైటిల్ గెలవడం ఇదే తొలిసారి.

ఇంకా చేరని రూ.2వేల నోట్లు

- రూ.6,839 కోట్ల విలువైన కరెన్సీ ఎక్కడ ?



ముంబయి : రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుని ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ ఇంకా రూ.6,839 కోట్ల విలువ చేసే పెద్ద నోట్లు తమ ఖజానకు చేరలేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. 2023 మే 19న రూ.2000 నోట్ల చలామణిని ఆర్‌బీఐ నిలిపివేసిన విషయం తెలిసిందే. నవంబర్ ముగింపు నాటికి 98.08 శాతం నోట్లు మాత్రమే ఆర్‌బీఐకి చేరాయి. ఇంకా రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు రావాల్సి ఉందని పేర్కొంది. గతేడాది అక్టోబర్ వరకు మాత్రమే ఈ నోట్లను బ్యాంక్‌లు స్వీకరించాయి. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్‌బీఐ కార్యాలయాల్లో మాత్రమే వీటిని తీసుకుంటున్నారు. నల్లధనంకు అవకాశం కల్పిస్తున్నాయని 2016లో మోడీ సర్కార్ పెద్ద నోట్ల పేరుతో రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. వాటి స్థానంలో మరింత పెద్ద నోటు రూ.2,000ను తీసుకొచ్చింది. తర్వాత ఆ నోటును ఉపసంహరించుకున్న విషయం విదితమే.

లంచం ఇవ్వకండి..సమాచారమివ్వండి

- ప్రజలకు ఏసీబీ డైరెక్టర్ జనరల్ విజయ్‌కుమార్ పిలుపు
- ఈ నెల 9 వరకు అవినీతి వ్యతిరేక వారోత్సవాలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

ప్రభుత్వ అధికారులకు ప్రజలెవ్వరూ లంచం ఇవ్వొద్దనీ, ఎవరైనా అడిగితే తమకు సమాచారం అందించాలని ఏసీబీ డైరెక్టర్ జనరల్ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మంగళవారం నుంచి తొమ్మిదో తేదీ వరకు అవినీతి వ్యతిరేక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా 'లంచం ఇవ్వకండి..సమాచారమివ్వండి' అనే స్లోగన్‌తో పోస్టర్ల అంటించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఆ పోస్టర్లలో టోల్ ఫ్రీ నెంబర్ 1064 తో పాటు, అవినీతి నిరోధక శాఖ కంట్రోల్ రూమ్ అధికారుల పేర్లను కూడా జతచేశామని వివరించారు. వారంపాటు అవినీతికి వ్యతిరేకంగా విభిన్న కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు మొదలు కొని ఇంటర్మీడియట్ స్థాయి వరకు వ్యాసరచన పోటీలు, అవినీతి వ్యతిరేక ర్యాలీలు, సెమినార్లను నిర్వహించనున్నామని చెప్పారు. ప్రతి జిల్లాలోనూ అవినీతి నిరోధక శాఖ ఇన్‌స్పెక్టర్లతో పాటు వారి పేర్లను ప్రచారం చేస్తూ ప్రభుత్వ శాఖలలో ఎలాంటి అవినీతి జరిగినా ఆ అధికారులకు సమాచారం ఇచ్చేలా ప్రజల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏసీబీ అధికారుల పేర్లు, ఫోన్‌నెంబర్లను ఆయా జిల్లాల్లో విస్తృతంగా ప్రచారంలోకి తీసుకెళ్లేలా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కూడా సూచించినట్టు తెలిపారు. అవినీతికి వ్యతిరేకంగా ఏడో తేదీన జరిగే ప్రదర్శనలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొని ప్రజలకు చైతన్యం కల్పిస్తారనీ, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

యాసంగిలో స్వల్పకాలిక వరి రకాలు వేయండి

- రైతునేస్తం ద్వారా రైతులకు వ్యవసాయ శాఖ విజ్ఞప్తి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

యాసంగిలో స్వల్పకాలిక వరి రకాలు సాగు చేయాలని రైతు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల సహకారంతో రైతు నేస్తం కార్యక్రమం జరిగింది. వరి నారుమడుల్లో ఈ కాలంలో తరుచుగా కనిపించే జింక్ ధాతువు లోపానికి తీసుకోవాల్సిన చర్యలను ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చంద్రమోహన్ వివరించారు. యాసంగిలో స్వల్పకాలిక వరి రకాలను సాగు చేస్తున్న అభ్యుదయ రైతు రామారావు మల్యాల్ తన అనుభవాలను పంచుకున్నారని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తెలిపారు. రాష్ట్రంలోని 566 రైతు వేదికల నుంచి జిల్లా వ్యవసాయ అధికారులతోపాటు వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎలక్ట్రానిక్ విభాగం, వ్యవసాయ విశ్వ విద్యాలయం, రైతులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజావాణిలో మంత్రి పొన్నం ప్రభాకర్

- ప్రజావాణికి 430 దరఖాస్తులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజా పాలనలో తమ ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తున్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ప్రజావాణిలో ప్రజలు సమస్యలపై ఇస్తున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 430 దరఖాస్తులు అందాయి. సిరిసిల్ల జిల్లాలో తమపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేశారంటూ ఓ మహిళ ఫిర్యాదు చేయగా..సిరిసిల్ల ఎస్పీతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో మాట్లాడారు. బోధన్, మెదక్, మెట్ పల్లి నిజాం షుగర్ కర్మగారాలలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలను ఇప్పించాలని కోరుతూ కార్మికులు అర్జీ ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరలోనే జీతాల సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తామని హామీనిచ్చారు. బేగంపేట్, అమీర్ పేట్ సహా పలు ప్రాంతాల్లోని హాకర్స్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చిన్నారెడ్డి, దివ్య హామీనిచ్చారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ అధికారుల నుంచి తమకు ఇబ్బందులు లేకుండా చూడాలని హాకర్స్ ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు.

61 ఏండ్ల పైబడిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని పలువురు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం త్వరలోనే పరిష్కార మార్గం చూస్తుందని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని చిన్నారెడ్డి, దివ్య భరోసా ఇచ్చారు. తార్నాక, కవాడిగూడ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు మహిళలు తమకు పింఛన్లు మంజూరు చేయాలని కోరగా..తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అటవీ అనుమతులు

లేఖ రాసిన కేంద్రం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించిన అటవీ అనుమతులను కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ ఇచ్చినట్టు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని కేంద్ర అటవీశాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కైలాష్ భీమ్ రావ్ భవర్ లేఖ రాశారని మంత్రి తెలిపారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ పంపిన లేఖలో రీజినల్ రింగ్ రోడ్డు (ఉత్తర భాగానికి) కు ప్రధాన సమస్యగా ఉన్న అటవీ భూములకు సంబంధించిన అనుమతులను ఇస్తూ.. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపారన్నారు. అటవీ అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం 2024, జులై 26వ తేదీన పంపించిన ఆన్‌లైన్ ప్రతిపాదనలను పంపిందని గురుత చేశారు. అటవీ సంరక్షణ చట్టం-1980 లోని సెక్షన్ '2' ప్రకారం పరిశీలించడమే కాకుండా కేంద్రప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టం-2023 లోని నియమమం 10 కింద ఏర్పాటు చేసిన రీజినల్ ఎంపవర్డ్ కమిటీ అనుమతులను ఇచ్చిందని మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అదనపు పత్రాలను పరిశీలించి, ఈ ప్రతిపాదనకు అటవీ సంరక్షణ చట్టం-1980 లోని సెక్షన్ '2' క్రింద "ఇన్-ప్రిన్సిపల్" అనుమతిని మంజూరు చేస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారన్నారు ఈ అనుమతుల ప్రకారం మెదక్ జిల్లాలో 87.94 ఎకరాలు, సిద్దిపేట జిల్లాలో 69.818 ఎకరాలు, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 2,471 ఎకరాలు మొత్తంగా మూడు జిల్లాల్లో కలిపి 178.79 ఎకరాలు అటవీ భూమి అవసరమవుతుందన్నారు. భారత్‌మాల పరియోజన ఫేజ్-1 కింద ఎన్‌హెచ్ఏఐ ద్వారా గజ్వేల్, హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి అనుమతిస్తున్నట్టు తెలిపారని వివరించారు. అందుకు సంబంధించిన వివిధ నిబంధనల అమలుకు అనుగుణంగా అటవీ అనుమతులు లోబడి భూసేకరణ చేస్తామని పర్యావరణ మంత్రిత్వ శాఖకు హామీ ఇచ్చినట్టు మంత్రి తెలిపారు. అటవీ అనుమతుల సమస్య తీరడంతో ఇక ఎన్‌హెచ్ఏఐ వద్ద పెండింగ్ లో ఉన్న సాంకేతిక అనుమతులు రాగానే, వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు మార్గం సుగమం అవుతుందని మంత్రి వివరించారు.

పెద్దపల్లిలో 50 పడకల నుంచి వంద బెడ్లకు పెంపు

- మంథనిలో 50 బెడ్ల సీహెచ్ సీ
- గుంజపడుగులో పీహెచ్ సీ
- వైద్యారోగ్యశాఖ ఉత్తర్వులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆస్పత్రుల సంఖ్యను పెంచుతామన్న హామీని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామీని ఆ శాఖ అమల్లోకి తీసుకొస్తున్నది. ఈ మేరకు మంగళవారం ఆ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూ మూడు వేరు వేరు ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని 50 బెడ్ల హాస్పిటల్‌ను, వంద బెడ్లకు అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇందుకోసం రూ.51 కోట్లు కేటాయించారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో 50 బెడ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, అదే జిల్లా గుంజపడుగులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. ఈ రెండు హాస్పిటళ్లకు కలిపి సుమారు రూ.25 కోట్లు కేటాయించారు. ఈ హాస్పిటళ్లతో పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. బుధవారం పెద్దపల్లిలో జరిగే ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల సభలో సీఎం రేవంత్‌రెడ్డి, ఈ హాస్పిటళ్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. ఇటీవలే మంచిర్యాలలో 600 బెడ్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి మంత్రి దామోదర రాజ నర్సింహ శంకుస్థాపన చేశారు. ఇప్పుడు అదే ప్రాంతానికి మరో మూడు హాస్పిటల్స్ అందుబాటులోకి వస్తుండడంతో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఆ కాలేజీలపై కఠిన చర్యలు

- విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవద్దు : మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి
- పేదలకు ఆర్థికసాయానికి హామీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఇంటర్మీడియట్ కాలేజీల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవద్దని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన ఆయా కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం ఆయా విద్యార్థుల ఆత్మహత్యలపై మంత్రి స్పందించారు. పది రోజుల్లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ర్యాంకుల పేరిట ఒత్తిడికి గురిచేసే విధానాలు మానుకోవాలని విద్యాసంస్థలకు పిలుపునిచ్చారు. అత్యవసర సమస్యలు ఏమైనా ఉంటే మా ఆఫీస్ మొబైల్ నెంబరు 86880-07954 కు కాల్ చేయాలని సూచించారు. అలాగే ఎఆఅఆర్‌వతీ. randbc@gmail.com ఈమెయిల్‌కు సమస్యలను తెలియజేయాలని కోరారు. చావు అంతిమ పరిష్కారం కాదని అభిప్రాయపడ్డారు. బతికి సాధించాలని విద్యార్థులకు మంత్రి సూచించారు.

ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సాయం

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు ఆర్థిక సాయాన్ని మంత్రి ప్రకటించారు. నల్లగొండ జిల్లా ఎలికట్టెకు చెందిన గుండె యుగేందర్, వెలిమినేడుకు అంతటి శశిప్రకాష్, గుండ్రాంపల్లికి చెందిన రుద్రారపు కావేరికి ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఐదేండ్లకు అయ్యే ఖర్చును భరిస్తానని మంత్రి ప్రకటించారు. బాగా చదువుకుని డాక్టర్లుగా మారి పేదలకు సేవచేయాలని మంత్రి ఆశీర్వదించారు. సాయం చేస్తామని హామీ ఇచ్చిన మంత్రికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

వికలాంగులకు కాంగ్రెస్ మోసం

- వికలాంగుల దినోత్సవంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఏడాది గడుస్తున్నా వికలాంగులకు ఇస్తామన్న రూ.6,016 పింఛన్ ఇవ్వడం లేదనీ, వికలాంగులను కూడా రేవంత్‌రెడ్డి సర్కారు మోసం చేసిందని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. పలువురు వికలాంగులకు వీల్‌చైర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. వికలాంగుల కోటాలోని బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీచేయడంలోనూ, ప్రత్యేక కోటా కింద ఇండ్లు, లోన్లు ఇవ్వడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు మాట్లాడుతూ..అన్ని రంగాల్లోనూ సామాన్యులతో సమానంగా వికలాంగులు పోటీపడుతున్నారని చెప్పారు. పారా ఒలింపిక్స్‌లో మన క్రీడాకారులు సత్తా చాటిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రప్రభుత్వం వికలాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అనేక నిబంధనలను సవరించి వికలాంగులకు తొందరగా సర్టిఫికేట్ అందించే విధానాన్ని ప్రధాని మోడీ తీసుకొచ్చారన్నారు. వికలాంగులకు తమ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఫార్మాసిస్ట్ గ్రేడ్-2 ప్రిలిమినరీ కీ విడుదల

- అభ్యంతరాలకు డిసెంబర్ 5 వరకు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్మాసిస్ట్ గ్రేడ్ - 2 పోస్టులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్, ప్రిలిమినరీ కీలను వైద్య, ఆరోగ్య సేవల నియామక బోర్డు మంగళవారం విడుదల చేసింది. మంగళవారం ప్రిలిమినరీ కీకి సంబంధించి బోర్డు సభ్య కార్యదర్శి వెబ్ నోటీస్ ఇచ్చారు.

డిసెంబర్ 3 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 5 సాయంత్రం 5 గంటల వరకు వీటిని డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ప్రిలిమినరీ కీపై ఏవైనా అభ్యంతరాలుంటే అదే లింక్‌లో వాటిని నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అభ్యంతరాలకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా అప్‌లోడ్ చేయొచ్చు. వీటిని డిసెంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో ఫైల్ చేయాల్సి ఉంటుంది.

మధ్యాహ్న భోజనం వికటించి ఏడుగురు విద్యార్థినులకు అస్వస్థత

- చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు
- నల్లగొండ జిల్లా పీఏ పల్లి మండలం ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో ఘటన



నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని దుగ్యాల గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శ పాఠశాల వసతి గృహంలో మధ్యాహ్న భోజనం వికటించి ఏడుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. విద్యార్థినులు తెలిపిన వివరాల ప్రకారం.. నాణ్యత లేని బియ్యం వండటంతో అది తిని అజీర్తితో కడుపులో నొప్పి వచ్చిందని తెలిపారు. ఏడు గురు విద్యార్థినుల్లో నలుగురికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మిగతా ముగ్గురు స్థానిక ఆర్‌ఎంపీ డాక్టర్ వద్ద చికిత్స తీసుకుంటున్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమడుతున్న ప్రభుత్వం : ఎస్ఎఫ్ఐ

విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమడుతోందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆకారపు నరేశ్, కంభంపాటి శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీఏపల్లి మండలం ఆదర్శపాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వరుసగా ఫుడ్‌పాయిజన్ సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వానికి చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.


ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌పై సస్పెన్షన్ వేటు



అమరావతి : సిఐడి విభాగం మాజీ అధిపతి, ఐపిఎస్ అధికారి ఎస్ సంజయ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన సమయంలో ఆ అధికారిక హోదాను అడ్డంపెట్టుకుని రూ.కోటి దుర్వినియోగానికి పాల్పడినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తేల్చింది. ఈ మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి విచారణ నివేదిక సమర్పించింది. దీని ఆధారంగా సంజయ్‌ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సస్పెన్షన్ సమయంలో హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది.

104పై 'ఎస్మా'

- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఆదేశాలు



అమరావతి : వైద్యారోగ్యశాఖ పరిధిలోని 104 విభాగంపై ఎస్మా విధించారు. ఆరు నెలలపాటు సమ్మెలు నిషేధిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. దీనిపై వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు మంగళవారం ఉత్తర్వులి చ్చారు. ఆంధ్రప్రదేశ్ అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టం-1971లోని సబ్‌క్లాజ్ (6), సెక్షన్(1), సెక్షన్ 2 ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దీని ప్రకారం రాష్ట్రంలోని 104 సర్వీసుల విభాగంలో ఆరు నెలలపాటు ఎటువంటి సమ్మెలూ నిర్వహించ డానికి వీల్లేదని పేర్కొన్నారు. చట్టంలోని సబ్ సెక్షన్ (1),(3) సెక్షన్ 3 ప్రకారం ఈ నిషేధం విధించినట్లు తెలిపారు. ఉత్తర్వులు విడుదలైన వెంటనే ఈ నిషేధం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.

నేడు పిఎస్ఎల్‌వి 'సి-59' రాకెట్ ప్రయోగం

సూళ్లూరుపేట: శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం పిఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. షార్‌లోని మొదటి ప్రయోగ వేదికపై ఇప్పటికే అనుసంధానం పనులు పూర్తయ్యాయి. ఈ రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 మిషన్‌ను ప్రయోగించనున్నారు. ఈ మిషన్‌లో ఓకల్టర్ శాటిలైట్ (ఒఎస్‌సి), కరోనా గ్రాస్ శాటిలైట్ (సిఎస్‌సి) అనే రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నారు. ఈ రెండు భూమి నుంచి సుమారు 60 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించనున్నాయి. ఈ ఉపగ్రహాల ద్వారా ఆకాశంలో కృత్రిమ సూర్యగ్రహాన్ని సృష్టించేందుకు, సూర్యుడి యొక్క బాహ్య వలయం కరోనాని అధ్యయనం చేసేందుకు ప్రయత్నం జరగనుంది.

రోడ్డు ప్రమాదాలు నివారించాలి

అప్ప నుంచి మన్నెగూడ విస్తరణ పనులు చేపట్టాలి

- హైదరాబాద్-బీజాపూర్ అంతర్రాష్ట్ర రహదారిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా
- భారీగా స్తంభించిన ట్రాఫిక్
- ఆర్డీఓ జోక్యంతో ఆందోళన విరమణ



నవతెలంగాణ-చేవెళ్ల

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని ఆలూరు స్టేజీ వద్ద వేగంగా వచ్చిన లారీ అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చిరు వ్యాపారుల మీదికి దూసుకెళ్లిన ఘటన తెలిసిందే. దాంతో ఆ ప్రాంత గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో హైదరాబాద్-బీజాపూర్ అంతర్రాష్ట్ర రహదారిపై చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, దేశమొల్ల ఆంజనేయులు, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి, ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళన నిర్వహించారు. సుమారు గంట పాటు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. హైవే నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు మంజూరైనప్పటికీ నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యానికి జవాబు కావాలంటూ ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు భారీగా మోహరించారు. అంతకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు ఇరుకుగా ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సోమవారం జరిగిన ప్రమాదంలో పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగిందని, గతంలోనూ పలువురు మృతిచెందారని అన్నారు. వెంటనే రోడ్డు పనులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆర్డీఓ చంద్రకళ, తహసీల్దార్ ఆందోళనకారులతో మాట్లాడారు..

ఆర్డీఓ మాట్లాడుతూ.. పనుల జాప్యతకు ప్రధాన కారణం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 2021లో సామాజికవేత్త తేజపు బాలాంతరం వేసిన కేసే కారణమన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ-మన్నెగూడ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న దాదాపు 900 మర్రిచెట్లు తొలగించడం వలö పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని వేసిన పిటిషన్ విచారణ అనంతరం ఫైనల్ తీర్పు రానున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్‌బీ డిపార్ట్‌మెంట్, నేషనల్ హైవే డిపార్ట్‌మెంట్ కౌంటర్ వేయగా.. సామాజికవేత్త తేజపు బాలాంతరం వేసిన కేసు కొట్టివేస్తూ దేశంలోని పర్యావరణ శాఖ అనుమతితో రోడ్డు నిర్మించుకోవచ్చునని తీర్పునిచ్చిందన్నారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్‌బీ, నేషనల్ హైవే పర్యావరణ శాఖ డిసెంబర్‌లో అనుమతి కోరినట్టు తెలిపారు. అందుకు పర్యావరణ శాఖ ఫిబ్రవరిలో అనుమతించగా.. సామాజికవేత్త తేజపు బాలాంతరం తిరిగి జనవరిలో ఓయూ నెంబర్ 262/2024 కేసు ఫైల్ చేసి స్టే తీసుకున్నారని తెలిపారు.

ఈ కేసు తిరిగి ఈనెల 16న ఫైనల్ హియర్‌కు రానున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున నేషనల్ హైవే డీడీ, తను చెన్నై వెళ తున్నామన్నారు. తనతోపాటు అఖిలపక్ష సభ్యులు చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్‌కు రావాలని కోరారు. ఇక్కడి సమస్య, ప్రమాదాల విషయాన్ని ట్రిబునల్ దృష్టికి తీసుకెళ్దామని తెలిపారు. ఆర్డీఓ హామీతో అఖిలపక్ష నాయకులు ధర్నా విరమించారు. అలాగే లారీ ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆర్డీఓను అఖిలపక్ష నాయకులు కోరగా.. రోడ్ అండ్ ట్రాన్స్‌పోర్టు నుంచి రూ.50 వేల ఎక్స్‌గ్రేషియా వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని ఆర్డీఓ బదులిచ్చారు. కాగా, ధర్నాతో భారీగా ట్రాఫిక్ జామ్ కాగా.. పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు. ధర్నా అనంతరం యధావిధిగా వాహనాల రాకపోకలు సాగాయి.

ఆరు నెలలు పూర్తయింది..

నివేదికలివ్వండి

మంత్రివర్గ సమావేశంలో సీఎం ఆదేశం • అమరావతికి నెలాఖరులోగా టెండర్లు
డిసెంబరు 15న ఆత్మార్పణ దినం • ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు

అమరావతి : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తయిన నేపథ్యంలో శాఖలవారీగా పనితీరుపై నివేదికలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన మంగళవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. 'ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తయింది. ఈ దృష్ట్యా పనితీరును సమీక్షించుకోవాలి. శాఖల వారీగా ఏం చేశారో సమగ్ర నివేదికలు రూపొందించి ఇవ్వండి' అని ఆయన అన్నట్లు సమాచారం. కొన్ని శాఖలు మంచి తీరు కనిపిస్తున్నాయని, మరికొన్నింటిలో మెరుగు పరుచుకోవాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నట్లు తెలిసింది. మద్యం, ఇసుక మాఫియాలను అరికట్టగలిగినట్లు సిఎం చెప్పారు. అయితే, బియ్యం, భూ ఆక్రమణల మాఫియాలు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయని ఆయన అన్నారు. ఈ మాఫియాలను కూడా త్వరలోనే అదుపుచేస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కాకినాడ పోర్టు వ్యవహారాన్ని చంద్రబాబు ప్రస్తావించినట్లు తెలిసింది. 'కాకినాడ పోర్టులో 41శాతం వాటాను అరబిందో వాళ్ల లాక్కున్నారు. వైసిపి పాలనలో ఆస్తులు లాక్కోవడం ట్రెండ్‌గా మారింది' అని ఆయన అన్నట్లు సమాచారం. రాష్ట్రంలో జల్‌జీవన్‌మిషన్ పనులు జరుగుతున్న తీరు పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమచారం

మూడేళ్లలో రాజధాని పనులు

సమావేశం అనంతరం ఐ అండ్ పిఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వివరించారు. రాజధాని అమరావతిలో కీలక కట్టడాలైన అడ్మినిస్ట్రేటివ్ టవర్స్, అసెంబ్లీ,హైకోర్టు నిర్మాణాలకు ఈనెలాఖరులోగా టెండర్లు పిలవాలని నిర్ణయించినట్ల చెప్పారు. వీటి నిర్మాణ పనులు మూడు సంవత్సరాల్లో పూర్తిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం అవలంభించిన ఆర్థిక విధ్వంసం ఫలితంగా నిర్మాణాల వ్యయం 30శాతం పెరిగిందన్నారు. గత ఐదేళ్లలో రు.286.78కోట్లు డ్యామేజ్ జరిగిందని, ఈ నేపథ్యంలో తిరిగి తమ



కేబినెట్ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక కమిటీలు వేసి అభివృద్ధి పనుల నిర్వహణకు అడ్డుగా ఉన్న ఆటంకాలను, చట్టపరమైన సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. రూ.11,471 కోట్ల పనులకు పాత టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలిచేందుకు సిఆర్‌డిఎ అథారిటీ నిర్ణయించిందని, ఆ నిర్ణయాన్ని మంత్రిమండలి ఆమోదించిందని చెప్పారు 1200కిలోమీటర్లు లే అవుట్ రోడ్లు, 3600 అపార్ట్‌మెంట్లు కూడా ఈ నిర్మాణ పనుల్లో ఉన్నాయని మంత్రులు పార్థసారధి, పి.నారాయణ తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ఆత్మత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వర్ధంతియైన డిసెంబర్ 15ను ఆత్మార్పణ దినంగా నిర్ణయించాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్ర కార్యక్రమంగా దీనిని నిర్వహించనున్నారు. పొట్టిశ్రీరాములు జన్మస్థలంలోని ఆయన నివాసాన్ని మ్యూజియంగా మార్చాలని కూడా మంత్రిమండలి నిర్ణయించింది. జలవనరుల శాఖ ప్రతిపాదనల మేరకు శ్రీకాకుళం జిల్లా ఉద్దానం, వైఎస్ఆర్ జిల్లా పులివెందుల నియోజకవర్గం, కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గాల్లో మూడు నీటి సరఫరాకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ (పిఎంఎవై-జి), ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం-జన్‌మన్) పథకాలను ప్రస్తుత యూనిట్ విలువతో కొనసాగించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదించింది.

మరికొన్ని నిర్ణయాలు

ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి), గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్(జిసిసి) పాలసీ 2024-2029 మంత్రి మండలి ఆమోదం. (బహుళ జాతి సంస్థలు (ఎంఎన్‌సిలు) విదేశాల్లో ఏర్పాటు చేసే కేంద్రాలు రిమోట్ వర్క్, హైబ్రిడ్ వర్క్, కో వర్కింగ్ స్పేస్ లాంటి అత్యాధునిక సర్వీస్‌డెలివరీ మోడళ్లను ఏర్పాటు చేయడం ఈ పాలసీ లక్ష్యం)

. ఎపి టెక్స్ టైల్ అపెరల్ అండ్ గార్మెంట్స్ పాలసీ -4.0కి ఒమత్రి మండలి ఆమోదం. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో (పిపిపి) 5 కొత్త సమగ్ర టెక్స్ టైల్ పార్కుల అభివృద్ధికి ఆమోదం.

.ఆంధ్రా బోర్డు ఆఫ్ ఆయుర్వేదాన్ని ఇకపై ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ గా పిలవాలని నిర్ణయించారు. ఆంధ్రాబోర్డు ఫర్ హోమియోపతిని ఇకపై ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఫర్ హోమియోపతిగా పిలవాలని మంత్రి వర్గం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ పాలసీ -4.0కి మంత్రి మండలి ఆమోదం.
. ఆంధ్రప్రదేశ్ క్రీడల పాలసీ 24-29కి సవరణలకు ఆమోదం.
.ఆంధ్రప్రదేశ్ టూరిజం పాలసీ 24-29 సమగ్ర వెర్షన్‌కు మంత్రి మండలి ఆమోదం.
. ఆంధ్రప్రదేశ్ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ -4.0కి ఆమోదం.
. ఆర్‌టిజిఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్) -4.0కి ఆమోదం.

ప్రపంచ గమనం

'ప్రపంచంలోని అతిపెద్ద పరిశోధనాత్మక జర్నలిజం సంస్థ'ను

అమెరికా ప్రభుత్వం నియంత్రణ



మీడియాపార్ట్, డ్రాప్ సైట్ న్యూస్, ఫ్యాట్టో క్వోటిడియానో ఇతర భాగస్వాముల సంయుక్త దర్యాప్తులో ప్రపంచంలోనే అతిపెద్ద పరిశోధనాత్మక జర్నలిజం నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఓసీసీఆర్పీ) కోసం దాదాపు సగం నిధులను అమెరికా ప్రభుత్వం రహస్యంగా నియంత్రిస్తుంది. దాని నాయకత్వంపై అమెరికా ప్రభుత్వం వీటో అధికారాన్ని కలిగిఉంది. అలాగూ దాని సంపాదకీయ స్వభావాన్ని కూడా అమెరికా నియంత్రిస్తోంది. 2008లో స్థాపించబడిన నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ ప్రారంభంలో సారాజెవోలో ఉన్న ఒక చిన్న సంస్థ, బాల్కన్‌లలో అవినీతి, ,వ్యవస్థీక త నేరాలను బహిర్గతం చేయడంపై ద ష్టి సారించింది. కాలక్రమేణా ఇది పరిశోధనాత్మక జర్నలిజంలో ప్రధాన పాత్రను పోషించింది. ఇది పనామా పేపర్స్, పెగాసస్ ప్రాజెక్ట్ రహస్యాలను ఛేదించింది ఈ సంస్థే. నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ ఇప్పుడు ఆ20 మిలియన్ల బడ్జెట్‌తో ప్రపంచవ్యాప్తంగా 200 మంది జర్నలిస్టుల బ ందంతో పనిచేస్తుంది, న్యూయార్క్ టైమ్స్, ది గార్డియన్, డెర్ స్పీగెల్ వంటి పెద్ద పేర్లతో సహా 70కి పైగా మీడియా భాగస్వాములతో కలిసి పని చేస్తోంది.

నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ దాని ప్రారంభం నుండి అమెరికా ప్రభుత్వ వనరుల నుండి కనీసం 47 మిలియన్ డాలర్లను పొందిందని మీడియాపార్ట్ నేతృత్వంలో సోమవారం ప్రచురించబడిన విచారణ వెల్లడించింది. అమెరికన్ ప్రభుత్వం గణనీయమైన ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా నాయకత్వ నియామకాలను నియంత్రించే అధికారం కలిగి ఉందని నివేదిక తెలిపింది. రష్యా, వెనిజులా వంటి నిర్దిష్ట దేశాల వైపు ఈ సంస్థ పరిశోధనలను నడిపించడంలో వాషింగ్టన్ ప్రభావం ఉంది.

నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ సహ-వ్యవస్థాపకుడు, ప్రచురణకర్త అయిన డ్రూ సుల్లివన్ అమెరికన్ ప్రభుత్వం సంస్థకు అతిపెద్ద దాతగా ఉందని ధ్రువీకరించారు. యూఎస్ ఎయిడ్, ఇతర ఫెడరల్ ఏజెన్సీలు సంవత్సరాలుగా సంస్థకు మిలియన్ల కొద్దీ విరాళాలు అందిస్తున్నాయి. "నేను అమెరికా ప్రభుత్వానికి చాలా కృతజ్ఞుడను" అని సుల్లివన్ జర్మన్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్ ఎన్ డీఆర్ తో అన్నారు. నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ కార్యకలాపాలకు అమెరికా నిధులు చాలా కీలకం. అయితే, షరతులతో డబ్బు వస్తుంది. సుల్లివన్‌తో సహా నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ లోని కీలక సిబ్బందిని వీటో చేసే హక్కు అమెరికన్ ప్రభుత్వానికి ఉంది. రష్యా, వెనిజులా మరియు ఇతర భౌగోళిక రాజకీయ ప్రయోజనాల వంటి నిర్దిష్ట దేశాలను లక్ష్యంగా చేసుకుని పరిశోధనాత్మక ప్రాజెక్టుల కోసం సంస్థ తన నిధులను ఉపయోగించాలని వాషింగ్టన్ కోరుతోంది. ఉదాహరణకు నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ "రష్యన్ మీడియా స్పియర్‌ను బ్యాలెన్సింగ్ చేయడం" కోసం పని చేయడానికి %వి%2.2 మిలియన్లను అందుకుంది, ఇది రష్యన్ మీడియాను పరిశోధించడానికి ఉద్దేశించిన ప్రాజెక్ట్. మాస్కోకు వ్యతిరేకంగా ఉపయోగించబడే సైప్రస్, మాల్టా లలో అవినీతిని పరిశోధించడానికి 2.3 మిలియన్ డాలర్లను అందుకుంది.అమెరికన్ ప్రభుత్వం నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ రిపోర్టింగ్‌ను అయుధీకరించింది. న్యాయ విచారణలు, ఆంక్షలు , సంస్థ ఫలితాల ఆధారంగా లాబీయింగ్ చర్యలకు ఆజ్యం పోసింది. గ్లోబల్ యాంటీ కరప్షన్ కన్సార్టియం (జీఏసీసీ) 2016లో స ృష్టించబడింది. అమెరికా సహ-నిధులతో అమెరికా అవినీతిగా భావించే దేశాలు , వ్యక్తులపై ఆంక్షలు , చట్టపరమైన చర్యలను అమలు చేయడానికి నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ పరిశోధనలను ఉపయోగిస్తుంది.

యూఎస్ ఎయిడ్ కి చెందిన మైక్ హెన్నింగ్ ప్రకారం, నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ పని అమెరికా విదేశాంగ విధానాన్ని అభివ ృద్ధి చేయడానికి ఒక కీలక సాధనంగా పరిగణించబడుతుంది. నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ కి "అమెరికా ప్రభుత్వం మొదటి ప్రజా దాత అని మేము గర్విస్తున్నాము," అని అతను చెప్పాడు. "యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ విధానం మరియు ఆర్థిక ప్రయోజనాలతో నిధులు సమలేఖనం చేయబడాలి, ముందుకు సాగాలి" అని అతను అటువంటి పెట్టుబడుల వ్యూహాత్మక స్వభావాన్ని గురించి వివరించాడు.అయితే విమర్శకులు అమెరికా ప్రభుత్వంతో ఉన్న సన్నిహిత సంబంధం సంస్థ సంపాదకీయ స్వాతంత్ర్యంతో రాజీ పడుతుందని వాదించారు. మీడియాపార్ట్ ఉటంకిస్తూ, నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ తో కలిసి పనిచేసిన సౌత్ అమెరికన్ మీడియా అవుట్‌లెట్ డైరెక్టర్ మాట్లాడుతూ, "ఇది అమెరికాను ధర్మబద్ధంగా కనిపించేలా చేస్తుంది. అవినీతిగా నిర్వచించబడిన దాని ఎజెండాను సెట్ చేయడానికి వారిని అనుమతిస్తుంది" అని అన్నారు. సంపాదకీయ స్వాతంత్ర్యం గురించి వివిధ రకాల వాదనలు ఉన్నప్పటికీ, విమర్శకులు అమెరికా ప్రభుత్వ నిధులపై నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ ఆధారపడటం దాని తటస్థతను రాజీ చేస్తుందని వాదించారు. మీడియాపార్ట్ ప్రకారం నెట్‌వర్క్ అయిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ ఆర్థిక స్థితి పై అమెరికా ప్రభుత్వ ప్రభావం ఉండటంతో ప్రత్యేకించి అమెరికా సంబంధిత అవినీతి లేదా ఇలాంటి సమస్యలపై రిపోర్ట్ చేసేటప్పుడు సంస్థ స్వతంత్రంగా పనిచేయగల సామర్థ్యం కుంటుపడుతుందనే ఆందోళన ఉన్నది.

యాంకరేజ్ పోర్ట్ భవితవ్యంపై నీలినీడలు

- వివాదాలతో కాకినాడ ప్రతిష్టకు దెబ్బ
- కార్మికుల్లో మొదలైన ఆందోళన

కాకినాడ : కాకినాడ యాంకరేజీ పోర్టు భవితవ్యంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. బియ్యం మాఫియా వివాదంతో పోర్టు ప్రతిష్ట దెబ్బతింటోంది. ఇక్కడికి రావాల్సిన నౌకలు వేరే పోర్టులకు తరలిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే పోర్టు కార్యకలాపాలు మందగించే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. కాకినాడ పోర్టు స్మగ్లర్లకు అడ్డాగా మారిపోయిందని, ఇక్కడి నుంచి రేషన్ బియ్యం ఇతర దేశాలకు అక్రమంగా రవాణా అవుతోందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తరచూ తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలోనూ ఇటువంటి ఆరోపణలే చేశారు. గత నెల 27న నిర్వహించిన తనిఖీల్లో భాగంగా కాకినాడ పోర్ట్ ద్వారా బియ్యం అక్రమ రవాణాలో ఎవరున్నా, ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు. ఓడను సీజ్ చేయాలని ఆదేశించారు. కానీ, అలాంటి చర్యలేవీ కనిపించలేదు. మంగళవారం రాష్ట్ర కేబినేట్ సమావేశం అనంతరం కాకినాడలో కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి విలేకర్ల సమావేశం నిర్వహించారు.

విద్యుత్ శాఖ అభ్యంతరాలూ బేఖాతర్

సెకి SECI

- సెకి ఒప్పందంలో విస్మయకర అంశాలు
- కేంద్రం ఒత్తిడే కారణమా?

అమరావతి : సెకితో కుదుర్చుకున్న ఒప్పందంలో విద్యుత్ శాఖ లేవనెత్తిన పలు అభ్యంతరాలను నాటి ప్రభుత్వం తిరస్కరించినట్లు తెలిసింది. ఈ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని ఉంటే ప్రజలకు కొంత మేరకు ఉపశమనం లభించేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సెకి నుండి సౌర విద్యుత్ కొనుగోళ్ల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని హడివిడిగా విద్యుత్ శాఖను ఆదేశించడం, అతి తక్కువ సమయంలోనే ఆ శాఖ అధికారులు లేవనెత్తిన పలు అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం బేఖాతరు చేయడం వెనుక కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి ఉందని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి అత్యంత సన్నిహితుడైన గౌతమ్ అదాని 2021 సెప్టెంబర్ 12వ తేదిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే. ఈ భేటీని కూడా అప్పటి ప్రభుత్వ గోప్యంగా ఉంచడానికి ప్రయత్నించింది. ఈ సమావేశం తరువాతే సెకితో ఒప్పందానికి సంబంధించిన పనులు శరవేగంగా సాగాయి. సెకి నుండి ఎటువంటి ఆఫర్ లెటర్ లేకుండానే కేబినెట్ సమావేశానికి నోట్ తయారు చేయాలన్న ఒత్తిడి విద్యుత్ అధికారులపై పెరిగింది. 14వ తేదే ఈ మేరకు ఆదేశాలు అందగా, 15వ తేది సెకి నుండి అధికారికంగా విద్యుత్ శాఖ అధికారులకు లేఖ అందింది. 16వ తేదే కేబినెట్ సమావేశం ఉండటంతో రాష్ట్ర పవర్ కోఆర్డినేషన్ కమిటీ (పిసిసి)తో చర్చించిన తరువాత కొన్ని అభ్యంతరాలను, సూచనలను విద్యుత్ శాఖ చేసింది. అయితే, దాదాపుగా వీటన్నింటిని అప్పటి ప్రభుత్వం తిరస్కరించింది. అదాని గ్రూపునకు భారీ మొత్తంలో లబ్ధి చేకూర్చడానికే విద్యుత్ శాఖ చేసిన సూచనలను తిరస్కరించారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఈ చర్య వెనుక కూడా కేంద్రం ఒత్తిడి ప్రభావం ఉండి ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఆర్థిక శాఖ సూచనలు కూడా...

సమయం తక్కువ ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ సూచనలు చేసిన సెప్టెంబర్ 15 వ తేదినే వాటిని పరిశీలించి ఆర్థికశాఖ కూడా కొన్ని సూచనలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సంస్థయైన జిఇసిఎల్ ప్రాజెక్టు కోసం ఆమోదించిన 8,443 కోట్ల రూపాయలకు మించి కొత్త ఒప్పందం కోసం అదనపు ఖర్చు కాకూడదని, సెకి ఒప్పందానికి ముందే జిఇసిఎల్ టెండర్లను రద్దు చేసుకోవాలని, ముందుగానే టారిఫ్ ఖరారు చేయాలని ఆర్థిక శాఖ సూచించినట్లు సమాచారం. ఈ సూచనలను కూడా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలిసింది. కేబినెట్ ముందు పెట్టిన నోట్‌లో మొత్తం అభిప్రాయాలను పొందుపరిచిన విద్యుత్‌శాఖ 'దీర్ఘకాలిక పరిణామాలను దృష్టిలో ఉంచుకుని సెకితో చర్చలు జరిపి తదుపరి చర్యలు తీసుకోవాలి' అని సూచించినట్లు సమాచారం. అయితే, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన 2021 సెప్టెంబర్ 16న జరిగిన కేబినెట్ సమావేశం 'రూ. 2.49 యూనిట్ రేటుకు 9 గిగా వాట్ల సోలార్ ప్రాజెక్టు అమలు కోసం సెకితో కలిసి ముందుకు వెళ్లాలి'. అని విద్యుత్ శాఖను ఆదేశించింది.

విద్యుత్ శాఖ ఏం చెప్పింది?

- భవిష్యత్తులో విద్యుత్ సరఫరా చేసే నాటికి సెకి టెండర్లలో యూనిట్ ధర రూ.2.49 కన్నా తక్కువ ఉంటే, ఆ తగ్గిన మొత్తానికే విద్యుత్ సరఫరా చేయాలి.
- పన్నులు, రుసుములు కలిపి ఎటువంటి పరిస్థితుల్లోనూ యూనిట్ దర రూ. 2.49 కన్నా మించరాదు.
- సెకి ప్రతిపాదించిన 9 గిగా వాట్ల విద్యుత్ కాకుండా అవసరం మేరకే కొనుగోలు చేయాలి.
- రాష్ట్ర సరిహద్దు వరకు ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు, నష్టాల నుండి మినహాయింపు ఇవ్వాలి.



(ఫైల్)